సమావేశము - IV
వాల్యూము - I
నెం. 10

వెల : రూ. 55-00
22 సెప్టెంబరు, 2019
ఆదివారం,
(శక సం. 1941,
భాద్రపదం బ. - 8)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు	...	1
2.	ప్రభుత్వ బిల్లు :	...	19
	1. 2019, తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం. 2) బిల్లు (2019 సం.పు ఎల్. ఎ. బిల్లు నెం. 12)		

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
		శ్రీ బి. కమలాకర్
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(నాలుగవ సమావేశము - పదవ రోజు)

ఆదివారము, సెప్టెంబరు 22, 2019

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

MR. SPEAKER:- Please resume your seats. All the papers are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE:

1. A copy of the Report of the comptroller and Auditor General of India, on **State Finances** for the year ended March, 2018 **(Report No.1 of 2019),** as required under Article 151 (2) of the Constitution of India.

2. A copy in each of the Reports of the Comptroller and Auditor General of India, on **Finance Accounts (Volume – I & II) and Appropriation Accounts** for the year, 2017-18, as required under Article 151 (2) of the Constitution of India.

MR. SPEAKER:- Now, Government Bill. I request the Hon'ble Chief Minister to introduce the Telangana Appropriation (No.2) Bill, 2019, (L.A. Bill No.12 of 2019).

TELANGANA APPROPRIATION (NO.2) BILL, 2019, (L.A. BILL NO.12 OF 2019)

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2019, (L.A. Bill No.12 of 2019)."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2019, (L.A. Bill No.12 of 2019)."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

MR. SPEAKER:- I request the Hon'ble Chief Minister to move the motion for taking into consideration the Telangana Appropriation (No.2) Bill, 2019, (L.A. Bill No.12 of 2019).

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, with your permission, I beg to move:

"That the Telangana Appropriation (No.2) Bill, 2019, (L.A. Bill No.12 of 2019) be taken into consideration."

MR. SPEAKER:- Motion moved. Now, consideration of the Bill. Before going into the discussion, I request the Hon'ble Members to please confine to the discussion on Appropriation Bill only, especially on those issues that have not been raised during the discussion on Demands for Grants so as to avoid repetition in the debate and also to save the precious time of the House.

SRI MOHD. MOAZAM KHAN (BAHADURPURA CONSTITUENCY):- Speaker sir, before I speak on the Appropriation Bill No.2 of 2019 on behalf of AIMIM, I would like to congratulate the

Hon'ble Chief Minister Janab K. Chandrasekhar Rao, Hon'ble Speaker Sahab, Legislative Affairs Minister Sahab and all other Ministers for successful conduct of the Budget session.

Points for Discussion on the Appropriation Bill, 2019:

Apart from general discussion on the State Budget, we had fruitful discussions on all the 40 Demands for Grants for which the House sat for six days. The Members gave their views and suggestions and the Ministers tried their best to answer the queries and points raised by the opposition and ruling party Members during the Question Hour and also the discussion on the Demands for Grants.

Most of the Members have also participated in Zero Hour everyday to raise the issues of local importance and to seek the Government's reponse. I would suggest that written answers may be sent to the Members, who have raised the matters during Zero Hour.

I must say that the sittings took place in a congenial and pleasant atmosphere. However, I would like to remind that, as required under Sections 5 and 6 of the Fiscal Responsibility and Budget Management Act, 2005, the Hon'ble Finance Minister has to table a Statement of Fiscal Policy in the State Legislature while presenting the Budget. Even though the Budget was presented, the statutory Statement of Fiscal Policy was not laid on the Table of the Legislature.

Moreover, the Finance Minister Sahab has tabled the copies of the C & A.G., Report on State Finances and Finance Accounts and Appropriation Accounts for the year 2017-18 this morning, well before the commencement of Appropriation Bill. The Members hardly got any time to go through these reports on the state finances and accounts and raise any issues of concern mentioned in the C & A.G., Reports.

So far as the Demands relating to various departments are concerned, the Ministers have given elaborate reply to the points raised by the Members, but I may point out that we had raised various important issues and wanted the Ministers to repond. We could not get satisfactory response on some of the issues raised by us. Hence, I would like to seek the response of the Hon'ble Chief Minister and the Finance Minister on some of these issues raised by AIMIM.

Concerns over NRC and proposed Detention Centres:

I would like the Chief Minister Sahab to enlighten us on the issue of NRC (National Register of Citizens). The Union Home Ministry, through the Registrar General, of Citizens Registration, India, is understood to have issued directions for taking up the field work for house to house enumeration throughout the country except Assam for collection of information relating to all persons, who are usually residing within the jurisdiction of Local Registrar between 1st of April 2020 to 30th September 2020.

This follows the Union Government's decision to prepare and update the Population Register in pursuance of sub-rule (4) of Rule 3 of the Citizenship (Registration of Citizens and Issue of National Identify Cards) Rules, 2003.

It is also stated that the Union Home Ministry has issued directions to the State Governments to open detention centres for lodging those identified as illegal immigrants. I would like to know whether such instructions have been received by the State Government. The minorities and the migrants from other States residing in the State seem to be worried about these twin directions of the Union Government. I would like to know the measures being taken by the Telangana Government to instill confidence among all the lawful citizens of the State that they have nothing to fear from the so-called updating of the NRC through house-to-house enumeration after next year.

Now, I take the opportunity to bring the other key issues for the Chief Minister's response.

I request the Chief Minister Sahab and Janab Speaker Sahab to revive the House Committees appointed by the First Telangana Assembly to enquire into Wakf Lands, irregularities in Cooperative Housing Societies and illegal sale and occupation of Government Lands.

I request the Government to nominate the Members, revenue and legal, on the Wakf Tribunal.

I also urge the Government to take steps for the reconstitution of the Wakf Board as there are vacancies of Members from Assembly, Council, Parliament and State Bar Council.

I request the Government to raise the income ceiling to Rs.5 lakhs and age-limit to 35 years for minority students on par with SCs and STs for overseas scholarships, besides doubling the number of beneficiaries to 1,000 every year.

I urge the Government to expeditiously clear the Shaadi Mubarak and Kalyana Lakshmi applications without delay.

The bankable schemes for minorities are not being implemented for the last three years. Over 1.5 lakh applications are pending from 2016. I request that the poorest applicants should be disbursed Rs.50,000/- subsidy for micro schemes and the allocation should be increased to Rs.160 crores.

I also request the Government to entrust the training and skill development of minority youth through the Minorities Welfare Department to the NAC and Setwin.

I request the Government to start district wise study centers for minority youth for recruitment tests and common entrance tests and upgrade the Minority Study Circle at Hyderabad into a Residential Coaching Centre.

Two and a half years ago, Telangana Legislature adopted the Telangana BCs, SCs and STs Bill, 2017, for raising the quota for backward Muslims to 12 percent and STs to 10 percent. However, the Bill is stuck up with the Union Government. I would like the Chief Minister Sahab to take steps for sorting out this issue with the Union Government.

I would also urge the Government to take steps for implementation of Urdu as second official language and to nominate an Urdu scholar to the State Official Languages Commission.

I would request the Government to speed up the construction of two bedroom houses in GHMC area and announce timeline for allotment of these houses to the beneficiaries.

I request the Government to direct the GHMC to expedite the SRDP works on road widening, flyovers, skyways, foot-over bridges, parking lots, Charminar pedestralization, new bridges for hawkers between Nayapul and Salar Jung bridge, model markets and nala widening in the Old City etc.

I would like to urge the Hyderabad Metro Rail to announce the timeline for taking up and completing the works on the Old City stretch of the metro rail from Imlibun to Falaknuma.

10.10 ఉ. I would like to demand the Government to provide special assistance of Rs.500 crores to the Quli Qutub Shah Urban Development Authority from the Chief Minister's Special Development Fund.

I request the Government to initiate works on Godavari Water Supply Phase-II and Krishna Water Supply Phase-IV and construction of the reservoirs at Shameerpet and Choutupppal to meet the future drinking water needs of Hyderabad Metropolitan area.

I would also request the Government to direct the Southern Discom to lay underground cables and set up more sub-stations and transformers in GHMC area, particularly in the Old City.

I urge the Government to announce the date for implementation of the Aasara old age pensions with reduced age limit of 57 years by duly calling for applications from new eligible beneficiaries and process them on priority in Hyderabad city.

Despite our repeated pleas to the Legislative Affairs Minister to us a specific assurance, he only told the House that the Government would take a call on the issue when we demanded that the two mosques and the temples in the Secretariat premises be left untouched while constructing the new Secretariat Complex.

I request the Hon'ble Chief Minister Sahab to direct the Roads and Buildings Department to retain the two mosques and the temples at their existing locations and allow prayers to be offered there when the construction of the new Secretariat is taken up. Further, I want the Government to ensure that the Telangana State High Court is not shifted from the Old City

I urge the Government to take up restoration of the heritage building of Osmania Hospital and construct a new block in the 7 acre open land in the hospital complex

I request the Government to allot 5 acres of land in major Gram Panchayats and Municipalities and new Municipal Corporations for the graveyards and Idgahs of Muslim community.

I also demand that while announcing the new Excise Policy from 1st October, the Excise Department should scrap the permit rooms at the liquor sale outlets.

I urge the Government to issue new Food Security Cards to all the pending eligible applicants at the earliest.

I request the Government to make the TSRTC as a Government Department as the bus services were started in Hyderabad in 1932 under the Road Transport Department as part of Nizam's State Railways during erstwhile Nizam's Rule.

I demand that all the vacancies in the City Police, Cyberabad and Rachakonda Police Commissionerates should be filled up immediately. The posts of Traffic Constables should be enhanced, filled up and promotions should be given to those working for past 25 years.

I urge the Government to take up construction of buildings for the Government schools, polytechnics, ie,, Junior and Degree Colleges in the State, particularly in the Old City, and fill up all the teaching and non-teaching posts.

I request the Government to fill up posts of Faculty in Universities and appoint the Vice-Chancellors to 12 State Universities at the earliest.

I would like the Government to launch coordinated efforts through different Departments to control the epidemics of viral fevers and dengue in the State capital and other parts of State.

I urge the Government to tackle the issues in the Medical and Health Sector on priority by filling up vacancies of medical and para-medical staff, sanctioning more beds, ensuring adequate supply of medicines, and providing more equipment in the city Teaching, Maternity and Area Hospitals.

I request the Government to release Arogyasri arrears to the Hospitals and take steps for expeditious clearance of CM Relief Fund applications.

I hope that the Hon'ble Chief Minister Sahab would respond to the AIMIM's suggestions and demands while replying to the debate.

Before, winding up my speech, on behalf of my party, AIMIM, I fully support the Appropriation Bill No. 2 of 2019. I thank the Hon'ble Speaker Sir for giving me this opportunity.

శ్రీ ఆరూరి రమేష్ (వర్ధన్నపేట్):– అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం కల్పించిన స్పీకర్‌గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు గారు తెలంగాణ రాష్ట్రంలో రెండవ సారిగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లోని పద్దులపైన అనేక చర్చలు జరిగాయి. జీరో అవర్‌లో చాలా మంది సభ్యులు మాట్లాడారు. తమరి ద్వారా ప్రతిపక్షపార్టీ సభ్యులకు నేను కొన్ని విషయాలను చెప్పదలచుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యమనేత కాబట్టి వాస్తవిక పరిస్థితులను అంచనా వేసుకొని, వాస్తవిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా పెట్టబోయే ఖర్చుకు అనుగుణంగా బడ్జెట్ ఉండాలని, ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పలేదు. ఎంత బడ్జెట్ ఉన్నదో ఎంత ఖర్చు చేస్తామనే విషయాన్ని చెప్పింది. ప్రభుత్వం నేల విడిచి సాము చేయలేదు. పిండి కొద్ది రొట్టె అన్నట్టు బడ్జెట్ బట్టే మన పనులు ఉండాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేశారు. అందుకే ఈ బడ్జెట్‌ను వాస్తవ బడ్జెట్ అంటున్నాను. ఈ బడ్జెట్‌లో చాలా అంశాలున్నాయి. మనం సగటు మనషులం. గిన్నెలో అన్నం ఎంత ఉంటే అంత ఆ కుటుంబ సభ్యులకు సర్దటానికి తల్లి ప్రయత్నం చేస్తుంది. మన రాష్ట్రరాబడిని బట్టి అన్ని శాఖలకు బడ్జెట్ కేటాయింపులు చేసిన ముఖ్యమంత్రిగారి గొప్పతనాన్ని అభినందిస్తున్నాను.

పద్దులపై చర్చ జరిగినప్పుడు గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు చాలా విషయాలను మాట్లాడారు. బడ్జెట్ ప్రసంగంలో గౌరవ ముఖ్యమంత్రిగారు మూడు గంటలకు పైగా చాలా స్పష్టంగా

మాట్లాడి గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినప్పటికీ, ముఖ్యమంత్రిగారు బడ్జెట్ కేటాయింపులు చేసి చేతులెత్తేసే ప్రయత్నం చేస్తున్నారని ప్రతిపక్షసభ్యులు మాట్లాడారు. వారు అలా మాట్లాడం నిజంగా బాధాకరం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క విషయాన్ని ముఖ్యమంత్రిగారు మరచిపోలేదు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు వెనక్కి తీసుకోలేదు. దేశవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఉన్నా పైసా పెట్టుబడి లేకపోయినా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే ఆలోచనతో బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగింది. రాష్ట్రంలో ఆర్థిక మాంద్యం ఉన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఉంటే ఉద్యమనేత కేసీఆర్ గారు మానవీయ కోణంలో ప్రవేశపెట్టిన ఆసరా పెన్షన్, ఆరు కిలోల బియ్యం, కంటి వెలుగు, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలు మాయమైపోయేవి. ఆర్థిక మాంద్యం బూచి చూపెట్టి మాటలు చెప్పే వారు. 2004 సంవత్సరంలో, 2009 సంవత్సరంలో ఎన్నికల ముందు అనేక మాటలు చెప్పారు, 9గంటల కరెంట్ అన్నారు ఇంకా చాలా మాట్లాడారు. మా ముఖ్యమంత్రిగారు ఆర్థిక మాంద్యం ఉన్నా ఏ ఒక్క హామీని కూడా మరువలేదు. కేంద్రప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోయినా ఒక్క పథకానికి కూడా ముఖ్యమంత్రిగారు కోత పెట్టలేదు.

10.20 ఉ. నిజానికి కాంగ్రెస్ నేతలు కేసీఆర్ గారిని అభినందించాలి. ఎందుకంటే, ఇంత ఆర్థిక మాంద్యంలో సంక్షేమానికి పెద్దపీట వేసి, ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌లో కోత పెట్టనందుకు వారు కేసీఆర్ గారిని పెద్ద మనసుతో అభినందించాలి. కాని దేవుడు వారికి ఆ హృదయం ఇవ్వలేదు. అధ్యక్షా, ఆనాడు మీరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక గొప్ప పథకానికి శ్రీకారం చుట్టారు. దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విధంగా రైతుబంధు, రైతు బీమా పథకాలను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో ఆర్థికమాంద్యం ఉన్నప్పటికీ, రూ. 8,000/-లు ఉన్న రైతుబంధు పథకాన్ని రూ.10,000/-లకి పెంచడం జరిగింది.

రైతు బీమా పథకానికి రూ.704/-కోట్ల పైచిలుకు ఉన్న నిధులను ఈరోజు రూ.1,071/-కోట్ల పైచిలుకు నిధులను పెంచడం జరిగింది. దాదాపు రూ.300/- కోట్ల వరకు రైతుల కోసం బీమా సౌకర్యం కల్పించిన ఘనత మన కేసీఆర్‌కి దక్కుతుంది. ఇలా చెప్పుకుంటే పోతే చాలా ఉన్నాయి. ఆసరా పింఛను పథకం ఏ ఆసరా లేని ముసలమ్మలకు, వితంతువులకు, నేత, గీత కార్మికులకు, ఒంటరి మహిళలకు, బోధకాలు బాధితులకు, ఎయిడ్స్ రోగులకు రూ.1,000/-ల నుండి రూ.2,016/-లు మా చేతుల మీదుగా ఇస్తున్నాం. ఆర్థిక మాంద్యం ఉన్నా, ఒక గొప్ప మనసు కలిగిన ఉద్యమనేత, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు రూ.1,500/- నుండి రూ.3,016/-లు అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా మీద్వారా గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను.

అలాగే వృద్ధాప్య పింఛను వయోపరిమితి 65 సంవత్సరాల నుండి 57 సంవత్సరాలకు తగ్గిస్తామని చెప్పడం జరిగింది. దాదాపు 7, 8 లక్షల మందికి పింఛన్లు పెరిగే అవకాశమున్నది. వారు చెప్పినట్లు, ఆర్థికమాంద్యం పేరుతో ఏ ఒక్క పథకాన్ని కూడా తీసివేయలేదు. ఏ ఒక్క సంక్షేమానికి కూడా డబ్బులు తక్కువ చేయలేదు. ప్రజా మరియు రైతు సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పడానికి ఈ బడ్జెట్ నిదర్శమని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరచిపోయారు, చేతులెత్తేశారని రకరకాలుగా వారు మాట్లాడారు. బాధాకరం అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాలలో, అనేక విషయాలలో ఇదే అసెంబ్లీ సాక్షిగా అనేక సార్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి తెచ్చుకున్నాం. కాబట్టి ఈ రాష్ట్రంలో సంపదను పెంచాలి, పెరిగిన సంపదను పేదలకు పంచాలనే పట్టుదలతో పని చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈరోజు ఏ విధంగా రాబడిని సంపాదించామో, లెక్కలు చెప్పడం జరిగింది. ఏ విధంగా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతున్నామో కూడా చెప్పారు. కళ్లు ఉండి, చూడలేని కబోదులు అని మా ముఖ్యమంత్రి గారు అన్నారు. ఆ మాట వాస్తవం. బడ్జెట్ ప్రసంగంలో, బడ్జెట్ పుస్తకంలో ఉన్నా, వాస్తవాలు కనిపిస్తున్నా, బడ్జెట్ కేటాయింపులు జరిగినా, ఇంకా ఈ ప్రభుత్వం ఆర్థికమాంద్యంతో ఏదో చేయాలని చూస్తోందని అనడం బాధాకరం. భారతదేశంలో ఉన్న రాష్ట్రాలలో ఎన్నికల మేనిఫెస్టో వందకు వంద శాతం అమలు చేస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది తెలంగాణ రాష్ట్రం.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

ఎన్నికల సమయంలో మాట ఇవ్వడం, తరువాత మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య. అది వాళ్ల నైజం అధ్యక్షా. ఇంతకు ముందు నేను చెప్పాను. 2004 సంవత్సరం మరియు 2009 సంవత్సరంలో ఎన్నికల ముందు వారు అనేక మాటలు చెప్పారు. ఆ విషయం యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసు. రైతులకు 9 గంటల కరెంట్ ఇస్తామన్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియదు. మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి, మోటార్లు బాగు చేయించలేక, ట్రాన్స్‌ఫార్మర్లు తీసుకురాలేక మా రైతన్న జేబులు లూటీ అయి, ఆర్థికంగా నష్టపోయారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కాబట్టి ప్రతిసారి మాతో చెప్పించుకుని, వారు ఇబ్బంది పడకూడదని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ఆర్థిక మాంద్యం ఎందుకు వచ్చింది, బడ్జెట్ ఎందుకు తగ్గింది అని అందరూ తెలుసుకోవాల్సిన అవసరముంది. అందుకు గల కారణమేంటో గౌరవ ముఖ్యమంత్రి మూడు గంటలు స్పష్టంగా చెప్పారు. ఈ సందర్భంగా నాకు కూడా అవకాశం వచ్చింది కాబట్టి నేను కూడా చెప్పవలసిన అవసరముంది. దేశానికి ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో తెలుసుకోవలసిన అవసరముంది. కేంద్రంలో పరిపాలిస్తున్న రాజకీయ పార్టీలు, ఈ దేశంపైన, ఆర్థిక వ్యవస్థ పైన సరిగ్గా మనసు పెట్టడం లేదు. ఆర్థిక వ్యవస్థను పురిపుష్టిచేయడం లేదు. రెండు, మూడు సంవత్సరాల క్రితమే ఈ దేశంలో ఆర్థికమాంద్యం ముంచుకొస్తుంది, అందుకు సరైన చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్రానికి అనేకసార్లు చెప్పడం జరిగింది. కాని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఫెడరల్ ఫ్రంట్ విధానాన్ని అవలంభించే కార్యక్రమంలో ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలు బలోపేతం కావాలి. దేశ రాజకీయ, ఆర్థిక వ్యవస్థను మార్చాలని, లేకపోతే ఈ దేశంలో ఆర్థిక మాంద్యం వస్తుందని చెప్పారు. కాని ఎవరూ పట్టించుకోలేదు. ఈరోజు కేసీఆర్ గారు చెప్పిన మాటలు నిజమయ్యాయి. దేశంలో నీళ్లు ఉన్నాయి కాని వినియోగించుకోవడం లేదు. అదేవిధంగా వనరులు, ఖనిజ సంపద ఉన్నప్పటికీ వినియోగించుకోవడం లేదు. అలాగే సముద్ర తీరాలున్నాయి. కానీ ఉపయోగించుకోవడం లేదు. ఈ విషయాల గురించి అనేకసార్లు వారు చెప్పిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. మన ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయంలో ఎంత వాస్తవముందో, ఎంత పట్టింపుతో చెప్పారో, ఒక్కసారి యావత్తు భారతదేశం ఆలోచన చేయవలసిన అవసరముంది. ముఖ్యమంత్రి గారు చెప్పిన విధానాన్ని కేంద్రం ముందుగా అవలంభించి నట్లయితే ఈరోజు ఆర్థిక మాంద్యం ముంచుకొచ్చేది కాదు. దయచేసి కాంగ్రెస్ మరియు ఇతర గౌరవ సభ్యులు ఆలోచన చేసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం నల్లధనాన్ని బయటికి తీస్తామని డీమానిటైజేషన్ పేరున ఏమి చేసింది? నల్లధనాన్ని వెలికి తీస్తామని, ఒక్క రూపాయి కూడా బయటికి తీయలేదు. దానివల్ల ఈరోజు ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉన్నదో ఒక్కసారి ఆలోచన చేయాలి. ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు మినిమం ఫైన్ వేసి, నల్ల ధనాన్ని బయటికి తీసి ఈ భారతదేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచమని చెప్పారు. కాని ఎవరు పట్టించుకున్నారు అధ్యక్షా? మినిమం ఫైన్ వేయలేదు. నల్లధనాన్ని బయటికి తీయలేదు. ముఖ్యమంత్రి గారి సూచనలు పాటించలేదు. ఈరోజు నల్లధనం అలాగే ఉండిపోయింది. రిజర్వ్ బ్యాంకుల నుండి డబ్బులు తెప్పించుకునే దుస్థితి వచ్చింది.

దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పెరిగినప్పుడే ఈ దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి గారు అనేకమార్లు చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీశారు. సామాన్యులపై ఆదాయపు పన్ను ఎక్కువ విధించారు. ఉద్యోగస్తులపైన 30 శాతం పన్ను భారం వేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యోగస్తులకు 30 శాతం ఆదాయపు పన్ను వేయకూడదని కేంద్రానికి చెప్పారు. అయినా వినలేదు. ఇంకా దారుణం ఏమిటంటే, నల్ల బంగారాన్ని బయటికి తీసే సింగరేణి కార్మికులపైన ఆదాయపు పన్ను, బీడి కార్మికులపైన జీఎస్‌టి వేశారు. ఎంతవరకు సమంజసం? ఏవిధంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది? అలాగే జీఎస్‌టి విధానంలో కూడా మార్పులు రావాలని మన ముఖ్యమంత్రిగారు అనేకసార్లు చెప్పినప్పటికీ ఏదీ జరగలేదు.

ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో ఆర్థిక వ్యవస్థ ఇలా ఉండడానికి గల కారణం ఏమిటి? గ్రానైట్, బీడిలపైన, ప్రభుత్వం చేసే పనులపైన, వస్త్ర పరిశ్రమలపైన జీఎస్‌టి తగ్గించమంటే, తగ్గించారా అధ్యక్షా? ఈరోజు ఆ పరిశ్రమల పరిస్థితి ఏ విధంగా ఉంది?

అనేక మార్లు ముఖ్యమంత్రి గారు చెప్పినా, కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. దీంతో ఆ రంగాలు దెబ్బతిన్నవి. ఈ దుర్భర స్థితిలో నిర్మాణ రంగంలో పురోగతి ఆగిపోయింది. వాహన కొనుగోళ్లు ఆగిపోయాయి. ప్రజలు ధైర్యంగా ఒక్క రూపాయి ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. జిఎస్‌టి, పన్నుల భారం వల్ల దేశం ఆర్థికంగా దెబ్బ తిన్నదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

10.30 ఉ. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం అనే ఒక సామెత ఉంది. నిన్న, మొన్న మీటింగ్‌లు పెట్టారు. ఆ మీటింగ్‌కు మా హరీష్ అన్న కూడా పోయి వచ్చారు. మీటింగ్‌లు పెట్టి పెద్ద కంపెనీలకు రాయితీలు ఇస్తున్నాం, కార్పోరేట్ కంపెనీలు అది ఇస్తున్నాం, ఇది ఇస్తున్నాం అంటున్నారు. ఏం లాభం? రాయితీల వల్ల పురోగతి సాధ్యమయ్యే విషయమేనా? చేయాలి చాలా సంతోషం, ఆదిశగా మంచి నిర్ణయమే తీసుకున్నారు. కానీ, ఇంకా చేయాల్సింది చాలా ఉంది. మన దేశ అవసరాలకు తగినట్లు మన ఆర్థిక వ్యవస్థ మారాలి. అందుకనే మన ముఖ్యమంత్రిగారు ఇంత ఆర్థిక మాంద్యం ఉన్న కూడా భారతదేశంలో కొత్తగా ఏర్పడిన చిన్న రాష్ట్రమైనా ఆర్థిక పరిపుష్టిగా సంక్షేమ పథకాలను కాపాడుకుంటు ముందుకు పోతున్నారంటే వారి గొప్పదనానికి ఇది ఒక సూచిక.

గౌరవ ముఖ్యమంత్రిగారు అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు కష్టపడి, ఆమరణ నిరహార దీక్ష చేసి చావు అంచుల వరకు వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. తెలంగాణ రాష్ట్రంలో అణువణువున, గల్లీ గల్లీ తిరిగిన బిడ్డ కాబట్టే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కావాల్సిన వసతులు, వనరులు గురించి నిర్ణయం చేసి పాలన సాగిస్తున్నారు. కాబట్టే, ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంది. ఈనాడు ఒక రాష్ట్రానికి గానీ, ఒక దేశానికి గానీ అభివృద్ధి పథంలో నడిపించాలంటే ముందుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది తెలియాలి. ఉద్యమ సమయంలో ఉద్యమ నేతగా అణువణువున తిరిగిన బిడ్డ కాబట్టే ఈరోజు అన్ని ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారు. కాబట్టే, భారతదేశంలోని మిగతా రాష్ట్రాలలో కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా తెలంగాణ రాష్ట్రంలో నిలకడగా ఉన్నాం. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయి. తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రైతుబంధు, రైతు బీమా పథకాల గురించి అనేక రాష్ట్రాలు వాకబు చేశాయి. మిషన్ కాకతీయ, వాటర్‌గ్రిడ్, ఇరవైనాలుగు గంటల కరెంట్ గురించి అనేక రాష్ట్రాలు వాకబు చేశాయి. మనం అమలు చేసున్న అనేక పథకాల గురించి కేంద్రం ఆలోచన చేసింది. ఒక ఉద్యమనేత తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే, తెలంగాణ రాష్ట్ర ప్రజలు అనందంగా ఉన్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ప్రజలకు ఏం కావాలో గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలుసు, ప్రజలు ఏ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారో, దానిని పట్టించుకోవాలి. గడిచిన ఐదు సంవత్సరాలలో తెలంగాణ ఆదాయం పెరిగిందంటే మన గౌరవ ముఖ్యమంత్రిగారు వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పాలన సాగించారు కాబట్టే పెరిగింది. ఈరోజు GSDP పెరిగిందని అంటున్నాం. పారిశ్రామిక రంగం వృద్ధి రేటు, వ్యవసాయ రంగం వృద్ధి రేటు, ఐటీ ఎగుమతుల్లో వృద్ధి రేటు, సేవా రంగంలో గణనీయమైన వృద్ధి రేటు మొదలైనవన్నీ గౌరవ ముఖ్యమంత్రిగారు కొత్త పాలసీలు తీసుకురావడం వల్ల పెరిగింది. టీయస్ ఐ-పాస్ వల్ల, ఐటీ పాలసీ వల్ల, నీటి పారుదల రంగంలో పెట్టుబడులు పెట్టడం వల్ల, రైతులకు 24 గంటల కరెంటు ఉచితంగా ఇవ్వడం వల్ల వృద్ధి రేటు పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయి. వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించాము. సాగునీటికి పెద్ద పీట వేసి, మూడు సంవత్సరాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేశాము. కాళేశ్వరం పుణ్యమా అని మా చెరువులు కూడా నింపుకున్నాము. ఇలాంటి నిర్ణయాల వల్లనే తెలంగాణ రాష్ట్ర GSDP పెరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గ్రామాల్లో జీవనం సాగించే ప్రతి పౌరుడు ఆర్థికంగా ఎదిగితే రాష్ట్ర, దేశ ఆర్థిక పరిపుష్టి సంపూర్ణంగా ఉంటుంది. రైతుబంధు, ఆసరా పెన్షన్లు, గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ, చేనేత ప్రోత్సాహక పథకాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం తగ్గింది. పేదరికం తగ్గడం వల్ల ప్రతి ఇంట్లో కొద్దో గొప్పో డబ్బులు కనబడుతున్నాయి. గ్రామాల్లో వ్యవసాయంపై ఆధారపడేవారు, చేతి వృత్తులపై ఆధారపడేవారు అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ కూడా దేశంలో అమలు చేసి ఉంటే దేశ ఆర్థిక పరిస్థితి బ్రహ్మాండంగా ఉండేది. దేశానికి సరైన ఆర్థిక విధానం లేకపోవడం వల్లనే ఆర్థిక మాంద్యం ఏర్పడిందని తెలియజేస్తున్నాను. దేశంలో

అధిక జనాభా ఆధారపడే వ్యవసాయ రంగాన్ని పట్టించుకోలేదు. దేశం అభివృద్ధి చెందుతుంది అంటే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలి. పేదలను, కార్మికులను పట్టించుకోకుండా దేశం అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుంది? ప్రజల కొనుగోలు శక్తి పెంచితేనే ఎకనామిక్ యాక్టివిటి పెరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఎకనామిక్ యాక్టివిటి పెరిగితేనే దేశ ఆర్థిక పరిస్థితి పెరుగుతుంది. ఈ విషయాలను కేంద్రం ఆలోచించాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్రం పాఠాలు నేర్చుకునే విధంగా అనేక పథకాలు చేపట్టినా కేంద్రం ఏ ఒక్క దానిని కూడా ముందుకు తీసుకుపోలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు బడ్జెట్ ప్రసంగంలో చాలా విషయాలు చెప్పారు. దీనిపై దేశ వ్యాప్తంగా చర్చ జరగాలి, జరగాల్సిన అవసరం కూడా ఉంది. దేశంలో ఉన్న అనీ రాష్ట్రాలు సుఖః సంతోషాలతో ఉండాలి. అదే విధంగా దేశ సంపద కూడా పెరగాలి. గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రసంగంలోని కొన్ని ముఖ్యమైన విషయాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు మారాలి, ఇతర విధానాలు కూడా మారాలి. మారాల్సిన అవసరం కూడా ఉంది. ఈ తెలంగాణ రాష్ట్రం సంపదను పెంచింది. పేదలకు పంచుతుంది. దానితో పాటు కేంద్రానికి ఈ భారతదేశానికి కూడా సంపదను పంపుతుంది. గడచిన ఐదు సంవత్సరాల నుంచి ఇప్పటివరకు 2.70 లక్షల కోట్ల రూపాయలు కేంద్రానికి తెలంగాణ రాష్ట్రం నుంచి వెళ్లింది. కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు వచ్చింది 32 వేల కోట్ల రూపాయలు మాత్రమే అధ్యక్షా. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కానీ, ఇప్పుడు భారతీయ జనతా పార్టీ ఉన్నప్పుడు కానీ తెలంగాణ రాష్ట్రానికి ఎంత వరకు వచ్చిందో ఆలోచన చేయాలని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మన సొమ్ము ఎక్కడికి పోయిందో తెలుసుకోవడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలదా? మన ముఖ్యమంత్రి గారు ఏ పథకాల ద్వారా సేవ చేస్తున్నారు, మన ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ఆర్థిక పరిపుష్టి పెంచడానికి 24 గంటల కరెంటు, రోడ్డు సౌకర్యం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలను ఏ విధంగా ముందుకు తీసుకుపోయారో ప్రజలు గమనిస్తున్నారు. ఇంత ఆర్థిక మాంద్యం ఉన్నా ఏ ఒక్క దానికి కూడా కేటాయింపులో తగ్గించలేదు కదా? ఈ బడ్జెట్‌పై అనేక మంది అనేక విధాలుగా మాట్లాడారు. అందుకనే బాధతో ఈ విషయాలను తమరి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

(బెల్)

అధ్యక్షా, నేను గత ఐదు రోజుల నుంచి సభలో లేను. మా నియోజకవర్గ ప్రజలు టూర్‌కు వెళ్లి బోటు ప్రమాదంలో చనిపోతే నేను అక్కడికి వెళ్లాను. ఒక్క సారి తమరు స్పీకర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నాకు అవకాశం ఇవ్వలేదు. రెండు నిమిషాల్లో నా ప్రసంగం ముగిస్తాను.

10.40 ఉ. గౌరవ ముఖ్యమంత్రి గారు జరిగిన సంఘటన గురించి తెలుసుకొని, రమేష్‌వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లు అని చెప్పారు. గౌరవ రవాణ శాఖామాత్యులు అజయ్ గారు, గౌరవ పంచాయతీరాజ్ శాఖామాత్యులు దయాకర్‌రావు గారు, మేమంతా హుటాహుటిన అక్కడికి వెళ్లాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, జగన్మోహన్‌రెడ్డి గారితో కలిసి, మేమందరమూ అక్కడ సహాయ చర్యల్లో పాల్గొనడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఈ బోటు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు అక్కడి ప్రభుత్వం రూ.10 లక్షలు, ఇక్కడి ప్రభుత్వం రూ.5 లక్షలు మొత్తం రూ.15 లక్షల చొప్పున ఇవ్వాలని వెంటనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. దెబ్బలు తగిలిన వారికి రూ.3 లక్షల చొప్పున, దెబ్బలు తగలకపోయినా బోటులో ప్రయాణం చేసిన వారికి లక్ష రూపాయల చొప్పున ఇచ్చారు. ఒక మానవీయ కోణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలన కొనసాగుతోంది. సందర్భం వచ్చింది కాబట్టి ఎందుకు ఈ విధంగా జరుగుతోందో చెప్పాలి. తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి సీల్డ్ కవర్లో రాలేదు. వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి కాలేదు. ప్రజల గుండెల్లోంచి, ప్రజల హృదయాల్లోంచి వచ్చిన నేత మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు.

ఒక మానవీయ కోణంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి. పద్దుల మీద చర్చ జరుగుతున్నపుడు, మేము అసెంబ్లీలో లేకపోయినా టీవిలలో చూశాం, ప్రతిపక్షనాయకులు మాట్లాడిన మాటలు వింటే బాధ కలిగింది. మనం రూ.2.70 లక్షల కోట్లను మన రాష్ట్రం నుంచి వసూలైన పన్నుల నుంచి కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చాం. అయ్యా, మన రాష్ట్రంలో జరుగుతున్న మంచి పథకాలకు, కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వమంటే ఇచ్చారా? పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నిధులు ఇచ్చారా?

దేశంలో అతి పెద్ద నగరం హైదరాబాదు. అర్థరూపాయి ఇవ్వలేదు. మిషన్ భగీరథకి ఇవ్వలేదు, మిషన్ కాకతీయకు ఇవ్వలేదు. మిషన్ భగీరథకి, మిషన్ కాకతీయకి నిధులు ఇవ్వమని నీతి ఆయోగ్ చెప్పినా కేంద్రం ఇవ్వలేదు. మన దగ్గరి నుంచి పెద్ద ఎత్తున డబ్బులు తీసుకున్నారు. మన రాష్ట్రాన్ని కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదో ఒకసారి ఆలోచన చేయాలని విన్నవించుకుంటున్నాను. మన రాష్ట్రం ఈ దేశంలో భాగం కాదా? పన్నులు కట్టడానికే మేము భాగస్వాములమా? ఆర్థిక సహాయం పొందడానికి భాగస్వాములం కాదా? మన సంపద కావాలి కానీ మన రాష్ట్ర అభివృద్ధి వద్దా? ఇప్పుడు బిజెపి ప్రభుత్వం, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే చేశాయి. పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సరిగా పంచడం లేదు. రాష్ట్రాల నుంచి వసూలయ్యే పన్నులను పంచడంలో అన్యాయం జరుగుతోంది. మన వాటా క్రింద కేంద్రం నుంచి రావలసిన నిధులు రావడం లేదు. పరిస్థితి ఈవిధంగా ఉంటే, రాష్ట్రప్రభుత్వం ఏం చేస్తోందనే మాట మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, కేంద్ర పథకాల ద్వారా ఇచ్చే నిధుల విషయంలో సరైన పాలసీ రావాలి. ఆ పాలసీ రానన్ని రోజులు ఇదే విధమైన ఇబ్బంది ఉంటుంది. ఆర్థిక సంఘం నిధుల విషయంలో కూడా ఇబ్బంది ఎదురవుతోంది. 13వ ఆర్థిక సంఘం, 14వ ఆర్థిక సంఘం నిధుల విషయంలో కూడా ఇబ్బందులు కలిగాయి. మన రాష్ట్రం నుంచి వచ్చే ఆదాయాన్ని దేశానికి ఉపయోగిస్తున్నారు. కానీ మన రాష్ట్రానికి సంబంధించి ఎలాంటి ఆర్థిక సహాయం అందించడం లేదు. అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు చేయూతనిచ్చే కార్యక్రమాలు కేంద్రం తీసుకోవడం లేదు.

ఆర్థిక విధానంలో కాని, ఇతరత్రా సామాజిక విషయాలలో కేంద్రం జోక్యం ఎక్కువగానే ఉంది. ఒక దళితునిగా, ఒక మాదిగ బిడ్డగా ఈ సందర్భంగా నేనొక విషయం చెప్పాలి. రిజర్వేషన్‌లను కేటాయించుకునే అధికారం కూడా ఈ రాష్ట్రానికి లేదు. ఇదే అసెంబ్లీ సాక్షిగా ఎస్సీలకు సంబంధించి ఎ,బి,సి,డి వర్గీకరణ కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు తీర్మానం చేసి కేంద్రానికి పంపితే ఇప్పటికీ దానిమీద ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఎ,బి,సి,డి వర్గీకరణ జరగకపోవడం వల్ల ఇక్కడ మాదిగలు కొంత ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాలకు అధికారాలు ఉండాలి కదా. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నాను.

చాలా విషయాలలో కేంద్రం పెద్దఎత్తున అజమాయిషీ చేస్తోంది. నేను చివరగా ఒక విషయం చెప్పదలుచుకున్నాను. ఈరోజు దేశ ఆర్థిక వ్యవస్థ మళ్లీ గాడిలో పడాలి, దీనికి తెలంగాణ రాష్ట్రమే ఆదర్శం కావాలి. ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, ఆరు కిలోల సబ్సిడీ బియ్యం, కేసీఆర్ కిట్, షాదీ ముబారక్, కంటి వెలుగు, గర్భిణీ స్త్రీలకు రెండు చీరలు, రైతుబంధు, రైతు బీమా ఇతరత్రా పథకాల అమలులో మన తెలంగాణ రాష్ట్రం ఈ దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఏవిధంగానైతే ఆదర్శంగా ఉందో, ఆర్థిక వ్యవస్థలో కూడా తెలంగాణ రాష్ట్రం, మన ముఖ్యమంత్రి గారు అంతే ఆదర్శంగా ఉన్నారని ఈ సదర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేనొక సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకున్న వాడిని. గతంలో సమైక్య పాలనలో, సమైక్య రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి ఎలా ఉండేది? ముక్కిన బియ్యం, చారు పోస్తే బువ్వ కొట్టుకపోయేది, పురుగులు ఏరేసి బువ్వ తినే పరిస్థితి, గజ్జి గోకుడు పరిస్థితులు దారుణంగా ఉండేవి. కానీ ఈరోజు పిల్లలకు కడుపు నిండా సన్నబియ్యంతో బువ్వ, పొద్దున లేస్తేనే బూస్ట్, స్నానానికి జాన్సన్ అండ్ జాన్సన్ సబ్బులు, నెలకు ఆరుసార్లు మటన్, చికెన్ ఇస్తున్నారు. పిల్లలు రాత్రి చదువుకొని పడుకునేటప్పుడు పాలు కూడా ఇస్తున్నారు. ఈవిధంగా ఎవరిచ్చారు అధ్యక్షా గతంలో? ఒక విషయం ఈ సందర్భంగా గుర్తు చేయాలి. మా తల్లిగారు వెంకటమ్మగారు. గౌరవ ముఖ్యమంత్రి గారు తలపెట్టిన పథకాలు నా నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి వెళ్లాయి. కేసీఆర్ కిట్ పంపిణీలో నేను పాల్గొన్నాను. వర్థన్నపేటలో హాస్పిటల్ ఉంది. నేను ఎమ్మెల్యే కాకముందు అక్కడ ఓ.పి. 20, 30 మంది కంటె ఎక్కువ ఉండేది కాదు, మూడు నాలుగు ప్రసవాలైతే ఎక్కువ. రాయపర్తి, జఫర్‌ఘడ్, వర్థన్నపేట, పర్వతగిరి అనేక ప్రాంతాల నుంచి పేదవాళ్లు, గిరిజనులు ఇక్కడికి వైద్యం కోసం వస్తారు. ఈ విషయాన్ని నేను వైద్యశాఖామంత్రి గారి దృష్టికి, అదే విధంగా రైతు బీమా డబ్బుల పంపిణీ సందర్భంలో మీ దృష్టికి తీసుకొచ్చాను. ఈరోజు మా వర్థన్నపేట హాస్పిటల్‌లో కేసీఆర్ పుణ్యమా అని, కేసీఆర్ కిట్ వల్ల ప్రతి నెలా 250 పైచిలుకు ప్రసవాలు జరుగుతున్నాయి. నేను హాస్పిటల్‌లో కెసిఆర్ కిట్స్ పంచడానికి వెళ్లాను. ఆ సమయంలో మా అమ్మగారు నన్ను చూడడానికి ఊరు నుంచి నాదగ్గరికి వచ్చింది. నేనుంటే మాట్లాడి పోదామనుకుంది. అయితే నాకు ప్రోగ్రాము లేటైంది. నేను

ఇంటికి వచ్చిన తర్వాత ఎందుకు లేటైంది, నేను వచ్చిన విషయం నీకు తెలుసు కదా అన్నది. మా ముఖ్యమంత్రి గారు ఈ పథకం పెట్టారు, ఆ కిట్స్ పంచడానికి నేను వెళ్లానని చెప్పాను. ఏమి పథకం అది అని మా అమ్మగారు అడిగితే, కేసీఆర్ కిట్ ద్వారా పేద పిల్లలకు సబ్బులు, బట్టలు ఇస్తారని చెప్పాను. మరి నేను పుట్టినప్పుడు ఆనాటి ప్రభుత్వాలు ఏమైనా ఇచ్చాయా అమ్మా అని అడిగితే, ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదు, ఎవరూ రాకపోయేది బిడ్డా అని అన్నది. కేసీఆర్ కిట్‌లో ఏమి ఇస్తారు బిడ్డా అని అడిగితే ఎంతో హైజీనిక్‌గా ఉండే జాన్సన్ అండ్ జాన్సన్ సబ్బులు, జాన్సన్ అండ్ జాన్సన్ పౌడరు, నూనె, పిల్లవాడికి నడుము నొప్పి రాకుండా పరుపు, ఈగలు, దోమలు వాలకుండా దోమతెర, మలమూత్రాలు విసర్జించి అటూ ఇటూ రుద్దకుండా న్యాప్‌కిన్లు, ఏడిస్తే ఆడించడానికి కిర్‌కిర్ అనే శబ్దం వచ్చే ఆట వస్తువులు, ఈవిధంగా 16 వస్తువులు ఇస్తున్నారని చెప్పాను. నేను పుట్టినపుడు ప్రభుత్వం తరపున ఏమిచ్చారని అడిగితే ఏమీ ఇవ్వలేదని చెప్పింది. మరి నాకు ఏమి పెట్టావమ్మా అని అడిగితే, సబ్బు ఎక్కడిది, చౌడు పెట్టి స్నానం చేయించా బిడ్డా అన్నది. కేసీఆర్ గారి నాయకత్వంలో పేద పిల్లలు, గ్రామాలలో ఉండే దళితుల పిల్లలకు, గిరిజన గూడేలలో ఉండే బిడ్డలకు ఈరోజు జాన్సన్ అండ్ జాన్సన్ సబ్బులు ఇస్తున్న విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. మానవీయ కోణంలో ఆలోచిస్తూ, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల కళ్లల్లో ఆనందం చూడాలనే నమ్మకం, విశ్వాసంతో ముందుకు పోతున్నాం.

రైతుల విషయంలో, ప్రజల విషయంలో, ఆరోగ్య విషయంలో, విద్య విషయంలో, కరెంటు విషయంలో, ఐటి విషయంలో, పారిశ్రామిక రంగంలో ఏవిధంగానైతే మనం దేశానికి ఆదర్శంగా నిలబడ్డామో ఇప్పుడు ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టే విషయంలో కూడా కేంద్రానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మరొక విషయం చెబుతాను. గౌరవ ముఖ్యమంత్రి గారు తలపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అంతా ఇంతా కాదు. ఇంత ఆర్థికమాంద్యంలో ఒక్క పథకాన్ని కూడా కుదించలేదు. పెన్షన్లకు సంబంధించి వెయ్యి రూపాయిలున్న దాన్ని రెండు వేలు చేశాం, రూ.1500 ఉంటే రూ.3016 చేశాం. రైతుబంధు క్రింద రూ.8వేలుంటే, దాన్ని రూ.10 వేలు చేశాం. పెన్షన్ పొందడానికి అర్హత 65 సంవత్సరాలుంటే దాన్ని 57 సంవత్సరాలకు కుదించి, మరొక ఏడెనిమిది లక్షల మందికి అదనంగా పెన్షన్లు ఇవ్వబోతున్నాం. ఇలాంటి పరిస్థితులను గమనించవలసిన అవసరం ఉంది. ఇలాంటి గడ్డు కాలంలో, ఇలాంటి పరిస్థితుల్లో ఏ పార్టీ అయినా ఈ రాష్ట్రంలో అధికారంలో ఉండి ఉంటే, ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజల పరిస్థితి ఏవిధంగా ఉండేదో ఒకసారి ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను. ఏదేమైనా ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రధాన రంగాలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా, ఎక్కడా పన్నులు విధించకుండా బడ్జెట్‌కు రూపకల్పన చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను ప్రత్యేకంగా వందనాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

10.50 ఉ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క(మధిర):–** అధ్యక్షా, 2019-20 సంవత్సరం అప్రాప్రియేషన్ బిల్లుకు సంబంధించి మాట్లాడటానికి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరపున అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. బడ్జెట్‌పైన, డిమాండ్స్‌పైన, ఇంకా చాలా అంశాలపైన ఈ సభలో చర్చకు వచ్చాయి. వాటితోబాటు కొన్ని మిగిలిపోయిన అంశాలను సభ దృష్టికి తీసుకొచ్చి నేను ఎక్కువ సమయం తీసుకోకుండా నా ప్రసంగాన్ని ముగిస్తాను. టోటల్ బడ్జెట్ ఎక్స్‌పెండీచర్ 1 లక్షా 46వేలా 492 కోట్ల రూపాయలు చూపించారు. స్కీం ఎక్స్‌పెండీచర్‌కు 75వేలా 263 కోట్ల రూపాయలు చూపించారు. ఎస్టాబ్లిష్‌మెంట్ ఎక్స్‌పెండీచర్‌ను 71వేలా 229 కోట్ల రూపాయలు చూపించారు. ఈ బడ్జెట్‌లో ఈ రకంగా చూసినా దాంట్లో టోటల్ రెవెన్యూ రిసీట్స్ 1 లక్షా, 13వేల కోట్ల రూపాయలు. స్టేట్ షేర్ మరియు సెంట్రల్ ట్యాక్సెస్‌కు సంబంధించి 19వేలా 718వేల కోట్ల రూపాయలు. స్టేట్ ఓన్ ట్యాక్స్ రెవెన్యూ 69వేలా 328 కోట్ల రూపాయలుగా చూపించారు. ఇందులో నాన్ ట్యాక్స్ రెవెన్యూ 15వేలా 775 కోట్ల రూపాయలు, గ్రాంట్స్ ఫ్రమ్ సెంట్రల్ 8వేలా 177 కోట్ల రూపాయలు, టోటల్ రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ 1 లక్షా 11వేల కోట్ల రూపాయలు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ 17వేలా 274 కోట్ల రూపాయలు. లోన్స్ అండ్ అడ్వాన్సెస్ కింద 8వేలా 896 కోట్ల రూపాయలు. క్యాపిటల్ డిస్‌బర్స్‌మెంటు 9వేలా 265 కోట్ల రూపాయలు. వీటిలో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద ప్రత్యేకంగా 10 వేల కోట్ల రూపాయలు చూపిస్తున్నారు. దీని గురించి నాకు సందేహ మున్నందున తరువాత మళ్లీ అడుగుతాను. దీని మొత్తం మీద

ఫిస్కల్ డెఫిసిట్ 24వేలా 81 కోట్ల రూపాయలుగా చూపిస్తూ ఈ మొత్తం బడ్జెట్‌కు సంబంధించిన అప్రొప్రియేషన్ బిల్లును పాస్ చేయాలని మోషన్ మూవ్ చేశారు.

నేను లెక్కల్లోకి వెళ్లే ముందు రాష్ట్రంలోని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనే ఆశతో మీ దృష్టికి తీసుకరాదల్చాను. రైతు రుణమాఫీ గురించి పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నాము. ఆ ప్రచార సభలో, బయట, పబ్లిక్ మీటింగ్స్, వార్తా పత్రికలలో పెద్దఎత్తున డబ్బులు ఖర్చుపెట్టి చేస్తున్నప్పటికీ అక్కడక్కడ రుణమాఫీ అర్హత ఉండి కూడా సదరు సదుపాయాన్ని కోల్పోతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి, సభ దృష్టికి చాలా సందర్భాలలో మేం తీసుకొచ్చాము. అయినప్పటికీ ఇంకా చాలాచోట్ల అవి పెండింగులో ఉన్నాయి. దయచేసి వాటిని తప్పనిసరిగా పరిష్కారం చేసి న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను. ఈ కాగితం కూడా సభాపతి గారికి పంపిస్తాను.

ఉదాహరణకు నాగార్జునసాగర్ నియోజకవర్గంలో తిరుమలగిరి మండలం, కొంపల్లి గ్రామంలోని మోదాల మల్లేష్, తండ్రి పేరు వెంకయ్య గోల్డ్ లోను తీసుకున్నాడు. తేది 26.07.2013 నాడు రూ.73 వేలు తీసుకున్నాడు. ఈనాటి వరకు అతను అధికారుల చుట్టూ తిరుగుతూ అందరికీ ధర ఖాస్తులు ఇస్తూనే ఉన్నాడు. చివరికి గౌరవ ముఖ్యమంత్రి గారికి రిజిష్టర్ పోస్టులో కూడా లేఖలు పంపించారు, వారికి అందినట్లుగా రిసీట్స్ కూడా ఉన్నాయి. చివరకు అది ఎంతవరకు వచ్చిందంటే సదరు అకౌంట్ ఇర్రెగ్యులర్ కాకుండా ఉండాలని మధ్య మధ్యలో అతను వడ్డీ కట్టుకున్నప్పటికీ 1 లక్షా 47వేలా 800 రూపాయలకు పెరిగిపోయింది. దీనికి సంబంధించి ఎన్నిసార్లు అడిగినా గోల్డ్ లోన్ కాబట్టి మేం చెయ్యమని చెబుతున్నారు. గోల్డ్ లోన్ ఎందుకు చెయ్యరని అతను సంబంధిత జి.ఓను కూడా పట్టుకొని బ్యాంకు చుట్టూ తిరుగుతున్నాడు. ఆ జి.ఓ తేదీ. 13.8.2014లో రిలీజ్ చేశారు. This Scheme will cover short term production loans and crop loans disbursed against gold to the farmers in Telangana State by Scheduled Commercial Banks and Cooperative Credit Banks, etc. ఇతను గోల్డ్ లోనే తీసుకున్నాడు. భూమి భార్య పేరుమీద ఉన్నది. గోల్డ్‌లోనేమో ఇతని పేరుమీద తీసుకున్నాడు. గోల్డ్‌లోన్ తీసుకోవచ్చని రూల్ కూడా చెబుతున్నది. సదరు పిటీషన్‌ను గౌరవ సభాపతి గారికి పంపిస్తున్నాను, వారు ప్రభుత్వానికి అందజేయాల్సిందిగా కోరుతున్నాను.

(ఈ దశలో సంబంధిత పిటిషన్‌ను గౌరవ సభాపతి గారికి అందజేశారు)

ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. వీటి గురించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

MR.SPEAKER:- If the rate of interest is 7%, it will be treated as crop loan. If it is more than 7% it will not be treated as crop loan.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మీరు చెప్పింది నేను అంగీకరిస్తున్నాను. భూమి తనఖా పెట్టి ఒక కుటుంబం తన వ్యవసాయ పెట్టుబడి కోసం రుణం తీసుకుంటే ప్రయారిటీ సెక్టార్ లెండింగ్ కిందనే అగ్రికల్చర్ లోన్‌గానే తీసుకున్నాడు. కమర్షియల్ లెండింగ్ కాదు. అట్లాగే ఇంకొక సమస్య, ఇది కూడా పేదలకు సంబంధించిన సమస్యనే. మునిసిపాలిటీలలో, గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు లేబర్స్ జీతాలు సక్రమంగా రాకపోవడం, ఒకవేళ వచ్చినా చాలా మాసాలు పెండింగు ఉండటం జరుగుతున్నది. దీనికి సంబంధించి చాలా సంవత్సరాల నుంచి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పిటిషన్స్ ఇస్తూనే ఉన్నారు. అందుకే మీ ద్వారా మరొక్కసారి గుర్తుచేస్తున్నాను. సమాన పనికి సమాన వేతనమని గౌరవ సుప్రీం కోర్టు ఒక మంచి ఉత్తర్వును జారీ చేసింది. మునిసిపాలిటీలో పనిచేస్తున్న లేబర్ జీతాలు చాలా తక్కువగా ఉన్నందున కనీసం రూ.18వేలు ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను పెంపొందించడం కోసం, ఆనాడు వ్యవసాయ మంత్రిగా మీరు కూడా ఉన్నారు, చాలా అంశాలు ఉన్నాయి. ఉదాహరణకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్స్, పాలీహౌస్‌లు వంటివి చేయడం ద్వారా భారీ ఎత్తున ప్రొడక్షన్ వస్తున్నది, ఆ పంటలను పండించుకున్న రైతులు ఇంటికి వచ్చి అభినందిస్తున్నారు, పండిన టమాటా పంటను తీసుకుని వచ్చి మీకిచ్చి వెళ్లారని మీరు సభలో చెప్పారు. రాష్ట్రంలో పాలీహౌస్‌లకు సంబంధించి నిధులు ఇవ్వడం లేదు. పూర్తిగా ఆపివేశారని రాష్ట్రవ్యాప్తంగా చెబుతున్నారు. దయచేసి వ్యవసాయశాఖ మంత్రిగారు దీన్ని కంటిన్యూ చేస్తున్నారా లేకపోతే

గతంలో ఉన్న డ్రిప్ ఇరిగేషన్, స్పింక్లర్స్‌లను కొనసాగిస్తున్నారా, సబ్సిడి ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఈము రైతులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున వ్యవసాయానికి అనుబంధంగా ఉండేట్లుగా రుణాలు తీసుకుని చాలా మంది అభివృద్ధి చేశారు. చివరకు నష్టం వచ్చి చాలా మంది రైతులు పాము కాటేసింది అనే బదులు, ఈము కాటువేసి చనిపోయారన్న సంఘటనలను రాష్ట్రంలో మనం చాలా చూశాము. వీళ్లు కూడా పెద్దఎత్తున రాష్ట్రప్రభుత్వానికి ఫిర్యాదులు ఇస్తూ, న్యాయం చేయమని అడుగుతున్నారు. దయచేసి వ్యవసాయశాఖమంత్రిగారు లోన్లకు సంబంధించి సాధ్యమైనంతవరకు వాటిని తగ్గించడమో లేకపోతే మాఫీ చేయడమో చేయాలని కోరుతున్నాను.

11.00 ఉ. రాష్ట్రంలో ఉన్న హోం గార్డులకు సంబంధించిన అంశం తెలియజేస్తున్నాను. 8నుంచి, 10సంవత్సరాలుగా పని చేసిన వారిని ఏ కారణం లేకుండానే తీసివేశారని చెబుతున్నారు. వాళ్లు అతి పేద కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లు. కాబట్టి, వారిని వెంటనే పరిగణనలోకి తీసుకొని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతున్నాను.

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు సంబంధించి, తెలంగాణ ఉద్యమ పోరాటం ప్రారంభమైందే ఉస్మానియా మెట్ల దగ్గర నుంచి. ఆకలితో ఉన్న విద్యార్థులు ఆనాడు పెద్దఎత్తున పోరాటం చేస్తూ, మా రాష్ట్రం మాకు వస్తే నిధులు మాకు వస్తాయి, బాగా చదువుకొని అభివృద్ధి చెందవచ్చని ఆశపడ్డారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేస్తున్న విద్యార్థులకు ఫెలోషిప్ రావడం లేదని, మెస్ చార్జీలు పూర్తిగా ఇవ్వడం లేదని దరఖాస్తు ఇచ్చారు. ఈ అంశాన్ని ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లాం, మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు కనీసం మీరైనా సభ దృష్టికి తీసుకుని రావాలని నన్ను కోరారు. తప్పనిసరిగా ఆర్థిక శాఖ మంత్రిగారు, సోషల్ వెల్ఫేర్‌శాఖ మంత్రిగారు, విద్యాశాఖ మంత్రిగారు ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సోదరుడు బాల్కసుమన్ గారు సోషల్ వెల్ఫేర్‌కో ఇంకోదానికో మంత్రి కావాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇటువంటి సమస్యలన్నీ బాగా పరిష్కారం చేస్తారని అనుకుంటున్నాను.

(సభ్యులు బాల్క సుమన్ గారి నుండి అభ్యంతరం)

అధ్యక్షా, I am wishing him, so that he can do some justice. సార్ విద్యార్థుల సమస్యలు చెబుతున్నప్పుడల్లా అడ్డుపడుతున్నాడు. ఇతనెక్కడి విద్యార్థి నాయకుడండి?

అట్లాగే విజయా డైరీకి అదనంగా లీటరుకు నాలుగు రూపాయలు పాడి పరిశ్రమ వారికి ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. లీటరుకు అదనంగా రూ.4/-ఇన్‌సెంటివ్ ఇచ్చేది గత ఏడెనిమిది మాసాల నుండి ఇంతవరకు రావడం లేదని చెప్పి వాళ్లు కూడా ఆందోళన చెందుతున్నారు. కావాలంటే ఈ పిటీషన్ కూడా తమరికి పంపిస్తున్నాను.

ఇంటర్‌మీడియట్ బోర్డుకు సంబంధించిన అంశం. ఇంటర్‌మీడియట్‌కు సంబంధించిన రిజల్ట్ విషయంలో చాలామంది పేద విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం మనందరం గమనించడం జరిగింది. దేశం, దేశం కూడా మనకేసి ఆశ్చర్యంగా చూసింది. ఆ గ్లోబరీనా సంస్థ వల్ల ఇవన్నీ జరిగాయని, అక్కడ పెట్టినటువంటి అధికారుల మీద, గ్లోబరీనా సంస్థ మీద చర్యలు తీసుకోలేదు. విద్యార్థులు మళ్లీ రీకౌంటింగ్‌కి దరఖాస్తు చేసుకుంటే ఫీజు లేకుండానే రీకౌంటింగ్ చేస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. కానీ, ఇంటర్‌మీడియట్ బోర్డు ఆ రీకౌంటింగ్ చేసుకోవడానికి ఆ విద్యార్థుల దగ్గర చాలా పెద్దఎత్తున డబ్బులు వసూలు చేశారు. దీనికి సంబంధించిన సమాచారం నేను Right to Information Act ద్వారా తీసుకొని వచ్చాను. దీనికి సంబంధించి చదివి వినిపిస్తాను.

How many students have paid fee for the revaluation of their papers in the year 2019 for the intermediate exams? అని అడిగితే, 59,879మంది విద్యార్థులు అప్లై చేసుకోవడం జరిగింది. దానికి సంబంధించి విద్యార్థులు ఏమైనా డబ్బులు చెల్లించారా? అని అడిగితే, Yes, students paid fee for re-verification and recounting during the year 2019, అని ఇచ్చారు. పోనీ ఏమైనా రీఫండ్ చేశారా అని అడిగితే ఇంతవరకు రీఫండ్ చేయలేదని ఇచ్చారు. కాబట్టి, ప్రభుత్వం విద్యార్థులకి చెప్పేది ఒకటి, ఇక్కడ చేసేది ఒకటి. దయచేసి విద్యాశాఖకు సంబంధించిన పెద్దలు దీనిమీద లోతుగా అధ్యయనం చేసి ఆ విద్యార్థులకు రీఫండ్ ఇప్పించాలి. ఏదైతే ఆ సంస్థ ఉందో దానిమీద చర్యలు తీసుకోవాలి. ఇదే సంస్థని ధరణీ వెబ్‌సైట్‌కు కూడా ఇస్తున్నట్లుగా నిన్న గాక మొన్న చూడడం

జరిగింది. ఇక్కడే ఫెయిల్ అయినటువంటి వారు ఈ భూ సంస్థలకు సంబంధించి అప్పజెబితే, దాంట్లో ఇంకా ఎంతపెద్ద ప్రమాదం తెచ్చిపెడతారో తెలియదు. దయచేసి ఆ సంస్థని రాష్ట్రానికి దూరంగా పెడితే మేలని మీద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, నగరంలో ఉన్నటువంటి పేద మహిళా సంఘాలకు సంబంధించిన సమస్య. కూకట్‌పల్లి మండలంలోని శంశిగూడ గ్రామం, సర్వే నెం.57లో పనిచేసుకునేటువంటి దళిత, మహిళ, పేద వాళ్లందరికీ దాదాపు నాలుగు ఎకరాల్లో 224 ప్లాట్స్ చేసి పట్టాలు ఇచ్చారు. పాపం వారి పట్టాల కాగితాలు కూడా ఉన్నాయి. అయితే, కొద్దిమంది పెద్దలు ఈమధ్య కాలంలో ఆ భూవములను ఆక్రమించి వాళ్లందరినీ ఆ భూవముల్లోకి రానివ్వకుండా భయపెడుతూ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారని చెబుతున్నారు. ఎంత పెద్దవారైనా సరే పేద, దళిత, మహిళలకు ప్లాట్లుగా ఇచ్చినటువంటి ఈ భూముల్ని వారికి దక్కేటట్లుగా చేయాలి. మనం రెండు పడకల గదుల ఇళ్లు ఇస్తామని చెప్పాం. కనీసం వారికి ఇళ్లు ఇవ్వకుండా ఉన్న ప్లాట్లు కూడా లాక్కొనే కార్యక్రమం చేస్తున్న పెద్ద మనుషులకి అండగా ఉండవద్దని దయచేసి మీరు ఈ ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. ఇది కూడా గౌరవ సభాపతి గారికి నేను పంపిస్తున్నాను.

(విజ్ఞప్తి ప్రతిని గౌరవ సభాపతి గారికి పంపించడం జరిగింది)

దాదాపు 90వేల మంది విద్యార్థులు కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు పరీక్షలు వ్రాసి రిజల్ట్స్ గురించి చాలా రోజుల నుండి ఎదురు చూస్తున్నారు. వాటిమీద నిర్ణయం తీసుకొని దయచేసి వెంటనే రిజల్ట్స్ త్వరగా ప్రకటించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, చాలామంది సోదరులు, ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి గారు కూడా మొన్న బడ్జెట్‌పై చర్చ వచ్చినప్పుడు సబ్‌ప్లాన్ మీద డెఫినెట్‌గా కూర్చుని చర్చిద్దాం. అధికారులను పిలుద్దాం, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లను కూర్చోబెట్టి దానిమీద మాట్లాడుదాం, న్యాయం చేద్దామని చెప్పారు. ఆ న్యాయం చేసే కార్యక్రమాన్ని పూర్తిగా స్వాగతిస్తూ, ఒక్క విషయం మాత్రం సభ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. Definiteగా sub-plan funds divert అవుతున్నాయి. నా దగ్గర లెక్కలున్నాయి. ఖచ్చితంగా సబ్‌ప్లాన్ నిధులు డైవర్ట్ అవుతున్నాయి. డైవర్ట్ కాకూడదనే మనందరం చట్టం తీసుకువచ్చాం. ప్రభుత్వం ఒప్పుకుంటుంది, మేము ఒప్పుకుంటున్నాము. మరీ మేము ఒప్పుకొని, ప్రభుత్వం ఒప్పుకొని ఆ ఫండ్స్ అందుకోవాలని ప్రజలు ఎదురుచూస్తుంటే, మధ్యలో డైవర్ట్ చేసేటువంటి వారు ఎవరు, ఎందుకు చేస్తున్నారు. వారిమీద మనకు కట్టడి లేదా, లేక చూసిచూడనట్లు మనం వదిలి వేస్తున్నామా? లేదా వారు కావాలనే చేస్తున్నారా? దీనిపైన లోతుగా అధ్యయనం చేసి చర్యలు తీసుకోవాల్సినటువంటి అవసరం ఉంది. ప్రతి సందర్భంలో ప్రభుత్వం చెబుతుంది. గతంలో హాస్టల్స్ ఈరకంగా ఉండేటివి, ముక్కిపోయిన బియ్యం పెట్టేటువంటి వారు, చారు పోసేవారు, మేము అక్కడినుండే చదువుకొని వచ్చాం, ఇప్పుడు సన్నబియ్యం పెడుతున్నామని, చాలా అద్భుతం అని చెబుతున్నారు. అధ్యక్షా, ఇది ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య. ఇది ఎవరి దయాదాక్షిణ్యానికి సంబంధించినది కాదు. ఈ రాష్ట్రంలో సబ్‌ప్లాన్ చట్టం ద్వారా తీసుకువచ్చిన నిధులు, ఇది హక్కు, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆ ప్రజల హక్కు, ఆ హక్కు ద్వారా వచ్చినటువంటి నిధులతో పెడుతున్నటువంటి భోజనాన్ని ప్రతి సందర్భంలో గుర్తు చేస్తూ అవమాన పరిచేటువంటి కార్యక్రమం చేస్తున్నారు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):- అధ్యక్షా, భట్టి గారు ప్రజలను, సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. మేము చెప్పే ఉద్దేశం ఏమిటంటే, మరి వారు ఎందుకు చేయలేదు. కేసీఆర్ గారు ఇది ఎందుకు చేస్తున్నారు, కేసీఆర్ గారికి ఇది చేయాలని ఆలోచన వచ్చింది. మరి బాగా చేస్తున్నారు కదా అన్న విషయం మేము చెప్పాం. వారు చేయలేదు, చేసేవాళ్ల మీద మళ్లీ నిందలు మోపడం. ఇది మంచి పద్ధతి కాదు, అది విరమించుకోవాలి.

మిస్టర్ స్పీకర్:- భట్టి విక్రమార్క గారు, మీరు మాట్లాడబట్టి, ఇప్పటికే 18నిమిషాలు అయిపోయింది, ముగించండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను ఆ చట్టం చేసిన దానిలో భాగస్వామిని. ఆరోజు డిప్యూటీ స్పీకర్‌గా అక్కడ ఉన్నప్పుడు దానిని పాస్ చేయడం జరిగింది. అది నాకు తెలుసు. మేము చేశాం కాబట్టే, ఈరోజు ఆ నిధులు అందుబాటులోకి వచ్చాయి. ఆ నిధులు ఖర్చు పెట్టగలుగుతున్నాం. మేము చేశాం కాబట్టే, అందులోంచే వారు ఖర్చు పెడుతున్నారు తప్ప, కొత్తగా అది కాకుండా అదనంగా ఏమీ చేయడం లేదు. పదే, పదే అది చెబుతూ, ఆ రకంగా చేయవద్దని చెబుతూ, వీలైనంత తొందరలో

ఈ సబ్ ప్లాన్ పైనా సమావేశం ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

11.10 ఉ. అలాగే విద్యుత్తు విషయంలో కూడా పదేపదే మేమే చేశాం, ఎవరూ చేయలేదని చెబుతున్నారు. మేము చేసింది చెబుతున్నాను. దయచేసి వినండి. తరువాత మీరు చేసింది చెప్పండి. కాబట్టి ముందు నన్ను చెప్పనివ్వండి.

పవర్ సబ్జెక్ట్‌కి వచ్చేముందు ఈ బడ్జెట్ లెక్కల గురించి కొంత చెప్పాలనుకుంటున్నాను. అప్పుల గురించి కూడా మనం మాట్లాడుకుందాం.

మిస్టర్ స్పీకర్:- సభ్యుల సంఖ్యను బట్టి, ప్రపోర్షనేట్‌గా టైం కేటాయించబడుతుంది. తమరు డిప్యూటీ స్పీకర్‌గా చేశారు కాబట్టి, నేను చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్ ఎంత టైమిస్తారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- మీకు ఆల్‌రెడీ 20 నిమిషాలు ఇచ్చాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, ముఖ్యమంత్రిగారేమో లిబరల్‌గా ఫ్లోర్ లీడర్స్‌కి ఎంతసేపైనా సమయం ఇస్తామని అంటున్నారు. మీరేమో కట్టడి చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- ఇతర సభ్యులు కూడా మాట్లాడవలసి ఉంది. ఇప్పటికే 20 నిమిషాలైంది. త్వరగా పూర్తి చేయండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అలాగే సార్. 2014-15లో ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన అప్పు రూ.9,560 కోట్లు. 2015-16లో రూ.17,498 కోట్లు అప్పు తీసుకువచ్చారు. 2016-17లో రూ.44,819 కోట్లు, 2017-18లో రూ.49,153 కోట్లు, మరియు 2018-19లో రూ.33,200 కోట్లు అప్పు తీసుకువచ్చారు. 2019-20వ సంవత్సరం కొరకు మరొక రూ.32,900 కోట్లు అప్పు తీసుకువస్తామని చెప్పారు. ఈ అప్పుల మీద వడ్డీ ఏ విధంగా ఉంటుందో ఒకసారి చెబుతాను. 2014-15లో ఆ నాడు మనం కట్టిన వడ్డీ రూ. 5,925 కోట్లు. 2015-16లో మనం చెల్లించిన వడ్డీ రూ. 7,558 కోట్లు. 2016-17లో మనం చెల్లించిన వడ్డీ రూ. 7,706 కోట్లు. 2017-18లో మనం రూ.11,139 కోట్ల వడ్డీని చెల్లించాము. 2018-19కి వచ్చేసరికి మనం రూ.14,574 కోట్ల వడ్డీకి వచ్చాము. తీసుకున్న అసలు డబ్బు, వడ్డీ కలిపి 2019-20కి నేను లెక్క వేస్తే మొత్తం రూ.23,840కోట్లు మనం కట్టే పరిస్థితి వచ్చింది. ఈ సంవత్సరం అప్పులేమో రూ.32,900 కోట్లు ఉన్నాయి. మనం చెల్లించేదేమో రూ.23,840 కోట్లు. ఈ విధంగా మొత్తం అప్పులు లెక్కవేస్తే రూ. 1,92,000 కోట్లు. ఇందులో పాత అప్పులు రూ.69,000 కోట్లు నేను కలపలేదు. ఇవి కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్లకు ఇచ్చిన గ్యారెంటీలు రూ.77,304 కోట్లు. వీటినన్నిటినీ కలిపితే మొత్తం దాదాపు 3,03,000 కోట్ల అప్పు చాలా స్పష్టంగా మనకు కనిపిస్తున్నది.

ఇదంతా ప్రభుత్వం తప్పు చేస్తున్నది, నష్టం కలిగిస్తున్నది అనే ధోరణిలో కాకుండా, వాస్తవం ఈ సభకు, ప్రజలకు తెలియాలని చెబుతున్నాను. మనది కొత్తగా తెచ్చుకున్న రాష్ట్రం.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ, గతంలో జరిగిన చర్చ మళ్లీ రిపీట్ చెయ్యకండి. త్వరగా పూర్తి చేయండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- రిపీట్ చేయడం లేదు అధ్యక్షా. 2019-20లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు, ఎస్టాబ్లిష్‌మెంటు కొరకు రూ.68,000 కోట్లు. రుణమాఫీ పథకానికి రూ.56,800 కోట్లు అంటే 27 శాతం అలాగే జీతాలు, పింఛన్లు, ఎస్టాబ్లిష్‌మెంటుకి 36 శాతం, అంటే మొత్తం 63 శాతం పోతున్నది.

ఇక క్యాపిటల్ ఔట్‌లే వచ్చి - 2014-15లో రూ.8,373 కోట్లు, 2015-16లో రూ.10,940 కోట్లు, 2016-17లో రూ.23,275 కోట్లు, 2017-18లో రూ.38,610 కోట్లు, మరియు 2018-19లో రూ.18,285 కోట్లు, 2019-20కి రూ.17,275 కోట్లు. అప్పు మరియు మనం చెల్లించే వడ్డీ కలిపి నేను చెబుతున్నాను.

ఈ క్యాపిటల్ ఔట్‌లే వచ్చి రూ.17,255 కోట్లు ఉంటే, 2019-20 కి రూ.23,840 కోట్లు, అప్పు ప్లస్ వడ్డీతో. అంటే మొత్తం 2014-15 నుండి 2019-20 వరకు ఈ క్యాపిటల్ ఔట్‌లే రూ.1,23,400 కోట్లు ఉంటే, అప్పు ప్లస్ వడ్డీ రూ.1,22,652 కోట్లు ఉంది.

అంటే క్యాపిటల్ ఔట్‌లే రూ.1,23,400 కోట్లు, అప్పు ప్లస్ వడ్డీ రూ.1,22,652 కోట్లు ఉంది. అంటే క్యాపిటల్ ఔట్‌లే 17 శాతం, debt outlay కూడా 17 శాతమే. ఈ రకంగా ఫైనాన్షియల్ ప్లానింగ్ ఉంది. నేను ఇవన్నీ ఈ రాష్ట్రానికి అవసరం కాబట్టి చెబుతున్నాను. Budget Outlay minus net revenue

తీసివేస్తే, మిగతా టోటల్ బడ్జెట్ ఖర్చుకి తక్కువపడిన మొత్తాన్ని అప్పులు తీసుకువచ్చి, చేస్తామంటున్నారు. నాకు తెలిసి ఈ ఆరు సంవత్సరాల్లో ఇప్పటివరకు మొత్తం బడ్జెట్ ఔట్‌లే లెక్కవేస్తే రూ.7,44,182 కోట్లు అయితే, నెట్ రెవెన్యూ వచ్చి రూ. 4,98,824 కోట్లు. ఈ లెక్కల ద్వారా మనకు కనబడుతున్న వ్యత్యాసం, ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలు కాకుండా రూ.2,46,000 కనబడుతున్నది. ఇది వాస్తవం.

అలాగే net revenue కూడా ఒక్కొక్క సంవత్సరానికి కేవలం 7 శాతం మాత్రమే పెరుగుతున్నది. 2015-16, 2016-17, 2017-18 మరియు 2018-19లో సగటున 7 శాతం మాత్రమె నెట్ రెవెన్యూ పెరుగుదల కనబడుతున్నది.

2015-16లో నెట్ రెవెన్యూ రూ.76,134 కోట్లు, 2016-17లో రూ.82,824 కోట్లు, 2017-18లో రూ.88,824 కోట్లు, 2018-19లో రూ.96 వేల కోట్లు, మరియు 2019-20కి రూ.1,13,000 చూపిస్తున్నారు కాని 7 శాతం లెక్కన చూస్తే రూ.1,04,00 కోట్ల కంటే ఎక్కువ ఉండదు. టోటల్‌గా రూ.4,98,824 కోట్లు మాత్రమే నెట్ రెవెన్యూ ఉండొచ్చు.

ఈ రకంగా చూస్తే రేపు రాబోయే 2023-24కి ఈ రాష్ట్ర పరిస్థితి ఎట్లా ఉంటుంది? మనకు 7 శాతం నెట్ రెవెన్యూ పెరుగుతూ వస్తున్నది. దానికి నేను మరొక శాతం కలిపి, 8 శాతం చొప్పున లెక్కిస్తున్నాను. 2019-20కి రెవెన్యూ ఎస్టిమేట్స్‌కి మనం లెక్క వేసుకుంటే రూ.1,04,00 కోట్లు దాకా వచ్చింది. 2020-21కి రూ.1,13,000 కోట్లు, 2021-22కి 1,22,000 కోట్లు, 2022-23కి రూ.1,32,000 కోట్లు, మరియు 2023-24కి 1,42,850 కోట్లు, ఎనిమిది శాతం పెరుగుదల చొప్పున లెక్కవేస్తే మనకు ఈ పెరుగుదల కనబడుతుంది.

కాని అప్పులు చూస్తే ప్రతి సంవత్సరం ఆరువేల కోట్ల రూపాయలు పెరుగుతున్నది. ఇది చూస్తే గుండెలు బాదుకోవలసి వస్తుంది. ఒక్కొక్క సంవత్సరం ఆరువేల కోట్లు పెరుగుతూ వస్తున్నది. ఈ సంవత్సరం అంటే 2019-20లో కట్టేది రూ.23,840 కోట్లు అంటున్నారు. ప్రతి సంవత్సరానికి ఒక ఆరువేల కోట్లు పెరుగుతుందని చెబుతున్నారు. 2020-21కి రూ.30 వేల కోట్లు, 2021-22లో 37 వేల కోట్లు, 2022-23లో రూ.42,555 కోట్ల వరకు ఉంటుంది.

MR. SPEAKER:- Already 20 minutes over. ఇంకా సభ్యులు ఉన్నారు కదా. తమరికి కూడా ఆ విషయం తెలుసు. తమరికి ఇచ్చిన సమయం 15 నిమిషాలు దాటి, అరగంట అయింది. మిగిలిన సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలి కదా? ముగించండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, పరిస్థితి చాలా భయానకంగా ఉంది. ప్రతి సంవత్సరం మనం కట్టే అప్పులే రూ.50వేల కోట్లు దాటేలా ఉంది.

11.20 ఉ. అధ్యక్షా, కానీ, అప్పులు చూస్తే, అప్పులకు సంబంధించి వడ్డీ మరియు చెల్లింపులు ప్రతి సంవత్సరం రూ.6వేల కోట్లు చొప్పున కలుస్తూ వస్తాయి. ఈ లెక్కలన్నీ చూస్తుంటే గుండెలు బాదుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. నేను ఆ లెక్కలు కూడా చెబుతాను. ఈ విధంగా ఒక్కొక్క సంవత్సరం రూ.6వేల కోట్లు కలుస్తూ ఉన్నాయి. 2019-20 సంవత్సరంలో రూ.23,840 కోట్లు. 2020-21 సంవత్సరానికల్లా రూ.30వేల కోట్లు. 2021-22 సంవత్సరానికి రూ.37కోట్లు, 2022-23 సంవత్సరానికల్లా రూ.42,555కోట్లు, 2023-24 సంవత్సరానికల్లా రూ.45వేల కోట్లు పెరిగే అవకాశం ఉంది.

MR.SPEAKER:- Already half an hour is over. There are so many Members to speak. మీకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి ఇప్పటికి అరగంట సమయం అయ్యింది. మీరే మాట్లాడుతుంటే ఎలా? మిగతా సభ్యులకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వాలి కదా! త్వరగా ముగించండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ఇది చాలా భయానకంగా ఉంది. మనం ప్రతి సంవత్సరం కట్టే అసలు మరియు వడ్డీ కలిపి దాదాపు రూ.50వేలకోట్ల వరకు పెరిగే విధంగా ఉంది. దానికితోడు ప్రతి సంవత్సరం మీరు ఇంకా అప్పులు తీసుకొస్తున్నారు. ప్రతి సంవత్సర బడ్జెట్‌కి, రూ. 30 వేల కోట్లు, కార్పొరేషన్లకు సంబంధించిన రూ. 30 వేల కోట్లు కలుపుకుంటే, రూ. 60వేలకోట్లు అవుతుంది. ఈ విధంగా తడిసి మోపెడు అయ్యే అవకాశం ఉంది. ఇటువంటి ప్రమాదకరమైన సంకేతాలు ఈ రాష్ట్రంలో కనిపిస్తున్నాయి. కాబట్టి, ఫైనాన్షియల్ డిసిప్లేన్ చాలా అవసరమని రాష్ట్ర ప్రభుత్వానికి చెబుతున్నాను. కావాల్సిన ఖర్చు కంటే పెద్ద ఎత్తున ఇబ్బడిముబ్బడిగా రీ-డిజైనింగ్ చేసి, రేట్లు పెంచేసి ఈ

విధంగా చేస్తే, రాష్ట్ర ఖజానా పరిస్థితి ప్రమాదంగా మరే ప్రమాదం ఉంది. చేసే పనులన్నీ చాలా ప్రమాదకరంగా మారుతున్నాయి. కాబట్టి, ఈ విషయంలో సభలోని సభ్యులందరూ ఆర్థికపరమైన అప్పులను తీర్చే విషయంలో ఆలోచించాలి. లేకపోతే భవిష్యత్ తరాలకు బంగారు తెలంగాణ కాకుండా సంపూర్ణమైన అప్పుల తెలంగాణను అందించే పరిస్థితి వస్తుంది. కాబట్టి, అటువంటి ఆలోచన చేయవద్దని తెలియజేస్తున్నాను.

నా ప్రసంగాన్ని ముగిస్తూ, ఒక చిన్న అంశాన్ని తమరి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఈ రాష్ట్రప్రభుత్వం చేసే పనులు తక్కువగా, ప్రచారాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రచార ఆర్భాటాల కోసం మీరు డబ్బును ఖర్చు పెడుతున్నారు. మీ సొంత పత్రికలకు డబ్బులు ఇచ్చేసుకుంటూ, మిగిలిన పత్రికలను బంద్ చేసి వాస్తవ పరిస్థితులను బయటకు రాకుండా చేస్తున్నారు. ఈ ఖర్చుల విషయంలో ఒక పద్ధతి ఉంటుంది. ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్ (ఎ.బి.ఆర్.) ద్వారా గాని, ఇండియన్ రీడర్‌షిప్ సర్వే ద్వారా గాని (ఐ.ఆర్.సి.) ఆలోచన చేసి అన్ని పత్రికలకి ఈ మెథడాలజీ ప్రకారం చేయాలి. మీరు కొత్తగా స్కీములు మొదలు పెట్టి, సొంత పత్రికకు డబ్బులు రిలీజ్ చేసుకుంటారు.

గౌరవ సభాపతిగారికి, సభకు, రాష్ట్రానికి ఆర్థికపరమైన వాస్తవ లెక్కలు తెలిసే విధంగా అప్రాప్రియేషన్ బిల్లు సందర్భంగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. ఆందోళనకరమైన ఈ ఆర్థిక పరిస్థితులను చక్కపెట్టాల్సిందిగా తమరికి విజ్ఞప్తి చేస్తూ, ప్రచార ఆర్భాటాలను ఆపి వాస్తవ రూపంలోకి వచ్చి జరుగుతున్న విషయాలను ప్రభుత్వం చెప్పాల్సిందిగా కోరుతూ, విద్యుత్తు విషయంలో కూడా అంతా మేము చేసిందే మీరు కాదని చెప్పడానికి లెక్కలు కూడా ఉన్నాయి. తమరు అనుమతి ఇస్తే ఇప్పుడు చెబుతాను. లేదంటే మరొక సందర్భంలో చెబుతాను.

శ్రీ బాల్కసుమన్ (చెన్నూర్):- అధ్యక్షా, ఫెలోషిప్‌ల విషయంలో విశ్వవిద్యాలయ విద్యార్థులకు మేము అన్యాయం చేస్తున్నామని మా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఇంతకు ముందు భట్టి విక్రమార్క గారు మాట్లాడారు. నేను వారికి చెప్తున్న సందర్భంలో వారు నన్ను ఉద్దేశించి ఏదో మాట్లాడారు. సరే వారు పెద్దలు వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. కానీ, ఇందులో వాస్తవమైన విషయం ఏమిటంటే, ఆ స్కీము పేరే రాజీవ్‌గాంధీ ఫెలోషిప్. దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లోని దళిత మరియు గిరిజన పరిశోదకులు (పిహెచ్‌డి) విద్యార్థుల కోసం అప్పట్లో యుజిసి ఛైర్మన్‌గా ఉన్న "తోరట్"గారు ఉన్నప్పుడు తీసుకువచ్చిన పథకం అది. పిహెచ్‌డి చేస్తున్న వారిలో మొదటి మూడు సంవత్సరాల విద్యార్థులకు, జూనియర్ ఫెలోషిప్ పేరిట రూ.27,000, తరువాత రెండు సంవత్సరాల విద్యార్థులకు, సీనియర్ ఫెలోషిప్ పేరిట రూ.30,000 వస్తాయి.

మోదీగారి ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ఈ స్కీమును తీసేస్తామని ఉద్దేశ పూర్వకంగా చెప్పకుండా రకరకాల కండిషన్లు పెట్టి, దీని సైజును తగ్గించారు. గత మూడు సంవత్సరాలుగా ఇది కొనసాగుతోంది. గతంలో మేము పార్లమెంటు సభ్యులుగా ఆనాటి హెచ్‌ఆర్‌డి మంత్రిగారి వద్దకు, సోషల్ జస్టిస్ మంత్రిగారి వద్దకు, గతంలో మా నిజామాబాద్ ఎమ్‌పి కవితక్కగారు ఉన్నప్పుడు మేమందరం రిప్రజెంట్ కూడా చేశాము. ఇది మాకు సంబంధం లేని అంశం. దీనిని దేశవ్యాప్తంగా దళిత పరిశోధనా విద్యార్థులు, దళిత విద్యార్థులు, గిరిజన విద్యార్థులు ముందుకు రాకుండా వాళ్లను కట్టడి చేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తోంది. అందుకు వారిని విమర్శించాల్సిన వీళ్లు ఇదేదో రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది అన్నట్టుగా మామీద తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదు. దీనిని సరి చేసుకోవాలని తమరి ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకులైన భట్టి విక్రమార్క గారికి నేను సూచిస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడేందుకు అవకాశం అడగసాగారు.)

శ్రీ కె.పి.వివేకానంద (కుత్బుల్లాపూర్):- అధ్యక్షా, నిర్దేశిత ప్రయోజనం కోసం తెలంగాణ రాష్ట్రప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల ఖర్చులకై రూపొందించిన అప్రాప్రియేషన్ బిల్లు అంశంలో నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గడిచిన అయిదారు సంవత్సరాల కాల వ్యవధిలో ఆర్థిక క్రమశిక్షణ, సమర్థ ఆర్థిక నిర్వహణతో ఇటు ఫిస్కల్ ప్రుడెన్స్‌ను మెయింటెయిన్ చేసుకుంటూ, బడ్జెటలో అంచనాలకు ఎక్కువగా పోకుండా వాస్తవంగా వచ్చే రెవెన్యూను, ఖర్చును, ఆస్తులను, అప్పులను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌ను రూపొందించారు. గడిచిన 5-6 బడ్జెట్‌లలో కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చు

చేసిన తరువాత వచ్చిన ఫలితాలనే మనం చూస్తున్నాము. అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాలు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ అందుకుంటున్న సందర్భాలు ఎన్నో చూస్తున్నాము. ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగానికి, రెండవ రంగమైన పారిశ్రామిక రంగానికి, మూడవ రంగాలైన సేవా రంగాలన్నింటికీ సరైన కేటాయింపులు చేసుకుంటూ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించుకుంటూ, రైతాంగానికి భరోసా కల్పించుకుంటూ కేసీఆర్ గారి నాయకత్వంలో ముందుకు వస్తున్న ప్రభుత్వం గడిచిన 5సంవత్సరాలుగా అనేక విజయాలు సాధించిన సందర్భాలు నేను గుర్తు చేస్తున్నాను.

రైతుబంధు మరియు రైతు బీమా పథకాలు భారతదేశానికే ఒక ఆదర్శవంతమైన పథకాలుగా నిలిచాయి. మనల్ని చూసి ఈ దేశం ఏడుస్తుందని అనడానికి ఒకటే, నిదర్శనం. ఉదాహరణకు కిసాన్ సమ్మాన్ నిధి. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని చూసి, యావత్‌భారతదేశంలో అమలు చేస్తే బాగుంటుందని ప్రధానమంత్రిగారు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. అదేవిధంగా, రైతు బీమా, వ్యవసాయ ఆధారిత యంత్రాల కొనుగోలు, రుణమాఫీ, నీటి ప్రాజెక్టులకు పెద్దఎత్తున నిధులు కేటాయించి, కోటి ఎకరాలకు నీళ్లు అందించే సంకల్పం, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల బాగోగులు ఈ విధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ, వ్యవసాయం మరియు కులవృత్తుల మీద ఆధారపడిన వారందరికీ చేయూతను అందిస్తూ, ధైర్యాన్ని నింపుతూ, విశ్వాసాన్ని ఇస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారు గడిచిన 5సంవత్సరాల్లో వారందరినీ ఎంతో ముందుకు తీసుకునివచ్చిన సందర్భాలను గుర్తు చేస్తున్నాను.

11.30 ఉ. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, అన్ని విధాలుగా పరిపుష్టిగా ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు చేతి వృత్తుల వారికి అభయమిస్తూ కులాల వారీగా అందరికి అత్యధిక నిధుల కేటాయిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 30రోజుల గ్రామ ప్రణాళిక కార్యక్రమం జరుగుతున్నది. అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు, కలెక్టర్‌తోపాటు గ్రామాల్లో తిరుగుతూ, గ్రామాల్లో కావాల్సిన సదుపాయాలు కల్పిస్తూ, గత ఆరు దశాబ్దాలుగా ఉన్న దారిద్ర్యాన్ని రూపుమాపడానికి గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనలు ముందుకు తీసుకుని పోయే విధంగా కృషిచేస్తున్నారు. పట్టణంలో నివశిస్తున్న గ్రామాలకు సంబంధించిన నాయకులంతా గ్రామాల్లోనే ఉంటూ పని చేస్తున్నారు. ఇది ముఖ్యమంత్రిగారి ముందు చూపుకు నిదర్శనం.

గ్రామాల్లో ఉన్న వ్యవసాయం, కులవృత్తులను చూసి, మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్ ప్రాంతం వారు, మహారాష్ట్ర రాష్ట్రంలోని గ్రామాల సర్పంచులు ఏక గ్రీవంగా తీర్మానం చేసి మమ్మల్ని తెలంగాణ రాష్ట్రంలో కలపండి , తెలంగాణ రాష్ట్రానికి మేము వెళుతామని అంటున్నారంటే చరిత్రలో ఇలాంటి విషయాన్ని ఎక్కడైనా విన్నారా అంటే ఎప్పుడూ వినలేదు. అక్కడ బిజేపి పాలిత రాష్ట్రమైన శివసేన పార్టీకి సంబంధించిన పార్లమెంటు సభ్యులు కూడా మేము తెలంగాణ రాష్ట్రంలో కలిస్తే బాగుంటుందన్న సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. ప్రక్కనున్న రాష్ట్రంలోని గ్రామాలకు, ప్రజానికానికి, కూడా మనం చేసే అభివృద్ధి కార్యక్రమాల గురించి అర్థమవుతున్నది కానీ, సభలో ఉన్న కాంగ్రెస్ పెద్దలకు అర్థం కావడం లేదు, బయట ఉన్న బి.జె.పి.నాయకులకు అర్థం కావడం లేదు. బి.జె.పి. పార్టీ అధికారంలో అటు మహారాష్ట్ర రాష్ట్రంలో, కేంద్రంలో ఉన్నది. వారి పాలనలో ఉన్న గ్రామాలు తెలంగాణ రాష్ట్రంలో కలుపమని అడుగుతున్నారంటే, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి నాయకత్వం ఎంత బలంగా రాష్ట్రంలో పని చేస్తున్నదనే దానికి ఒక నిదర్శనమని చెప్పకతప్పదు.

ఇటీవల బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యవసాయశాఖమంత్రి ప్రేమ్ కుమార్‌గారు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిగారితో కలిసి ఏ రకంగా తెలంగాణలో వ్యవసాయ శాఖ పని చేస్తున్నది, మేము చూసి నేర్చుకుంటాము, మీతోకలిసి పని చేస్తామని అన్నారు. ఇతర పార్టీ నాయకులకు ఇవన్నీ కనపడడం లేదా అని అడుగుతున్నాను. వారం రోజుల క్రితం కేంద్ర పశుసంవర్ధకశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్ గారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి రాష్ట్రపథకాలను చూసి ప్రశంసించారు. ఇంత చక్కటి కార్యక్రమాలు జరుగుతుంటే, వీళ్లు విపక్షంలో ఉండి ప్రక్క రాష్ట్రం వాళ్లకు అర్థమవుతుంది తప్ప వీళ్లకు ఎందుకు అర్థం కావడం లేదని, అర్థం చేసుకుని నిర్మాణాత్మకమైన పాత్ర పోషిస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

పట్టణీకరణ, పారిశ్రామికీకరణ పెద్దఎత్తున జరుగుతున్న తరుణంలో ఎంతో మంది వచ్చి పెట్టుబడులు పెట్టి మనతో కలిసి

పని చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అసెంబ్లీ సమావేశాల సమయంలోనే న్యూజెర్సీకి సంబంధించిన గవర్నర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగారితో సిస్టర్ స్టేట్ పార్ట్నర్‌షిప్ అగ్రిమెంట్ చేసుకున్న సంగతి ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అంటే తెలంగాణ రాష్ట్రంపై ఎంత నమ్మకం ఉండి వాళ్లు ఇక్కడకు రావడం జరిగిందో ఒకసారి ఆలోచన చేయాలి. విద్యుత్తు సరిపడా రావడం వల్ల పరిశ్రమలు బాగుపడ్డాయి. రైతాంగం బాగుపడి వ్యవసాయం ముందుకు కొనసాగుతున్నది. ముఖ్యమంత్రిగారు అనేక సభల్లో చెప్పిన మాట పదేపదే నాకు గుర్తుకు వస్తుంటుంది. గతంలో పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలు ఇందిరాపార్కు వద్దకు వచ్చి ధర్నాలు చేసిన సంగతి చూసే ఉంటారు. గడచిన 5 సంవత్సరాల్లో అటు పరిశ్రమలు, వ్యవసాయం, కులవృత్తుల వారు అందరూ బాగుపడ్డారు. 24గంటల విద్యుత్తును వ్యవసాయానికి అందిస్తున్నారు. మొట్టమొదటి శాసనసభ మొదటి బడ్జెట్ సమావేశంలో అప్పుడున్న నాయకులు ఒక మాట అన్నారు. 7 గంటలు మాత్రమే వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా చేస్తున్నాము. రాబోయే రోజుల్లో వ్యవసాయానికి 24గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తామని ముఖ్యమంత్రిగారు నిండు సభలో మాట ఇచ్చారు. ఆ రోజు విపక్ష నాయకులు ఏమన్నారంటే మీరు కనుక వ్యవసాయానికి 24గంటలు విద్యుత్తు ఇచ్చినట్లయితే ముఖ్యమంత్రిగారికి పాలాభిషేకాన్ని చేస్తామని వారు చెప్పిన మాటను గుర్తు చేస్తున్నాను. వారు ఆరోజు ఆ మాటను నమ్మలేదు కాబట్టి ఆ ఇద్దరు సభ్యులు కూడా మళ్లీ సభకు రాలేదు. చెప్పిన మాటను అర్థం చేసుకుని తగిన సూచనలు సలహాలు ఇస్తే బాగుంటుంది తప్ప అవహేళన చేసే విధంగా మాట్లాడితే దాని పరిణామాలు ఏ విధంగా ఉంటాయో మనం గతంలో చూశాము. ప్రభుత్వానికి సహకరించి ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలి తప్ప ఇబ్బందికర పరిస్థితులు తీసుకునిరావద్దని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఆకాశంలో ఉన్న చుక్కలను ఏ విధంగా లెక్కపెట్టలేమో అదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన అవార్డులను లెక్కపెట్టలేము. ఒకటి కాదు, రెండు కాదు అనేక అవార్డులు వచ్చాయి. ఈ సమావేశాల సమయంలోనే ఒక మాట విన్నాము. ఐ.టి.రంగానికి సంబంధించిన అంశంపై చర్చ వచ్చినప్పుడు కేవలం మీరు ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారు తప్ప వీళ్లు చేసింది ఏమి లేదని చెప్పారు. ఆ మాట ప్రతిపక్ష సభ్యులు అంటున్నప్పుడు ఆశ్చర్యం కలిగింది. వాళ్లు తెలిసి మాట్లాడుతారా, తెలియక మాట్లాడుతారా నాకు అర్థం కావడం లేదు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నేను ప్రచారానికి వెళ్లినప్పుడు నిజాంపేటలో ఒక ఐ.టి. ఉద్యోగి బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన చలపతి అనే యువకుడు ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన ఏమన్నారంటే, నేను నెల రోజులు ఆఫీసుకు సెలవు పెడతాను మీతోపాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటాను అంటే ఐ.టి. ఉద్యోగం చేసుకుంటున్నావు నువ్వు ఒక వారం పని చేస్తే సరిపోతుందని నేను అంటే, ఆయన నాకు ఈ ఉద్యోగం కేటీఆర్ గారి ద్వారా వచ్చిందని చెప్పినప్పుడు నేను ఆశ్చర్యపోయాను. కేటీఆర్‌గారు ఏమైనా రెకమెండ్ చేశారా అని అడిగితే, లేదు సార్ నేను పని చేసే కంపెనీ స్టేట్ స్ట్రీట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్ అనే న్యూయార్క్ బేస్డ్ కంపెనీ గడచిన పది సంవత్సరాలుగా బెంగళూరులో ఉండేది, దాని రెండవ శాఖ గురుగామ్‌కి తరలిపోతుంటే ఐ.టి.శాఖమంత్రి అయిన కేటీఆర్‌గారు వెళ్లి వాళ్లతో సంప్రదింపులు జరిపి 24గంటల్లో వాళ్లకు అన్ని అనుమతులు ఇచ్చి హైదరాబాద్ నగరానికి తీసుకుని వచ్చారు. వారి ద్వారా ఆ వ్యక్తికి ఉద్యోగం వచ్చింది కాబట్టి ఖచ్చితంగా టిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తామని చలపతి లాంటి యువకులు కొన్ని వేల లక్షల మంది కంకణం కట్టుకొని ఎన్నికల్లో మనందర్నీ గెలిపించారు. అందుకే కాంగ్రెస్ పార్టీ గల్లంతు అయ్యింది. తెలంగాణ రాష్ట్రం చేస్తున్న పనులను గుర్తించి మళ్లీ జాతీయ నీటి పథకం వారి ఆధ్వర్యంలో మూడు అవార్డులు రాబోతున్నాయి. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సమగ్ర నీటి సరఫరాను ప్రజలకు అందుబాటులో ఉంచిన అంశంలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వాటర్ రిసోర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌కు అవార్డు దక్కింది.

11.40 ఉ. భూగర్భ జలాలు ప్రమాదకర స్థితిలోకి చేరిన ప్రాంతాల పునరుజ్జీవనానికి ప్రత్యేక దృష్టి పెట్టడం వలన రాష్ట్ర భూగర్భ జల విభాగానికి అవార్డు దక్కింది. అలాగే నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడంలో మిషన్ భగీరథకు అవార్డు దక్కింది. ఈ అవార్డులు పాతవి కావు. వచ్చే 27వ తారీఖున ఢిల్లీలో తీసుకోబోయే అవార్డులు. ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో జరుగుతున్నాయి.

కాబట్టి ఈ అప్రాప్రియేషన్ బిల్లుకు ఖచ్చితంగా ప్రజల యొక్క విశ్వాసం, సంపూర్ణమైన మద్దతు మన కేసీఆర్ గారి ప్రభుత్వంపైన ఉన్నది. తప్పకుండా వారి నాయకత్వంలో ఎలాంటి సంక్షోభాలు, ఆర్థిక మాంద్యం వచ్చినా తట్టుకొని నిలబడి, ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతారని సంపూర్ణమైన విశ్వాసం ప్రజలలో, మా అందరిలో ఉందని మనవి చేసుకుంటూ, ఈ అవకాశమిచ్చిన తమరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

MR. SPEAKER:- Discussion on the Telangana Appropriation (No.2) Bill, 2019, (L.A.Bill No.12 of 2019), is over. Now, I request the Hon'ble Chief Minister to give the reply.

శ్రీ కె. చంద్రశేఖర రావు(గజ్వేల్):- అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు మీద గౌరవసభ్యులు శ్రీ మోజమ్‌ఖాన్ గారు, శ్రీ ఆరూరు రమేష్ గారు, శ్రీ భట్టి విక్రమార్క గారు, శ్రీ వివేకానంద గౌడ్ గార్లు పాల్గొని, తాము చెప్పవలసిన విషయాలు చెప్పారు. అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మోజమ్‌ఖాన్ గారు NRC (National Register of Citizens) గురించి క్లారిటీ ఇవ్వాలని అన్నారు.

این آر سی کے تعلق سے ہماری ریاستی حکومت کو مرکزی حکومت کی جانب سے آج تک کسی قسم کا کوئی حکم وغیرہ نہیں ملا۔ اس میں آپ مطمئن رہئے، ہم ایسی کوئی مصیبت نہیں آنے دیں گے۔ ہماری ریاست کے جو بھی سچے اور ایماندار شہری ہیں، ہم ان کی پوری پوری حفاظت کریں گے، ہم اس کی ذمہ داری لیتے ہیں۔ اگر مرکزی حکومت کی جانب سے کچھ احکام موصول ہوں گے تو ہم آپ کی پارٹی اور دیگر ساری پارٹیوں سے بات کریں گے۔ اس میں گھبرانے اور پریشان ہونے کی کوئی ضرورت نہیں۔

دوسری چیز آپ نے وقف بورڈ کی تشکیل جدید کے بارے میں کہا۔ بالکل اس پر غور کیا جائے گا۔ جتنی جلدی ہو سکے ہم اس کام کو کرنے کی کوشش کریں گے۔ آپ نے نئے سکریٹریٹ کی جلد تعمیر کے بارے میں کہا۔ حکومت آپ کا شکریہ ادا کرتی ہے۔ آپ نے کہا کہ شادی مبارک کی درخواستیں زیر التواء ہیں۔ ہم ان کو جلد سے جلد منظور کر دیں گے۔ چونکہ وہ حکومت کی ایک اسکیم ہے، اس میں پریشانی کی کوئی بات نہیں ہے۔ سرکاری زبان کمیشن میں ایک اردو داں کے تقرر کے بارے میں آپ نے کہا۔ اس پر بھی غور کیا جا سکتا ہے، وہ کوئی ناممکن بات نہیں ہے، وہ کام ہو سکتا ہے۔ پرانے شہر میں میٹرو ریل کے بارے میں بھی آپ نے کہا۔ آپ لوگ جانتے ہیں کہ اس سلسلہ میں پہلے تھوڑی سی مخالفت کا سامنا کرنا پڑ رہا تھا۔ اس سے پہلے میں نے خود آپ لوگوں سے بات کی تھی۔ پہلے کچھ مسائل تھے، لیکن اب ایسا معلوم ہوتا ہے کہ وہ سب ختم ہو گئے ہیں۔ لہٰذا پرانے شہر میں بھی میٹرو ریل کے کام ان شاء اللہ جلد سے جلد شروع کئے جائیں گے۔

آپ نے مسلمانوں کے لئے بارہ فیصد تحفظات کی بات کی ہے۔ آپ لوگ بخوبی واقف ہیں کہ یہاں سے ہم نے متفقہ طور پر ایک قرارداد پاس کر کے مرکز کو بھیج دی ہے۔ مرکزی حکومت کی جو پالیسی ہے، اس کے مطابق وہ وہاں پر معرض التواء میں ہے۔ وہ اخبارات وغیرہ میں بیان دیتے ہیں کہ ہم اس کام کو نہیں کریں گے، لیکن سرکاری طور پر انہوں نے ہمیں کچھ نہیں کہا۔ میں پھر ایک بار پوری کوشش کرتا ہوں۔ اس کے باوجود اگر وہ کام نہ ہو تو ہم پھر ایک مرتبہ متفقہ طور پر قرارداد کو منظور کریں گے اور کل جماعتی وفد لے کر دہلی جائیں گے۔ میں آئندہ دیگر چیزوں کے بارے میں بتاؤں گا۔ یہ ایک ہی چیز نہیں ہے، ایسی کئی چیزیں مرکز کے پاس زیر التواء ہیں۔ جن چیزوں کو ان کے پاس نہیں رکھنا چاہئے تھا، وہ رکھ رہے ہیں۔ جس طرح کانگریس حکومت centralize کر رہی تھی، اسی طرح این ڈی اے حکومت بھی کر رہی ہے۔ یہ بات جمہوریت میں ٹھیک نہیں ہے۔ کچھ اور باتیں میں آگے چل کر بتاؤں گا۔ دیگر مسائل کے ساتھ ساتھ ہم اس چیز کے بارے میں بھی ضرور لڑیں گے۔ اس کو چھوڑیں گے نہیں۔ میں تفصیل سے ابھی تھوڑی دیر میں بتا دیتا ہوں۔ آپ نے کچھ اور چیزوں کے بارے میں بھی کہا۔ ان کے بارے میں ہم غور کریں گے۔ محکمہ صحت ایک بہت ہی اہم محکمہ ہے۔ وہاں پر میڈیکل اسٹاف کی بھرتی ہوئی ہے۔ اس میں تمام خالی جائیدادوں کو جلد سے جلد پُر کیا جائے گا۔ آپ اس سلسلہ میں مطمئن رہ سکتے ہیں۔

కాంగ్రెస్ పార్టీ నాయకులు భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ, ఏదో పెద్ద ప్రమాదం వచ్చేస్తోంది, భయంకరమైన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ఆ మాట కొంత వరకు నిజమే, ఎందుకంటే వాళ్ల పార్టీకి ఆ పరిస్థితి వస్తుంది. ప్రజలకు గాని, రాష్ట్రానికి గాని ఎటువంటి ప్రమాదం లేదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- (మైక్ లేకుండా) మేము మీ టిఆర్ఎస్ పార్టీ వల్ల ప్రమాదం వస్తుందని చెప్పలేదు.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- మంచిది. మేము ఏది మాట్లాడినా వారు అడ్డు తగిలితే ఎట్లా అధ్యక్షా? రైతులకు ఉచిత విద్యుత్తు పంపిణీ విషయంలో తాము చేసిన కృషే ఎక్కువగా ఉందని, మీరేమి చేయలేదని కాంగ్రెస్ పార్టీ సభ్యులు చెబుతున్నారు. మీరంటే, టిఆర్ఎస్ పార్టీయే కదా? మేము అనలేదంటే ఎలా? పొలిటికల్ ప్రాసెస్‌లో మాట్లాడినప్పుడు, ఆ

సహనం కూడా ఉండాలి. ఈ దేశానికి ఎవరు ప్రమాదం తీసుకువచ్చారో, అవన్నీ కూడా చెప్పవలసి వస్తుంది. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఒక రైతు రుణమాఫీ విషయంలో తిరిగి తిరిగి ఆగమాగం అయ్యాడని ఫిర్యాదు చేశారు. ఒకే ఒక్క రైతు పేరు చెప్పారు. లాస్ట్ టర్మ్‌లో కూడా ఇంత లావాటి పుస్తకం ఇచ్చారు. ఎంక్వైరీ చేస్తే ఒక్కటి కూడా ఏమీ లేదు. పోయినసారి ఇదే సభలో, నేను ఛాలెంజ్ చేస్తే ఒక పుస్తకం మీరిచ్చారు. వాటిని డిపార్ట్‌మెంట్‌కు ఇచ్చి, ఓపెన్ ఎంక్వైరీ చేయించాం. ఒక్క మనిషి పేరు కూడా రాలేదు.

అధ్యక్షా, నేను ఇంకొక మాట కూడా చెబుతాను. వీళ్లకు ఒక వ్యూహం ఉందా, లేదా, నాకు అర్థం కాదు. అప్పుడప్పుడు జాలి కూడా కలుగుతుంది. ఏ అంశం గురించి మాట్లాడాలి, ఏం చెప్పాలి, ఎంత వరకు ఆలోచిస్తున్నారో, వారికి అర్థం కావడం లేదు. మేము కూడా అపోజిషన్‌లో పని చేశాం. ఉన్న పరిస్థితుల్లో ఏ సబ్జెక్ట్ ఎంచుకోవాలి, ఏది మాట్లాడాలి? అదేమి ఉన్నట్లు కనబడటం లేదు. ఎక్సర్‌సైజ్ చేస్తారా, చేయరా ఆ విషయం వారికే తెలియాలి. వారు ఎక్సర్‌సైజ్ చేయకపోవడం వలన మాకు సమస్య అవుతుంది.

అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో కొన్నిటికి గీటు రాళ్లు ఉంటాయి. పోయినసారి మొత్తం ఇదే భజన. వేరేది ఏమైనా చెప్పారా అంటే, ఏమీ లేదు. ఇదే కథ. దానికి కొనసాగింపే మళ్లీ మాట్లాడుతున్నారు తప్ప, కొత్తది ఏమీ లేదు. కాకపోతే పాత్ర మారింది. అప్పుడు జానా రెడ్డిగారు ఉన్నారు, ఇప్పుడు భట్టి విక్రమార్కగారు ఉన్నారు. అంతే తేడా. విషయం మాత్రం అదే. వారు మాట్లాడిన విషయంలో సారాంశం ఏమిటంటే, పెద్ద ప్రమాదం ముంచుకొస్తోంది, మీ పరిపాలన ఏమీ బాగలేదు, మీరంతా అట్టర్ ఫ్లాప్ అయ్యారు, ఆర్థిక రంగం మీద 7శాతం గ్రోత్ రేట్ ఉందని ఏదేదో చెప్పారు. ఈరోజు బయటికి వెళ్లి, 33 జిల్లాలలో ఏ ఒక్క సామాన్య ప్రజానీకాన్ని ఎవరిని అడిగినా, అందరూ చెప్పేది, గత ప్రభుత్వాల పాలన కంటే ఎన్నో రెట్లు టిఆర్ఎస్ పరిపాలన బాగుందని చెబుతున్నారు.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

పేదలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు చాలా మంచి పరిపాలన ఉందని చెప్పారు. మొన్న బడ్జెట్ మీద నేను సమాధానం చెబితే నాకు కొన్ని వందల ఫోన్లు వచ్చాయి. మీరు అదే మాట మీద ఉండండి, ఏమీ పట్టించుకోవద్దని చెప్పారు. ప్రజాస్వామ్యంలో కొన్ని సమస్యలు ఎదురవుతుంటాయి. వీళ్లంతా ఇదే వాదన చేశారు. ఫైనల్‌గా ఏమి జరిగింది? ఎన్నికలకు పోయాం. పోయినప్పుడు ఏమి జరిగింది? వీళ్ల సీట్లు తగ్గాయి. ఇంకో పార్టీ భారతీయ జనతాపార్టీ, వాళ్లకు కూడా ఇక్కడ సీట్లు రాలేదు. వారు ఎల్లుండి ఇక్కడికి వస్తామంటున్నారు. వచ్చి ఏం చేస్తారో, ఆ విషయం కూడా నేను చెబుతాను. వాళ్లు వచ్చి, వీళ్ల భరతం పడతాం, వీళ్ల కథ చూస్తామని అంటూ రకరకాలుగా ప్రగల్భాలు పలుకుతున్నారు.

అధ్యక్షా, వాస్తవమేమిటి? 21 మంది ఉన్న కాంగ్రెస్ సభ్యులు 19కి పడిపోయారు. 5 మంది ఉన్న బిజెపి సభ్యులు ఒకటికి పడిపోయారు. మేము 63 ఉన్న సభ్యులం 88కి చేరుకున్నాం. ఇదైతే అబద్ధం కాదు కదా. ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రభుత్వం పనితీరు మీద, మంచి చెడుల మీద తీర్పు చెబుతారు. ఎవరి గొప్పతనం ఏమిటో వారు చెబుతారు. నిన్న గాక మొన్న ప్రజలు ఇచ్చిన తీర్పు నిజం కాదా? ఆరు, ఏడు నెలల క్రింద వచ్చిన తీర్పు ఇది. దీనికి మేము ఒప్పుకోం, మమ్మల్ని కింద పడగొట్టినా అదే అంటామంటే మీ విజ్ఞత. ప్రజలు ఇచ్చిన తీర్పును మేము గౌరవించం, అంటే అందుకు మేము చేయగలిగింది ఏమీ లేదు. వారు మాట్లాడే పద్ధతులు బాగా లేవు. ఆ విషయంలో కొద్దిగా బాధ కలుగుతుంది. దాని తరువాత కూడా పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. అప్పుడు మేమే మెజారిటీతో గెలిచాం. లోకల్ బాడీస్ ఎన్నికలు జరిగాయి. మళ్లీ మేమే గెలిచాం. ప్రతిసారి ప్రజలు వరుసగా మమ్మల్నే గెలిపిస్తూ వచ్చారు.

11.50 ఉ.

హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే ఇప్పుడు అక్కడ ఉప ఎన్నికలు వచ్చాయి. అక్కడ ఇంకా ఎన్నికల హడావిడి మొదలు లేదు, మోక్షం లేదు, నామినేషన్ ప్రక్రియ మొదలు కాలేదు. దానికి సంబంధించి బాధ్యతగల గౌరవ శాసన సభ్యులు భట్టి విక్రమార్కగారు ప్రజలను భయభ్రాంతులను చేసి, గందరగోళం చేసి గెలవాలని చూస్తున్నారని స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. నేను స్పష్టంగా చెబుతున్నాను. నేను చెప్పే మాటలు పూర్తి స్థాయిలో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ప్రజలందరు వింటున్నారు. ఎవరు ఏం చేశారనే దానిపై మనకు చరిత్ర ఉంది. మేము ప్రజల మీద నమ్మకం ఉన్న వాళ్లం కాబట్టి, సాహసం ఉన్న

వాళ్లం కాబట్టి, మా యొక్క పదవీ కాలాన్ని ఆరు, ఏడు మాసాల ముందే రాజీనామా చేసి మేము ఎన్నికలకు పోయాము. నేను చెప్పేది అన్నీ జిల్లాల కలెక్టర్లు, డీజీపీ, చీఫ్ సెక్రటరీ మొదలగు వారందరు వింటున్నారు. ఎన్నికలలో మేము ప్రవర్తించిన పద్ధతి, ఎన్నికల ముందు ప్రజలకు తాయిలాలు ఇచ్చి, ప్రజలను గందరగోళం చేసి, ప్రజలను కన్ఫ్యూజన్ చేయలేదు. మేము నాలుగున్నర సంవత్సర కాలంలో అచరించిన దానిని నమ్ముకున్నాం తప్పా! ఎన్నికల సమయంలో ప్రజలకు తాయిలాలు ఇచ్చే దుర్గార్మమైన మార్గాలు కొన్ని ఉంటాయి. మొన్న మన పక్క రాష్ట్రంలో జరిగింది. పసుపు, కుంకుమ అని చెప్పారు ఆగమాగమయ్యారు. అటువంటి పిచ్చి ప్రయత్నం కూడా మేము చేయలేదు. బడ్జెట్ తయారు చేసేటప్పుడు కొంత మంది అడిగారు. ఎన్నికల సంవత్సరం కదా సార్ ప్రత్యేకమైన అవసరాలుంటాయి అని అడిగారు. ఏమీ అవసరం లేదని వారికి స్పష్టంగా చెప్పాను. ఎన్నికల సందర్భంలో ప్రజల మీద విశ్వాసం ఉండే పార్టీ తెలంగాణ పార్టీ అని బలంగా నమ్ముతున్నాం. ఎన్నికల సమయంలో ఒక్కసారి కూడా ఒక్క జిల్లా కలెక్టర్‌తో గాని, ఒక్క జిల్లా ఎస్పీతో గాని, రాష్ట్ర డీజీపీతో గాని నేను మాట్లాడలేదు. ఒకే ఒక్కసారి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రజత్ కుమార్ గారు ఒక సూచన చేస్తే, ఉన్నది ఉన్నట్టుగా ఫాలో అవ్వమని చెప్పాను తప్ప నేను మాట్లాడలేదు.

నేను ఉండే ప్రగతి భవన్ కాంప్లెక్స్‌లో ఒకటి రెసిడెన్షియల్ ఉంటుంది, ఒకటి ఆఫీస్ ఉంటుంది. Even I did not go to my office also. Yes, నా వ్యక్తిగత సిబ్బందితో కూడా hardly మాట్లాడలేదు. ప్రజలలో నిజంగా మనకు సపోర్ట్ ఉంటే వీరు ఎవరు ఏం చేయరు. ప్రజలలో మనకు సపోర్ట్ లేకుంటే వీరెవ్వరు మనల్ని కాపాడలేరు. మాకు స్పష్టత ఉంది. మాకు ధైర్యం ఉంది. మా పార్టీ పుట్టిందే సాహసం, త్యాగం మీద. పార్టీ ప్రారంభ దినోత్సవం రోజు నుంచే రాజీనామాలతో ప్రారంభం అయ్యింది. కేంద్ర మంత్రి పదవులు, రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్ పదవులు, పార్లమెంట్ పదవులు, ఎమ్మెల్యేలు ఈ దేశ చరిత్రలో ఏ పార్టీ చేయని విధంగా మేము పదవులను త్యజించాము. Yes, it is a fact. It is on record. ఇది అసత్యమా? అలాంటిది మమ్ములను ఉద్దేశించి మీరు అలా మాట్లాడితే మాకు బాధ కలుగుతుంది. అలా భయపడే వారమైతే ఎవరితోనైనా పొత్తు పెట్టుకునేవాళ్లము. 2014వ సంవత్సరంలో కూడా ఏ పార్టీతో కలవలేదు. కేసీఆర్ ఇంటి ముందు ఎవ్వరు పోరు, దుకాణం బంద్, మా దుకాణం చాలు అని 2014వ సంవత్సరంలో ఇదే పార్టీవారు మాట్లాడారు. దుకాణం చాలనేది ప్రజాస్వామ్యంలో ప్రజలు చేస్తారు. లేనిపోని ఆరోపణలు చేసి గందరగోళం చేయకుండా కరెక్టుగా పోతే మంచిది. ఏం ప్రమాదం లేదు భట్టి విక్రమార్కగారు. Once again coming to the Budget and to the Appropriation. I am making it 100% clear. మీరు మాట్లాడే అప్పులు 1940వ సంవత్సర కాలం నాటివి. మీ పార్టీ నాయకుడు గౌరవనీయులు పి.వి. నరసింహారావుగారే దానిని తారుమారు చేశారు. వారి దయాదాక్షిణ్యాల వల్ల ఆర్థిక సంస్కరణలు తేస్తే dimensions మారిపోయాయి. The whole economics has changed. దానిని అర్థం చేసుకున్నవారు అర్థం చేసుకొని ముందుకు పోతున్నారు. అర్థం కాని వారు ఆగమాగమవుతున్నారు. That is the wisdom of economy and wisdom of understanding things. It will act behind. Sorry, I cannot help you. మేమే కుండ బద్దలు కొట్టినట్లు లెక్కలు బాజాప్తుగా ఇచ్చాము. ఒక రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన అప్పులు రహస్యంగా ఉంచజాలం కదా, it is an open document. మేము definitely official గా తేవాలి. చీకట్లో పోయి తెస్తామా? And I am further telling అవసరమైతే ఇంకా కూడా తెస్తాము. ఎవ్వరు ఏం మునిగిపోరు, బాగుపడతారు. చాలా మందికి అవగాహన ఉండదు నేను ఏం చేయాలి. మేము మీలాగే లేము, తొందరగా ఫలితాలు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నాం. మీరు ఏం చేశారో కూడా చెబుతా. గతంలో వారి ప్రభుత్వ హయాంలో 1979 వ సంవత్సరంలో SLBC మొదలు పెట్టారు. ఇప్పటికి 40 సంవత్సరాలు పూర్తి అయినప్పటికి పూర్తి కాలేదు. మధ్యలో పది సంవత్సరాలు మీరే ఉన్నారు కదా ఎందుకో చేయలేదు. మేము అలా చేయడం లేదు. కాళేశ్వరంలో నీళ్లు వచ్చేస్తున్నాయి. I don't want to waste my time. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నలభై నుంచి నలభై ఐదు లక్షల ఎకరాలకు నికరంగా నీళ్లు పారుతాయని చెప్పాము. మీరు అప్పో, అప్పు అంటున్నది ఒక పంట, రెండు పంటలలో ఆ సొమ్ము సమకూరుతుంది. That is what is the wisdom. తెచ్చిన అప్పు దేని మీద ఖర్చు పెడతాం అనేది కావాలి. దేశంలో ఆర్థిక మాంద్యం ఉన్నదని నేనే కుండ బద్దలు కొట్టినట్లు చెబుతున్నా. Even today there is news. 14వందల కోట్లు

కట్ అయ్యేటట్లు ఉంది. కేంద్రం కార్పోరేట్ ట్యాక్స్ రద్దు చేశారు. 25శాతం ఉన్నదానిని 15శాతానికి తగ్గించారు. దానితో మనకు కొంత వరకు నష్టం ఉంటుంది. ఎందుకంటే కేంద్రానికి ఆదాయం తగ్గితే రాష్ట్రానికి వచ్చే వాటా ఆటోమేటిక్‌గా తగ్గుతుంది. మనకు వచ్చే డెవల్యూషన్ 14 వందల కోట్ల రూపాయలు తగ్గుతుంది అంటున్నారు. ఈరోజు మేము బడ్జెట్‌లో ప్రతిపాదించి ప్రవేశ పెట్టిన మొత్తం వస్తుందో, రాదో కూడా తెలియదు. It may not come. That is why the Government always says it a Budget estimate. That is the reason why we go for re-estimate. End of the financial year లో revised estimate ఉంటుంది. అది నిరంతర ప్రక్రియ. దానికి ఏదో తిమ్మిని బమ్మి చేసినట్లు మాట్లాడుతున్నారు. మాకు ఆ అవసరం లేదు. మేము స్పష్టంగా చెప్పాము. Fiscal prudence పాటించే అవసరం ఉంది కాబట్టే, మేము బేషజాలకు పోలేదు. అడ్డగోలుగా మాట్లాడలేదు. మేము పెట్టిన బడ్జెట్ నికరంగా 1,36,000 కోట్ల రూపాయలు మాత్రమే అని స్పష్టంగా చెప్పాము. లిఖిత పూర్వకంగా కూడా ఉంది. విలువైన భూములకు సంబందించి కేసులు గెలుస్తున్నాం. కోకాపేటలో వంద ఎకరాల విలువైన భూములకు సంబంధించి ఇప్పటికే గెలిచిన భూములు రెడీగా ఉన్నాయి. దానిని అభివృద్ధి చేస్తున్నాం. పుప్పాలగూడలో వంద, యాభై ఎకరాల భూమి గురించి వాదనలు సుప్రీం కోర్టులో ముగిసినది. తప్పకుండా గెలుస్తామని ఆశతో ఉన్నాం. గతంలో జరిగినట్లు అక్రమణలు జరగనివ్వడం లేదు. కాబట్టి వాటిని అమ్మడం ద్వారా వచ్చే డబ్బులని ఎస్‌డీయఫ్ అని పెట్టినాం. దానిని కేవలం ముఖ్యమంత్రి ఆధీనంలో ఉండే విధంగా పెట్టాము. అది కూడా బడ్జెలో వివరంగా చెప్పాను. That also I have made it very clear. There is no confusion. కేంద్ర ప్రభుత్వం కోత విధిస్తుందని భయపడుతున్నామో, ఆర్థిక మాంద్యం యొక్క దెబ్బ పడుతుందని అనుకుంటున్నామో, అలా పడటం మూలంగా ఏయే శాఖలకు ప్రతిపాధించిన దాని కంటే డబ్బు తక్కువ అవుతుందో, అక్కడ ఐదు వందల కోట్లు, వెయ్యి కోట్లతో సంసారం నడపాలి. అందుకోసమే ఈ పద్దు పెట్టామని చెప్పాము.

12.00 మ. Where is the confusion? బుక్కుల్లో పెట్టాం, లెక్క చెప్పాం. It is abundantly clear. ఎక్కడా కూడా కన్ఫ్యూజన్ లేదు. రెండు విషయాలు గట్టిగా చెప్పాము. అది వారికి నచ్చడం లేదు. Institutional finance తెస్తున్నాం కాబట్టి దానికి మూలధనం ప్రభుత్వం సమకూర్చి సాగునీటి ప్రాజెక్టులను ఆపబోమని చెప్పాం, అది వారికి బాధగా ఉంది. ఆ బాధ ఎందుకుందో ఆ దేవునికే ఎరుక. నీళ్లు రావద్దని, ప్రజలకు మంచి జరగొద్దని, ప్రాజెక్టులు పెండింగులో ఉండాలని అనుకుంటున్నారు. ఆ విషయాలు తర్వాత చెబుతా. రెండోది పేదల సంక్షేమం అసలే ఆపమని చెప్పాం, కొనసాగిస్తామని చెప్పాం, దాన్ని కొనసాగిస్తాం. అందులో అనుమానం లేదు. అవసరమైతే ఎక్కడో ఒక్క చోట కట్ చేస్తాం, తప్పదు కదా. బడ్జెటు లేకుండా ఎక్కడి నుంచి పెడతాం, ఉంటే కదా పెట్టగలిగేది. అబద్ధాలు చెప్పే ఖర్మ మాకెందుకుంటుంది? దేనికోసం, ఎవరి కోసం చెప్పాలి? ఉన్నది ఉన్నట్లుగా యథాతథంగా చెప్పాం, స్పటిక సదృశ్యంగా చెప్పాము అనడానికి రూ.3600 కోట్లని పెట్టాం, ఎస్‌డిఎఫ్ మీద మేము ఆశలు పెట్టుకున్నాం. భూముల అమ్మకాల ద్వారా వస్తే రావచ్చుని పెట్టిన పద్దు అది. వెయ్యి కోట్లు ఎక్కువ రావచ్చు, తక్కువ రావచ్చు. 50 శాతమే రావచ్చు, we have to wait and see. But Budget లో భాగం చేసినపుడు, బడ్జెట్ పద్ధతిలో పెట్టదలుచుకున్నపుడు, ప్రజాస్వామ్యంలో డెమోక్రటిక్ నార్మ్స్‌లో మనకున్న ఫార్మాట్‌లో తప్పకుండా లెజిస్లేచర్ బడ్జెటును అప్రూవ్ చేయాలి. లెజిస్లేచర్ అప్రూవ్ చేయకుండా ఖర్చు పెట్టలేము. ఒకవేళ వస్తే అప్రూవ్ చేయాలి కాబట్టి శాసనసభ యొక్క అనుమతి తీసుకొని ఆ కుషన్ కోసం పెడుతున్నాం. అంతకు మించి there is no confusion. భట్టి విక్రమార్కగారూ, ప్రమాదం ఏమీ లేదు. మీరు ఇబ్బంది పడకండి. అందరమూ సుభిక్షంగా, మంచిగా ఉంటాం. చాలా రాష్ట్రాల కన్నా మనం బాగున్నాం. అందులో డౌటే లేదు.

పొద్దున లేస్తే ఎమ్మెల్యేల విలీనం గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పద్ధతి ప్రకారం, బిజెపి పద్ధతి ప్రకారం ఏ రోటికాడి పాట ఆ రోటికాడ పాడుతారా? రాజ్యానికి ఒక రాజ్యాంగం, సభకొక రాజ్యాంగం, సభకొక కానూన్ ఉంటుందా? లేక దేశం మొత్తానికి ఒక చట్టం ఉంటుందా? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నలుగురు టిడిపి రాజ్యసభ ఎంపిలను స్వయంగా ఉపరాష్ట్రపతి గారే రాజ్యసభ చైర్మన్‌గా ఉండి విలీనం చేసుకున్నారు, అది కానూన్. వాళ్లంతా సాయంత్రం నాలుగు గంటలకు స్వయంగా వెళ్లి ప్రధానమంత్రి గారిని కలిశారు. దానికి ఇబ్బంది లేదట. గోవాలో పది మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపిలో విలీనం అయ్యారు. రాజ్యాంగబద్ధంగా చేపట్టారు.

విలీనం కూడా అయిపోయింది. మంచిగా పని జరుగుతోంది. నిన్న గాక మొన్న రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం, అక్కడ బిఎస్పీకి ఉన్నదే ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురికి ఆరుగురిని కలిపేసుకున్నారు. మరి అది రాజ్యాంగబద్ధమా? అది నైతికతా? They are supporting party there. రాజస్థాన్‌లో ఒక నీతి, గోవాలో ఇంకొక నీతి, రాజ్యసభకు పోతే మరొక నీతి, తెలంగాణాకు వస్తే ఇంకొక నీతా? కుండలు బద్ధలుగొట్టినట్లు నేను చెబుతున్నాను. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎవరైతే మాపార్టీలో విలీనమయ్యారో అది నూటికి నూరు శాతం రాజ్యాంగబద్ధమే. రాజ్యాంగానికి లోబడే అది జరిగింది. వాళ్లెవరూ మా పార్టీలో చేరలేదు, వాళ్లు వచ్చి చేరుతామంటే మేము చేర్చుకోలేదు. వాళ్లు మా పార్టీలో విలీనం అయ్యారు. ఎప్పుడైతే విలీనానికి అవసరమైన సంఖ్య వచ్చిందో, ఆ సంఖ్య ఏర్పడిన తర్వాత, మేము విలీనం అవుతామని చెప్పి మాపార్టీలో విలీనమయ్యారు. అది పూర్తిగా రాజ్యాంగబద్ధమే. ఆ ప్రకారంగా మీరు(గౌరవ సభాపతిని ఉద్దేశించి) బులిటెన్ జారీ చేశారు, సీట్లు కేటాయించారు. అది అయిపోయింది. దాన్ని మళ్లీ మళ్లీ అనవసరంగా మాట్లాడవద్దు. నిన్న గాక మొన్న మీరు రాజస్థాన్‌లో బిఎస్పీ వాళ్లను కలుపుకోలేదా? ఇంకా ఏమి చెబుతారు? రాష్ట్రానికి ఒక రాజ్యాంగమా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, సభా నాయకులు చెబుతున్న దాంట్లో రాజ్యాంగబద్ధంగా ఆ మెంబర్ వచ్చి జాయిన్ అయ్యారంటే ఎవ్వరికీ అభ్యంతరం లేదు. కానీ ఇక్కడ మేము చెబుతున్నదేమంటే, ఇద్దరు శాసన సభ్యులు ఒక రోజు, ఇంకొక శాసనసభ్యుడు ఇంకొక రోజు, ఇలా రకరకాల డేట్స్‌తో మేము పార్టీ మారుతున్నామని అధికారికంగా లేఖ రాసిన తర్వాత, దానికి సంబంధించిన పిటిషన్ మీకు ఇచ్చాం. మేము మిమ్మల్ని కలిసి పిటిషన్ ఇచ్చాం. ఆ డేట్స్ ప్రకారం వాళ్లు 12 మంది ఒక దగ్గరకు వచ్చి, మేము మెర్జ్ అవుతున్నామని చెప్పే నాటికే మేము ఇచ్చిన రెండు పిటిషన్లు మీదగ్గర పెండింగులో ఉన్నాయి. మేము ఇచ్చిన పిటిషన్ ప్రకారం మీరు వాళ్లను డిస్క్వాలిఫై చేసి ఉంటే ఏడుగురు అయిపోయేవాళ్లు . రెండోసారి ఇచ్చిన పిటిషన్ ప్రకారం చేస్తే వాళ్లు అయిపోయేవారు. అంతిమంగా మిగిలేది ఒకరైతే, ఒకరు మెర్జ్ అయితే అతను డిస్క్వాలిఫై అయ్యేవాడు, చట్ట ప్రకారం అది చెల్లదు కాబట్టి 2/3 మెజారిటీ does not arise. మీరు అది చేయకుండా, మేము ఇచ్చిన పిటీషన్స్ పెండింగ్ పెట్టి లాస్టులో 12 మంది ఒకేసారి జాయిన్ అయ్యారని, ఇది రాజ్యాంగబద్ధంగా చేశారంటే, ఇదెలా కరెక్టు? వాళ్లను చెప్పమనండి. నేను మీ ఇంటికి వచ్చి పిటిషన్ ఇచ్చాను సార్. ఇక్కడా పిటిషన్ ఇచ్చాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- నేను స్పష్టంగా చెప్పాను. ఆ శాసనసభ్యులు మా పార్టీలో కలవలేదు. గౌరవ శాసనసభ్యులకు రాజకీయంగా ఏమి చేయాలో, ఏమి చేయకూడదో స్వేచ్ఛ ఉంటుంది. వాళ్లు నిర్ణయించుకొని, మేము టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని ఉత్తరం రాశారు. అప్రోప్రియేట్ టైములో చేరుతాం, అవసరమైతే మా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి టిఆర్ఎస్ టికెట్ మీద పోటీ చేస్తామనే మాట అదే లెటర్లో చెప్పారు. నేను పార్టీ అధ్యక్షుణ్ణి కాబట్టి ఆ లెటర్ నాకే వచ్చింది. మేము చేర్చుకోలేదు. మేము వాళ్లను పార్టీలో కలుపుకోలేదు. ఒకరిద్దరు నా వద్దకు వస్తే చెప్పాను. మీరు మెర్జ్ అయితే టెక్నికల్‌గా ప్రాబ్లం ఉండదు, అవకాశముంటే చేసుకోండని చెప్పాను. వాళ్లు వెళ్లారు, ఆ సంఖ్య జమయ్యారు, అయిన తెల్లారి వచ్చారు. ఆలోపున పిటిషన్ మీకిచ్చారా, మల్లయ్యకి ఇచ్చారా, ఎల్లయ్యకి ఇచ్చారా, గాలిలో పిటిషన్ ఇస్తే ఏమి లాభం సార్?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- గాలిలో ఇవ్వలేదు, స్పీకర్ గారి ఇంటికెళ్లి పిటిషన్ ఇచ్చాం సార్.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, వాళ్లు ఇచ్చింది గాలి పిటిషన్ కాబట్టి పట్టించుకోలేదు. అది గాల్లోకి పోతే, 12 మంది కలిసి మెర్జర్ అయితే పట్టించుకుంటారా? ఇదెక్కడి వాదన? నైతికతకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాకు నీతులు చెప్పనవసరం లేదు. ఉద్యమం జరిగేసమయంలో వీళ్లు ఏవిధంగా టిఆర్ఎస్ పార్టీని చీల్చారో, ఏవిధంగా ఉద్యమాన్ని నాశనం చేసే ప్రయత్నం చేశారో యావత్ రాష్ట్రానికి తెలుసు. అందుకే ఈరోజు వాళ్లకు తెలంగాణాలో నూకలు పుట్టడం లేదు, భవిష్యత్తులో కూడా పుట్టే అవకాశం లేదు. అనవసరమైన చర్చ లాగి అభాసుపాలు కావద్దని నా సలహా. దాంట్లో మీకొచ్చే మైలేజీ కూడా ఏమీ లేదు. నిన్న కాక మొన్న రాజస్థాన్‌లో బిఎస్పీని మింగేస్తే అక్కడ చట్టం అయినట్లు, ఇక్కడ కానట్టా? అక్కడొక చట్టం, ఇక్కడొక చట్టమా? ఇప్పటికైనా అది మానుకోండి, మంచిగా మీ పని మీరు చేసుకోమని చెబుతున్నాను.

మధ్య మధ్యన నేను సభకు వచ్చినపుడు కానీ, నా ఛాంబర్లో కానీ వాళ్లు సభలో మాట్లాడిన మాటలు విన్నాను. రెవెన్యూ పద్దుల మీద మాట్లాడుతూ రెవెన్యూ చట్టం గురించి మాట్లాడారు.

ఇరిగేషన్ మీద ఇప్పుడు కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. అడ్డగోలుగా రీడిజైన్ చేశామని భ్రమల్లో మాట్లాడుతున్నారు. బాధ కలుగుతున్నదేమంటే, వారికి సరైన అవగాహన లేక మాట్లాడుతున్నారన్నది నా భావం. లేకపోతే అవగాహనలేమితో మాట్లాడుతున్నారని అనుకోవలసి వస్తుంది. ఒక శాస్త్రీయమైన దృక్పథం లేదు. భౌగోళిక పరిజ్ఞానం లేదు, నీటి పరిమాణాల పరిజ్ఞానం లేదు. నీటి లభ్యత గురించి మాట్లాడారు. నీళ్లు లేని చోట్ల ప్రాజెక్టులు కట్టమంటారు. వాళ్లు కట్టమంటే కడతామా? ఇదే సభలో పోయిన టెర్మ్‌లో చిన్నారెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉండి జూరాల దగ్గర పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును కట్టమన్నారు. ఇప్పుడు కూడా జూరాల దగ్గర కట్టమని అంటున్నారు. అదెక్కడి నాలెడ్జో, ఎక్కడి అవగాహనో నాకు అర్థం కాదు. జూరాలలో ఉండేదే 6 టిఎంసిలు. మొత్తం కేటాయింపు 16, 17 టిఎంసిలైతే, దాంట్లో ఉండే లైవ్ 10 టిఎంసిలైతే, యూజబుల్ వాటర్ ఉండేది 6 టిఎంసిలే.

12.10 ము. ప్రతిపాదిత పాలమూరు ఎత్తిపోతల పథకం రోజుకు గుంజేది 2 టిఎంసీలే. జూరాల మూడు రోజులకే బుస్సుమంటది. ఇలాంటి పరిస్థితులలో నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, జూరాల ఓన్ ఆయకట్టు ఏం కావాలి? ఈ పరిజ్ఞానం లేకుండా జూరాల దగ్గర పెట్టేదుండె అని ఎందుకు ఇంత దుర్మార్గంగా మాట్లాడతారు. ఒక బాధ్యత కలిగిన పార్టీ ఈ విధంగా మాట్లాడవచ్చునా అని అడుగుతున్నాను. నీటి లభ్యత లేని దగ్గర రోజుకు 2 టిఎంసిల నీటిని తీసుకోమని ఎవరైనా చెబుతారా? మొన్ననే 300 బుక్కులు ప్రింటు చేయించి సభ్యులందరికీ పంపిణీ చేసిన పుస్తకాలలో అన్ని విషయాలు, అఫీషియల్ కరెస్పాండెన్స్‌తో సహా ఉన్నాయి. తమ్మిడిహట్టి దగ్గర 44 టిఎంసిల కంటే ఎక్కువ నీటి లభ్యత లేదని సిడబ్ల్యూసి రిజెక్ట్ చేసిన తరువాత మేం ఆల్టర్‌నేట్ ప్రాజెక్టును సర్చ్ చేసి చెబితే 284 టిఎంసీలు మేడిగడ్డ దగ్గగ లభ్యత ఉన్నదని సిడబ్ల్యూసి నిర్ధారించిన తరువాత అక్కడ మేం ప్రాజెక్టు కడితే దానిని అడ్డగోలుగా రీడిజైన్ చేశామని మాట్లాడితే ఎవరు భరిస్తారండీ? ఈ ప్రతిపక్షాలకు ఏ అంశం ఎత్తుకోవాలనేది కూడా తెలియడం లేదు. ప్రాజెక్టు బ్రహ్మాండంగా సఫలీకృతమై ప్రజలకు ఫలితమిచ్చే పరిస్థితులు ఉన్న సందర్భంలో కూడా దాని గురించి అడ్డగోలుగా మాట్లాడితే జనం ఏమనుకుంటారనే సోయి లేకుండా మాట్లాడితే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.

రెండవది దేశ చరిత్రకు సంబంధించి నాకు కూడా కొంత జ్ఞానం ఉన్నది. మేం ప్రాజెక్టులకు సంబంధించి అడ్డగోలు డిజైన్లు చేస్తున్నామంటే నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు కూడా అడ్డగోలు డిజైనేనా అని అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

మీ ప్రభుత్వాలు కట్టిన ప్రాజెక్టులు మంచిగా కడితే బాగుండేది. మీ పార్టీనే దుర్మార్గం చేసింది. నిజాం ప్రతిపాదించిన నందికొండను మునగ్గొట్టిందే మీ కాంగ్రెస్ ప్రభుత్వం. మీ ఢిల్లీ నాయకత్వానికి తలొగ్గి మీ మనస్థత్వంతో మీరు చేసినటువంటి పని. నందికొండ ప్రాజెక్టు నుంచి ఒరిజినల్‌గా నీటి వాటా మద్రాసుకు 80 టిఎంసిలు, మన రాష్ట్రానికి 180 టిఎంసిల కేటాయింపులు ఉంటే దానిని నాశనం చేసిందే ఈ కాంగ్రెస్ భక్తులు. ఉన్న తెలంగాణను ఆంధ్రప్రదేశ్‌లో కలిపింది కూడా మీ కాంగ్రెస్ నాయకులే. అయినప్పటికీ చరిత్ర తెలియనట్లుగా మాట్లాడతారు. మీ ప్రభుత్వం ఏ ప్రాజెక్టు మీద అప్పులు తేలేదని అడుగుతున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి అప్పులు తేలేదా, ఎస్సారెస్పీ మీద తేలేదా, అసలు అప్పు చేయకుండా ఒక్క ప్రాజెక్టునైనా నిర్మించారా అని అడుగుతున్నాను. మర్రి చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ.పి డ్రైనేజీ బోర్డుకు, ఆధునీకరణ కోసం కూడా అప్పులు తెచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒక్క ప్రాజెక్టునైనా అప్పు చేయకుండా కట్టారా అని అడుగుతున్నాను. సంబంధిత లిస్టు కావాలంటే తమరి ద్వారా వారికి పంపిస్తాను. వారు చేసిన అప్పు ఇంకా 3వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉన్నది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు అప్పులివ్వడానికి ఇప్పటిమాదిరిగా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ లేవు. బ్యాంకులు లేవు, బ్యాంకుల జాతీయకరణనే జరగలేదు. అప్పట్లో అన్ని ప్రైవేటు బ్యాంకులే ఉండేవి. ప్లానింగ్ కమిషన్ ఆఫ్ ఇండియా అప్రూవల్ ఇస్తే రాష్ట్రానికి అప్పు వచ్చేది. అంటే కేవలం కేంద్ర ప్రభుత్వమే ఇచ్చేది. కాంగ్రెస్ ప్రభుత్వమే చాలా కాలం పరిపాలన సాగించింది కాబట్టి రికార్డులు తీసుకొని వెరిఫై చేసుకోవచ్చు. రాష్ట్రంలో, కేంద్రంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే పరిపాలన చేసింది. ఏ ప్రాజెక్టును అప్పు చేయకుండా కట్టారనేది చెబితే మేం కూడా

సంతోషిస్తాము. ఇవన్నీ వదిలేసి అదంతా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిభ అన్నట్లుగా భావిస్తూ మేం కట్టే ప్రాజెక్టులే అప్పుచేసి కడుతున్నట్లుగా ఇష్టమొచ్చిన పద్ధతులలో ఎస్సారెస్పీ కాలువ నిర్మాణం, నాగార్జునసాగర్ ఆధునీకరణ, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, మైనర్ ఇరిగేషన్ వర్క్స్ ఇంప్రూవ్‌మెంటు వంటి నిర్మాణాలకు సంబంధించిన అప్పు లిస్టు భారీగా ఉన్నది.

(ఈ సందర్భంలో శ్రీ మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

విక్రమార్కగారూ, ఇక్కడ ఒకటే పాయింట్ నేను చెబుతాను. What is the rate of interest? మా ముత్తాత భూమి అమ్మినప్పుడు 3 రూపాయలకు అమ్మాడు. అంతే కాకుండా 1942-43లో 3వేల ఎకరాల మా సొంత భూమి ఎగువ మానేరు ప్రాజెక్టులో మునిగిపోతే నిజాం ప్రభుత్వం మాకిచ్చిన నష్టపరిహారం 1 లక్షా, 70వేలు. ఇప్పుడది ఎన్ని కోట్లకు సమానమవుతుందని అడుగుతున్నాను. ఈ ప్రతిపక్ష సభ్యులు చేస్తున్న వితండ వాదం చూస్తుంటే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. కాంగ్రెస్ ఒక పార్టీ అయితే బయట ఇంకొక పార్టీ ఉన్నది. ఆ పార్టీకి చెందిన సభ్యులు ఈ సభలో ఒక్కరే ఉండగా (శ్రీ రాజాసింగ్ గారి నుద్దేశించి) వారు కూడా పత్తా లేరు. వీరు మాట్లాడే మాటలు వింటే ఆగమాగమై పోవాలి. మొత్తం భారతదేశానికి, మన రాష్ట్రానికి ఏడు చందమామలు, ఆరు నక్షత్రాలు తెచ్చిపెడితే మేం ఇప్పుడు ఖరాబు చేస్తున్నామని ప్రజలు అనుకోవాలన్నది ఈ ప్రతిపక్షాల ఉద్దేశం. అసలు ఈ దేశాన్ని పరిపాలించింది ఎవరు? మొత్తం రాజ్యాంగ రచయితలమే వారని చెప్పుకుంటారు కదా. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిందే వారని చెప్పుకుంటారు. మనతోబాటు స్వాతంత్ర్యం వచ్చిన ఇతర దేశాలు ఎక్కడున్నాయి, మనమెక్కడ ఉన్నామను? కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాలను మునిసిపాలిటీలకంటే ఘోరంగా దిగజార్చారు. ఇప్పుడు దేశంలో ఉన్న దౌర్భాగ్యానికి ఎవరు కారణమని అడుగుతున్నాను. గత ప్రభుత్వాలు చేసిన అప్పులను మేం సర్దలేక చచ్చిపోతున్నాము. ఈ భారతదేశాన్ని 54 సంవత్సరాలు, రాష్ట్రంలో 51 సంవత్సరాలు కాంగ్రెస్ నాయకులు పరిపాలించగా 11 సంవత్సరాలు కేంద్రంలో NDA పేరుమీద భారతీయ జనతా పార్టీ పరిపాలించింది. కేవలం ఆరు సంవత్సరాలు మాత్రం మొరార్జీదేశాయ్, చరణ్‌సింగ్, వి.పి. సింగ్, ఐ.కె. గుజరాల్, దేవేగౌడ, చంద్రశేఖర్‌లు అధికారంలో ఉంటే కాంగ్రెస్ నాయకులు వారిని బ్రతుకనివ్వలేదు.

(ఈ సందర్భంలో శ్రీ మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

రాష్ట్రానికి అప్పులు ఎందుకు తెచ్చామనేది చెప్పే బాధ్యత ముఖ్యమంత్రిగా నా మీద ఉంటుంది. మేం చేసిన అప్పులు, గత ప్రభుత్వాలు చేసిన అప్పులు అన్నీ చెప్పాలి. నేను చెప్పే సబ్జెక్టు ప్రజల్లోకి వెళ్లొద్దా? కాంగ్రెస్ పార్టీ చరిత్ర ప్రజలకు తెలియొద్దా? ఈ రేట్ ఆఫ్ ఇంట్రస్ట్ తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ అవలంబించిన దుష్ట, దుర్మార్గ, అసమర్థ విధానాల వల్ల రాష్ట్రాలన్నీ చతికిల పడ్డాయి. దేశ ఆర్థిక వ్యవస్థ చతికిల పడింది. ఈ కాంగ్రెస్ నాయకులు దేశాన్ని ఉద్ధరించారా? కాంగ్రెస్ అధికారంలో లేకపోతే బీజేపీ అధికారంలోకి వచ్చింది. బీజేపీ అధికారంలో లేకపోతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వ హయాంలో పథకాల పేర్లు మారాయి తప్ప ప్రజల తలరాతలు మారలేదనేది వాస్తవం. ఇందిరాగాంధీ గారు గరీబీ హఠావో అంటే ఇప్పుడు నరేంద్రమోదీ గారు బేటీ పడావో, బేటీ బచావో అంటున్నారు. ఈ బచావో, పడావో హఠావో ఆనాటి నుంచి ఈనాటివరకు కొనసాగుతూ వస్తున్నాయి. ఈ దేశం ఇదే విధంగా ఉండాలా, ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యమా? ఇప్పుడు దేశంలో నెలకొన్న ఆర్థికస్థితికి, రైతుల దుస్థితికి, పేదల దుస్థితికి, దేశంలో ఉన్న పేదరికానికి ఎవరి విధానాలు, పద్ధతులు కారణమని అడుగుతున్నాను. మన పక్కన ఉన్న చైనా అభివృద్ధిలో ఏ స్థాయిలో ఉన్నది, మనమెక్కడ ఉన్నాము. జపాన్ దేశంలోని యూరోషిమా, నాగసాఖి మన కండ్ల ముందే దెబ్బతిన్న తరువాత ఇప్పుడు అభివృద్ధిలో ఎక్కడ ఉన్నది, మనమెక్కడ ఉన్నాము. 51 సంవత్సరాలు ఈ కాంగ్రెస్ నాయకులే రాష్ట్రాన్ని పరిపాలించగా తెలుగుదేశం పార్టీ 16 సంవత్సరాలు పరిపాలించింది.

(ఈ సందర్భంలో శ్రీ మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

నేను ఉన్నందుకే కదా జెండా ఎగరేశాను. నేను ఉన్నాను కాబట్టే తిరుగుబాటు చేశాను. నేను లేకపోతే ఇది కూడా లేకపోవును. ఈ ప్రతిపక్షాల తప్పుల గురించి చెప్పేవాళ్లు కూడా ఉండేవారు కాదు. ఇంకా మీ దుకాణమే నడిచేది. నేను లేకపోతే వీరిని ఎవరు నిలదీసేవారు? మా గురించి ఈ కాంగ్రెస్ నాయకులు మాట్లాడటానికి అర్హత లేదు. అనేక పర్యాయాలు మేము చిత్తు కాగితంలా మా పదవులను వదిలిపెట్టి కొట్లాడాము.

ఇదే సభలో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిగారు తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను అన్న సందర్భంలో భట్టిగారు డెప్యూటీ ఛైర్మన్‌గా వర్ధిల్లారు, శ్రీధర్‌బాబు గారు ఆనాటి కేబినెట్‌లో మంత్రిగా వర్ధిల్లలేదా అని అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు షేం, షేం అని అనసాగారు)

12.20 మ. అధ్యక్షా నీళ్లు మాట్లాడతారా అండి మామీద. వీరా మామీద మాట్లాడేది. వాస్తవాలు చెబుతుంటే వినాలి. నా ఛాంబర్‌లో కూర్చొని వింటున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– ఎస్సీ సబ్‌ప్లాన్ తెచ్చిందే నేను. డెప్యూటీ స్పీకర్‌గా నేను ఆ ఛెయిర్‌లో కూర్చున్నాను. అవును, నేను అదే చెబుతున్నాను. డెప్యూటీ స్పీకర్‌గా కూర్చుంది మీరే కదా. Sir, I am not speaking anything unparliamentarily, I am only going by facts.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:– అధ్యక్షా, నేను అప్రాప్రియేషన్ మీదనే మాట్లాడుతున్నాను. అప్రాప్రియేషన్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లీడర్ గారు ఏదైతె సమీక్ష చేశారో దానిని అనుసరించే మాట్లాడుతున్నాను కానీ, నేను వేరేది మాట్లాడడం లేదు. అప్పుల గురించి వారే ప్రస్తావించారు, దాని గురించి చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంటుంది. అసలు అప్పులు తీసుకునే పరిస్థితి ఎందుకు ఉండాలి.

(ఈ సందర్భంలో శ్రీ మల్లు భట్టి విక్రమార్క నుంచి అంతరాయం)

Sir, I am not yielding. అధ్యక్షా, వీరి పరిపాలన పుణ్యామే కదా. ఎవరు మంచిగ ఉన్నారండీ? రైతులలో నిస్పృహ, దళిత, గిరిజనుల బాధపడుతున్నారు. దళితులకు సబ్–ప్లాన్ తెచ్చామని వారే చెప్పారు. ఆ ఖర్మ ఎందుకు వచ్చిందండి? మీ పరిపాలన గొప్పగా జరిగి ఉంటే, దళితులను బాగా కడుపులో పెట్టుకుంటే, దళితులకు సబ్–ప్లాన్ తెచ్చే అవసరం ఏమి వచ్చింది. అప్పటిదాకా నిర్లక్ష్యం చేసి, పరోక్షంగా వారి తప్పును వారే ఒప్పుకుంటున్నారు. మైనారిటీలను గోల్‌మాల్ చేశారు తప్ప, వారికి ఏమీ జరగలేదు. ఈరోజు మైనారిటీలంతా బాధల్లో ఉన్నారు, మాకేమి జరగలేదని బిసిలలో నిరాశా. మొత్తం జనాభాలో బీసీలది సగం జనాభా ఉంటుంది. ఇవ్వాల్టి వరకు వీరు ఘనత వహించిన పరిపాలనలో, ఇటు వీళ్లు కావచ్చు, అటు బిజెపి వారు కావచ్చు ఏమీ చేయలేదు. బీసీల కొరకు కొట్లాడే ఆర్. కృష్ణయ్య అలాగే ఇతర కొంతమందితో డెలిగేషన్‌ని ఢిల్లీకి తీసుకొనిపోయి కేంద్రంలో బీసీలకు ఒక మంత్రివర్గం పెట్టండయ్యా అని శ్రీ మన్మోహన్ సింగ్‌తో ప్రార్థించాను. వారు పెట్టరు. అవును, ఆ రిప్రజెంటేషన్ ఇప్పటికీ కూడా నా దగ్గర ఉంది. ఇదే నరేంద్ర మోడీ గారికి ఇచ్చాం, లేదు పెట్టరు. కాంగ్రెస్ ప్రధానమంత్రి గారికి ఇచ్చాం, పెట్టలేదు. కానీ, బిసిల కొరకు వీరు బాగా ప్రేమ ఒలకబోస్తారు. ఎందుకు పెట్టలేదండీ. బిసిలు కనబడరా వారికి, ఎలక్షన్ల కోసమే కావాలా బిసిలు వారికి. పెట్టం, కాని ఒట్టిగానే మాటలు మాట్లాడుతాం, అసెంబ్లీలో మాట్లాడుతాం, బయట మాట్లాడుతాం, ఉపాన్యాసాలు ఇచ్చి మైకుల్ని బద్దలు కొట్టేస్తాం. ఇది చరిత్రండీ, బిసిలకు ఒక శాఖను ఏర్పాటు చేస్తే మిమ్మల్ని ఎవరైనా ఆపారా? బీసీల కొరకు మంత్రిత్వ శాఖ ఎందుకు పెట్టలేదు. కేంద్రంలో పెడితే మిమ్మల్ని ఎవరైనా ఆపారా? పెట్టరు. కాంగ్రెస్ వారు పెట్టలే, బిజెపి వారు పెట్టలేదు.

అధ్యక్షా, దశాబ్దాలు గడిచిపోయినా మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోక్షం రాదు. రేపే వచ్చే, ఎల్లుండే వచ్చే అంటారు గానీ రాదు. వాళ్లూ అసంతృప్తి. కార్మిక వర్గాలు, వాళ్ల అసంతృప్తి. ఈరోజు మళ్లీ ఆర్థిక మాంద్యం. ఎవరిమీద అనాలండి ఇవన్నీ. ఎవరి పాలసీలు ఇవన్నీ? ఈ పాలసీలను మేం తెచ్చామా? ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి అని అడ్డగోలు మాటలు మాట్లాడుతారు. 51ఏండ్లు పరిపాలన చేసిన పార్టీ ఇంటికో ఉద్యోగం ఇచ్చాకా, ఇచ్చే అవకాశం మాకు ఎక్కడిదండి. మీరు కదలకనే పోదురు, మీ పీఠమే కదలకపోవు. ఇయ్యగలిగే పరిస్థితి ఉంటే మీరు ఎందుకు ఇవ్వలేదు. అర్ధ శతాబ్దం మీకు సరిపోలేదా అని అడుగుతున్నాను. ఇంత బాధ్యతా రాహిత్యంగా వారు ఎట్ల మాట్లాడుతారు సార్. ఈ పూటకు, ఈ గంటకు, ఈ నిమిషానికి రాజకీయ పబ్బం గడవాలి. టిఆర్ఎస్ మీద వీళ్లు అసంతృప్తి అవుతారేమో, వాళ్లు అసంతృప్తి అవుతారేమో అని చూస్తుంటారు. అయితే, దబ్బున అందులో మాకేమైనా అవకాశం దొరుకుతదేమో? ఇదేనా ఒక విజన్ ఉండేటువంటి పార్టీ. ఒక జాతీయ పార్టీ మాట్లాడాల్సిన పద్ధతి ఇదేనా సార్. సారీ, బాధ కలుగుతుంది.

అధ్యక్షా, ఇదే కాంగ్రెస్ పార్టీ మొత్తం రాష్ట్రాలకున్న అధికారాలు హరించివేశారు. వీళ్లే ఒకటి Concurrent List అని పెట్టారు. Concurrent List is nothing but Central List. It has become

a joke. రాష్ట్రాలకు అనేకమైన అంశాలు ఉండేవి. విద్య, అడవులు, వన్యప్రాణి సంరక్షణ, న్యాయ పరిపాలన, తూనికలు-కొలతలు ఉండేవి. ఇలాంటి అంశాలన్నీ 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసి పూర్తిగా సెంట్రల్ లిస్ట్‌లో పెట్టేశారు. ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కబళించినారు. ఇది నిజం కాదా? 42వ రాజ్యాంగ సవరణ తీసుకురాలేదా? ప్రజలు చరిత్రను బయటకు తీసి చదవరా? వీరికన్నా ఎక్కువగా ఇప్పుడు బిజెపి ప్రభుత్వం చేస్తుంది. ఈ రెండు పార్టీలు దొందూ, దొందే. ఎవరేమి తక్కువ కాదు. Centralization, డెమోక్రసీలో బాధ కలిగేదేమంటే, రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇచ్చి, పరిగెత్తే రాష్ట్రాలను ఇంకా ఎక్కువ పరిగెత్తించి, వాళ్ళు సృష్టించే సంపద దేశ సౌభాగ్యానికి వాడి ముందుకు పోవాలి. అట్లా చేయకుండా, రాష్ట్రాల అధికారాలను హరించి, రాష్ట్రాల యొక్క సబ్జెక్ట్‌లన్నీ సెంట్రలైజ్ చేసి, తీసుకుపోయి కేంద్రం వద్ద పెట్టుకొని దారుణంగా చేశారు గతంలో వీరు. అందువల్లనే ఈరోజు దేశం చాలా ఇబ్బందులు పడుతుంది.

ఈ దేశం చాలా డైవర్సిటీ ఉన్నటువంటిది. పంటలు పండే విషయంలో గానీ, ఆరోగ్యాల విషయంలో గానీ, అనేక ఇతర విషయాల్లో గానీ, advantage and disadvantage విషయంలో గానీ డైవర్సిటీ ఉన్నటువంటి దేశం. కొన్ని రాష్ట్రాలు సముద్ర తీరాల్లో ఉండేటువంటివి. కొన్ని land locked states ఉంటాయి. కొన్ని కొండలు, పర్వతాలు ఉండేటువంటి రాష్ట్రాలుంటాయి. మన దేశంలోనే ఉత్తర భారతానికి పోతే ఒక వాతావరణం ఉంటుంది. మధ్య భారతానికి వస్తే ఒక వాతావరణం ఉంటుంది. దక్షిణ భారతానికి పోతే ఇంకో వాతావరణం ఉంటుంది. పంటలు వేరే పండుతాయి. కొన్ని cold weather ఉంటాయి, కొన్ని tropical weather ఉంటాయి. ఇలా రక, రకాలుగా ఉంటాయి. కాబట్టి, ఆయా రాష్ట్రాల యొక్క అవసరాలు, పద్ధతులు, బ్రతుకుదెరువులు వేరువేరుగా ఉంటాయి. మొత్తం ఒకటే కానూన్ పెట్టాం, పో, సావుపో అంటే ఎలా అధ్యక్షా? 73 సంవత్సరాలు గడిచినా ఈరోజుకు కూడా దానిమీద సమీక్ష లేదు. అడిగేవాడు లేడు, మాట్లాడేవాడు లేడు, మాట్లాడిన వాడిని పెద్ద గందరగోళం చేయడం. బెదిరింపులకు గురి చేయడం, అవసరమైన చోట ఇద్దరు కుమ్మక్కు కావడం. ఈ దేశంలో ఈమధ్య ఇవన్నీ చేస్తున్నారు.

అధ్యక్షా, మేము డిమాండ్ చేశాం. నిర్మొహమాటంగా డిమాండ్ చేశాం. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం, మంచినీరు, మహిళా, శిశు సంక్షేమ అవసారాలన్నీ కూడా కేంద్రం దాని దగ్గర ఉంచుకోవద్దు, ట్రాన్స్‌ఫర్ చేయాలని ఫైనాన్స్ కమీషన్‌కు చెప్పాలి, ఈ నిధులన్నీ రాష్ట్రాలకే ఇవ్వాలి. దానిమీద మాట్లాడరు, కాంగ్రెస్ పార్టీ వాళ్ళు మాట్లాడుతారా అధ్యక్షా. ఇద్దరూ మాట్లడరు, దొందు దొందే కదా. వాళ్ళుపోయి వీళ్లొస్తే మళ్లీ ఇదే కథ. ఇదే పెత్తందారి విధానం.

అధ్యక్షా, ఇంకోటి ఏమిటంటే జిఎస్‌టి మీద జరగని అన్యాయం లేదు. ఒక్క విషయంలోనైనా వారు గొంతెత్తారా అధ్యక్షా? చాలా ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే, జిఎస్‌టి మీద ఒక్క తెలంగాణ ప్రభుత్వమే కొట్లాడింది. కాంగ్రెస్ ముఖ్యులు నామ మాత్రంగా మాట్లాడారు గానీ కొట్లాడలేదు. రైటింగ్‌లో మేము రిప్రజెంటేషన్స్ ఇచ్చి బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కూడా అయ్యా మీరు నోరు తెరవండి ఇవి రాష్ట్రాల హక్కులని చెప్పి భాజాపా ప్రధానమంత్రి ముందే మేము వారికి కాపీలు ఇచ్చాం, మేము భయపడలేదు. మాట్లాడమని చెప్పాం కాని వారు మాట్లాడలేదు. మేము మాట్లాడినందు వలన అనేక విషయాల్లో రాయితీ వచ్చింది. అనేక విషయాల్లో 5 శాతం తగ్గించారు. ప్రాజెక్టులు కట్టేవాళ్ల మీద, రోడ్లమీద, డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ మీద 18శాతం పన్ను వేస్తే, మేం కొట్లాడిన తరువాత దానిని 5శాతానికి తగ్గించడం జరిగింది. అట్లాగే గ్రానైట్ మీద, స్లాబ్ మీద, నాపరాళ్ల మీద కొట్లాడమని అడిగాం. నిన్న గోవాలో జరిగిన సమావేశానికి మన ఆర్థిక శాఖ మంత్రిగారు వెళ్లి నాపరాళ్లమీద, బీడీల మీద, బీడీ ఆకుల మీద టెక్స్‌టైల్స్ మీద తగ్గించమని రిప్రజెంటేషన్ నిన్న కూడా ఇచ్చి వచ్చాం. మేము కొట్లాడాం. వారు మాట్లాడే పద్ధతి ఇది కాదు. ఇంత డైవర్సిటీ ఉన్న ఈ దేశంలో గుత్త పెత్తందారి అధికారం మంచిది కాదు. పక్క దేశాలు చూడండి, నేర్చుకోండి అని చెబితే వినరు.

మేము ఎ, బి, సి, డి లు అమలు చేసుకుంటామంటే రిజర్వేషన్ల మీద అధికారం మాకు ఎందుకివ్వరు అధ్యక్షా? వాళ్లు ఉన్నప్పుడు వారు ఇవ్వలేదు. వీళ్లు ఉన్నప్పుడు వీరు ఇవ్వరు. ఏం కారణం, ఇదేందండీ. సామాజిక న్యాయం మీద పెద్ద, పెద్ద మాటలు మాట్లాడుతారు. ఎస్సీలల్లో ఉద్యమం వచ్చింది. మంచో, చెడో యునానిమస్‌గా అందరు సమర్థించారు. తీసుకొనిపోయి

మేము వర్గీకరణ చేసుకుంటామంటే ఇవ్వరు. వాళ్లు ఇవ్వలే, వీరు ఇవ్వలేదు. అడగలేదా అధ్యక్షా, కాంగ్రెస్‌ను అడగలేదా. మన్మోహన్ సింగ్ గారిని అడగలేదా, ఇవ్వరు. ఈరోజు నరేంద్రమోడీ గారిని అడిగాం. మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరి గారు, మేమంతా పోయి అడిగాం. ఈ హౌజ్‌లో యునానిమస్‌గా రిజల్యూషన్ చేసి పంపాం. దానికీ అతీ, గతీ లేదు. డైలాగులు పెద్దగా మాట్లాడుతారు. ఎందుకివ్వరు అధ్యక్షా, అసలు రిజర్వేషన్లు కేంద్రం దగ్గర ఎందుకు పెట్టుకోవాలి? ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క శాతం ఎక్కువుంది. మా ముస్లీం రిజర్వేషన్‌లు ఏమయ్యాయని ఇప్పుడే మజ్లీస్ సభ్యులు మాట్లాడినారు. రిజర్వేషన్‌లు ఎవరికెంతివ్వాలో రాష్ట్రాలకు వదిలేయండి. ఎందుకు పెట్టుకుంటారండీ, మీ పెత్తనం ఏందీ. కాంగ్రెస్ రాష్ట్రాల నాయకులు దానిమీద మాట్లాడరు. వీళ్లు ఎవరు మాట్లాడరు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందనుకో ఇక వాళ్లు చెప్పిందే వేదం. Shut అంటే shut, sit అంటే sit, stand అంటే stand. బిజెపి ప్రభుత్వం ఉన్నా అంతే, మాట్లాడరు. వాళ్ల ముఖ్యమంత్రులు మేము మాట్లాడలేము కదా అండీ అంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా అంతే, సేమ్. ఏమి తేడా ఉండదు. ఢిల్లీలో వాన పడితే హైదరాబాద్‌లో గొడుగు పట్టుకోవాలి. అట్లుంటుంది కథ, అటువంటి ఉదంతాలు చాలా ఉన్నాయి. చెప్పాలంటే బోలెడన్నీ ఉన్నాయి.

అధ్యక్షా, మాట్లాడితే Parliament, Un-parliament అంటారు గానీ, ఈరోజు ప్రాంతీయ పార్టీలే ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడుతున్నాయి. వారు వంద శాతం ఢిల్లీకి లోబడే ఉంటారు. ఢిల్లీ ఆదేశాలను పాటిస్తారు. అధ్యక్షా, వీళ్ల గొంతే, వీళ్ల గొంతు కాదు. అక్కడ ఏమంటే అది మాట్లాడాలి తప్ప, వీళ్లకు స్వాతంత్ర్యం ఎక్కడిది? అధ్యక్షా, ఏ విషయంలో కూడా వీళ్లు మాట్లాడరు. కొట్లాడే వారిని కొట్లాడనివ్వరు. తిమ్మిని బమ్మిని చేసి ఇక్కడ ఏదో ఒకటి మాట్లాడి dramatize చేయాలే తప్ప, మరొకటి లేదు.

అధ్యక్షా, ఇక వీళ్లు కరెంట్ మొత్తం మేమే తెచ్చామని కోతలు కోస్తారు. మేమైతే కోతలు విధిస్తలేము, వీళ్లు విధించారు, ఇది వాస్తవం. కరెంట్ మీ కాలంలో ఎట్ల ఉండే, మా కాలంలో ఎట్ల ఉందనేది ఎవరేమి చేశారో ప్రజలకు ఇప్పుడు తెలుస్తుంది. ప్రతిసారి నేను దానిగురించి చెప్పను. అద్భుతమైన కోతలు వారి పుణ్యమే. మోటార్లు కాలపెట్టారు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలపెట్టారు. అదంతా కూడా వారి పుణ్యమే. కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్‌తో నడుములు వంగి ప్రజలు నాశనమయ్యారు. 75వేల చెరువులన్నీ కాకతీయ రెడ్డిరాజులు తవ్వించి పోతే, వీళ్ల సాక్షిగానే మొత్తం ధ్వంసం అయిపోయాయి.

12.30 మ.

ఆ చెరువులను ధ్వంసం చేసింది వీళ్ల హయాంలోనే. అది వారి ఘనకార్యమే. అడవులన్నీ తరిగిపోయాయి. ఎవరి పుణ్యం అధ్యక్షా? తెలంగాణలో అటవీ సంపద ఎంత ఘనంగా ఉండేది? నర్సాపూర్‌లో అడవి ఎంత బాగుండేది? వీళ్ల కాలంలోనే అది మొత్తం మాయమయింది. మేము హరితహారం కార్యక్రమం చేస్తుంటే వీళ్లు దాన్ని అపహాస్యం చేస్తారు. అక్కడ కూర్చుని నవ్వుతారు. ఈ అడవుల్ని చెడగొట్టింది ఎవరండి? కలప స్మగ్లింగ్ జరిగింది ఎవరి కాలంలో నండి? కలప స్మగ్లర్ల సృష్టికర్తలు ఎవరండీ? మేమా? మీ పుణ్యమే కదా? ఈ దుర్మార్గానికి కారణం మీ యాభై ఏళ్ల పాలనే కదా?

వలసలు అంతకుముందు లేవు. తెలంగాణ ప్రజలు ఊరు విడిచిపోరు. వీళ్ల అద్భుతమైన, గొప్ప పరిపాలనలోనే అనేక జిల్లాల నుండి వలసలు ప్రారంభమైనాయి. పాలమూరు లాంటి జిల్లాలు ఎడారిగా మారాయి. అది వారి ఘనతనే. రైతుల ఆత్మహత్యలు ఎప్పటినుంచి పుట్టినాయండి? వీళ్ల పాలనలో కాదా? అంతకుముందు లేవు. కలో, గంజో, పెరుగన్నం తిని రైతులు బతికారు. వీళ్లు అనుసరించిన దుర్మార్గ విధానాల వల్ల రైతుల ఆత్మహత్యలు మొదలైనాయి. గౌరవంగా బతికిన చేనేత కార్మికుల ఆత్మహత్యలకు పాల్పడింది ఎవరి కాలంలో అధ్యక్షా? టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు మొదలైనాయా? రైతుల ఆత్మహత్యలుగాని, చేనేత కార్మికుల ఆత్మహత్యలుగాని మీ ఘనత వహించిన పరిపాలన పుణ్యమే కదా? ఇప్పుడు చక్కదిద్దలేక మేము చస్తున్నాం. మేము సరిచేస్తుంటే మళ్లీ మామీద విమర్శలు చేస్తారు. మీరు రైతుబంధు ఇవ్వలేదు. రుణ మాఫీ చెయ్యలేదు.

వృత్తి పనుల వారందరూ వృత్తులు కోల్పోయారు. రోడ్లమీద పడ్డారు. ఎవరి కాలంలో అధ్యక్షా? ప్రత్యామ్నాయం ఆలోచించారా? యాభై ఏళ్లపాలనలో ఎప్పుడైనా ఒకరికైనా మేలు చేశారా? ఆల్టర్నేటివ్ పెట్టారా? తూ తూ మంత్రం, తుమ్మకాయ మంత్రం. కార్పోరేషన్లు విచ్చలవిడిగా పెట్టారు. రూపాయి ఇచ్చింది లేదు, ప్రత్యామ్నాయం పెట్టింది లేదు. ఏ వృత్తి పనివాళ్లూ

బాగుపడలేదు. మేము యాదవులకు గొర్రెలు ఇవ్వాలి. అది వారి వృత్తి. మాంసానికి డిమాండ్ చాలా ఉంది. మత్స్యకారులున్నారు. వారికి చేపపిల్లలు ఇవ్వాలని చెరువులో చేపపిల్లలను వదిలితే, అక్కడ కూర్చుని మమ్మల్ని బనాయిస్తున్నారు. ఎప్పుడూ చేపలు, గొర్రెలు, గొర్రెలు, చేపలేనా? అని బనాయిస్తున్నారు. చేపలు పట్టేవాళ్లు గొర్రెలు కాసేవాళ్లు మీ దృష్టిలో ఎలా కనబడుతున్నారు? అన్ని వృత్తులు వీధిన పడింది వీళ్ల కాలంలోనే. అది నిజం కాదా?

కల్తీలు, నకిలీలు ఎప్పుడు మొదలైనాయండి? ఆ పుణ్యం ఎవరిది? మాఫియా ముఠాలు, భూ కబ్జాల ముఠాలు వాటి సృష్టికర్తలు ఎవరు? మేమా? మేము కదా వారిని పట్టుకుంటున్నాము. మీ కలప స్మగ్లర్లను పట్టుకుని, పి.డి. యాక్ట్ క్రింద లోపలేస్తున్నాము. దుర్మార్గులందరినీ అరెస్టులు చేస్తున్నాము. కోర్టుల్లో కొట్లాడుతున్నాం. అంతా మీరే చేశారు. మేం కాదంటున్నాం? మీ కాలంలో బ్రహ్మాండంగా మతకల్లోలాలు, కర్ఫ్యూలు, కాల్పులు మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లాయి. ఇప్పుడు అవేవీ లేక ఆరేళ్లయింది. చీమ చిటుక్కుమనడం లేదు. మీ కళ్లు మండుతున్నాయి. మీకు చాలా బాధగా ఉంటున్నది. ఇవన్నీ వాస్తవాలు కావా? ఫ్యాక్షన్ రాజకీయాలు తెచ్చింది ఎవరు? ఈ ఘనులే కదా? పేకాట క్లబ్బులు, గుడుంబా బట్టీలు అన్నిటికీ సృష్టికర్తలు వీళ్లే. అవన్నీ బాగా వర్థిల్లాయి. ఇవి అన్నీ వాస్తవాలు కావా? మేము వాటిని అరికడుతున్నాము. యస్. వాటిని బంద్ చేశాము.

అధ్యక్షా, దేశంలో ఉన్న దుర్మార్గాలకు బ్రీడింగ్ సెంటరే వీళ్లు. Yes, it is a fact. Sir, I am not talking anything unparliamentary.

(అంతరాయం)

దేశంలో జరిగిన మహిళల అక్రమ రవాణా, డ్రగ్స్ ముఠాలు, డ్రగ్స్ దందాలు ఎక్కడ పుట్టాయి, ఏ గవర్నమెంటులో పుట్టాయి ఇవన్నీ? వాటికి చోటిచ్చింది ఎవరు? మొత్తం సమాజాన్ని కుళ్లబొడిచింది ఎవరు? ఎవరి అసమర్థ పాలన? అవినీతి, కుంభకోణాలు, అక్రమాలు, సకల రుగ్మతలు, వెరసి వీళ్ల నిష్క్రియాపరమైనటువంటి, అసమర్థమైనటువంటి, అవివేకమైనటువంటి అర్థ శతాబ్దం పాలన వల్ల చివరికి ఎక్కడికొచ్చింది? నక్సలిజం పుట్టుకొచ్చింది. ఎవరు మేమా నక్సలిజం సృష్టికర్తలు? ఈ రకంగా వీరి పాలనలోనే కదా నక్సలిజం పుట్టుకొచ్చింది? అనేకమంది అమాయకులు బలైపోయారు. ప్రతి ఒక్కటి వీళ్ల చేతకాని పరిపాలనలో పుట్టుకొచ్చాయి. వీళ్ల చేతగాని పాలన వల్ల రైతులు 24 లక్షల బోర్లు వేశారు. భూగర్భ జలాలు 900 ఫీట్లకు పడిపోయింది ఎవరి పుణ్యం సార్? కళ్లు మూసుకుని కూర్చున్నది ఎవరండి? మేమా? ఉన్న చెరువులు ధ్వంసం చేస్తే, రైతులు బజార్న పడ్డారు. రైతులు 45 వేల కోట్ల అప్పుల పాలైతే అందుకు బాధ్యులు ఎవరు? మేమా? టిఆర్ఎస్ ప్రభుత్వమా? ఎందుకండి ఆక్రోశం? ఈ బోర్లు ఎవరు వేయించారు? ఇదంతా చరిత్ర కాదా?

వాస్తవాలు ఈ విధంగా ఉంటే, మేము అడ్డగోలుగా మాట్లాడతాము, పెద్ద ప్రమాదం వస్తుంది, అది మా వల్లనే వస్తున్నది అంటున్నారు. ఇదేనాండి ప్రచారం? ఒక్క మంచిమాట మా గురించి చెబుతారని ఎదురుచూస్తున్నాను. మొన్న సభలో బ్రతిమాలాను కూడా, అరె ఒక్క పొగడ్తకు కూడా నోచుకోలేదా భాయ్ అని. మేం చెప్పం. మా గురించి చెప్పొచ్చుగాని, మీ గురించి మేము చెప్పకూడదా? ఇది చరిత్ర కాదా? వాస్తవం కాదా? అందుకే సంస్కారవంతంగా సమీక్షిస్తే, అద్భుతంగా చెబితే, ఒప్పుకుంటాం. నేను కూడా అపోజిషన్‌లో ఉండి మాట్లాడాను. కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మీద 80 నిమిషాలు మాట్లాడాను. ఆలపాటి ధర్మారావుగారు స్పీకర్‌గా ఉన్నారు. నలుగురు సభ్యుల సమయాన్ని నాకు కేటాయించారు.

అధ్యక్షా, నేను చెప్పినదానిలో ఏమన్నా తప్పుందా? వీళ్లు యాభై ఏళ్లు పాలించింది నిజం కాదా? ఇప్పుడు నేను చెప్పినవన్నీ జరిగింది వీళ్ల కాలంలో కాదా? ఏమిటిదంతా అధ్యక్షా? తెలంగాణ వచ్చిన తరువాత కూడా వీళ్లు ఆగుతున్నారా? వీళ్ల కుట్రలు ఆగుతున్నాయా? ప్రాజెక్టుల మీద 3 వందల కేసులు వేశారు. కింద మంట పెట్టి, పైన చేయి పెడతారు. ఉద్యోగాలు ఇవ్వాలని ధర్నా చేస్తారు, ఉద్యోగాలను నోటిఫికేషన్ ఇస్తే, వెళ్లి స్టే తెస్తారు. మొత్తం 900 వందల కేసులు వీళ్లే వేశారు. గాంధీభవన్ ముందు ధర్నాలు కూడా చేశారు. ఈ కుట్రలు ఆపుతున్నారా?

ఇదే సభలో జానారెడ్డిగారు మేం తెలంగాణ ఇచ్చి, తప్పు చేశామేమో అని మాట్లాడారు. లోకమంతా కోడై కూసింది. బలరాం నాయక్ అని కేంద్ర మంత్రి ఉండేవారు. ఏయ్, ఎక్కువ, తక్కువ మాట్లాడితే మళ్లా ఆంధ్రాలో కలిపేస్తాం అని. అలాగే జైరాం రమేష్ అని ఒక మాజీ కేంద్ర మంత్రి మాట్లాడుతూ

భవిష్యత్తులో మా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, మళ్లీ ఆంధ్రా,తెలంగాణ కలిసే అవకాశం ఉంటుందని చెప్పారు.

(అంతరాయం)

ఉన్న వాస్తవాలు చెబితే ఇంత బాధ ఎందుకు అధ్యక్షా? నేను చెప్పేది జరిగిన చరిత్రే కదా? వీళ్లు ఇట్లా ఉంటే, వీళ్ల తరువాత వచ్చిన బిజెపి గురించి చెప్పాలంటే పెద్ద గ్రంథమే అవుతుంది. ఎంతని చెప్తాం? మంచిగా మాట్లాడుకుందామంటే మంచిగా మాట్లాడుకుందాం. పాతవి వద్దనుకుంటే కొత్తవి మాట్లాడుకుందాం. కొత్తది కూడా చక్కదనం లేదండీ.

(అంతరాయం)

12.40 మ. అధ్యక్షా, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కూడా సుష్కప్రియ, శూన్య హస్తాలు తప్ప తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమీ లేదు. కేంద్ర ప్రభుత్వం ఐ.టి.ఐ.ఆర్. ప్రాజెక్టుకు డబ్బులు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. దేశంలో ఉన్న ప్రతి జిల్లాల్లోని నవోదయ పాఠశాలల ఏర్పాటు చేయాలని నవోదయ చట్టంలో ఉంది. విద్యాశాఖామంత్రిగారు, నేను అడిగాము. కానీ, ఇవ్వడంలేదు. పునర్విభజన చట్టం ప్రకారం ఏడాదికి రూ.450కోట్లు చొప్పున ఐదేండ్లు వెనుకబడిన జిల్లాలకు ఇవ్వాలి. ఒక సంవత్సరం మాత్రమే ఇచ్చారు.

ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వమని ఒకసారి కాదు, వందసార్లు, నా నియోజకవర్గమైన గజ్వేల్ బహిరంగ సభలో అడిగాము. ప్రధానమంత్రి మోదీగారి సమక్షంలో నమూనాలన్నీ ఇచ్చాము. నీతి ఆయోగ్ సంస్థ వాళ్లు ఏర్పాటు చేసిందే. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ప్రాజెక్టులు మంచిగా నడుస్తున్నాయని చెప్పి రెండింటికీ కలిపి రూ.24వేల కోట్లు ఇవ్వమని అధికారికంగా అడిగాము. కానీ, రూ.24పైసలు కూడా ఇవ్వలేదు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అడిగాము. ఇవ్వలేదు. మాటలు తప్ప చేతలు శూన్యంగా ఉన్నాయి. తియ్యగా, పుల్లగా మాట్లాడడం, చేయని పనులను చేసినట్టుగా భ్రమింపచేయడం, ఏమీ చేయకపోగా తెలంగాణ రాష్ట్రాన్ని అవమానిస్తున్నారు. ఈ విధంగా తెలంగాణ ప్రజలను అవమానించడం సబబు కాదు. తెలంగాణ అంశంలో తల్లి చనిపోయింది, బిడ్డ బ్రతికింది అని ప్రధానమంత్రిగారు అన్న మాటలను బంద్ చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వారిని ఈ శాసనసభనుండి కోరుతున్నాను. తెలంగాణ ఏర్పాటైన రోజును "డార్క్‌డే" అని భారత హోంశాఖ మంత్రి అమిత్‌షాగారు అంటారు. You change your attitude towards Telangana. This is the question of self respect of the people of Telangana. We are not going to tolerate these things. Please withdraw your comments అని వారికి అప్పీల్ చేస్తున్నాను. 60సంవత్సరాలు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. దీనికి ఎవరూ మెహర్‌బాణి చేయలేదు.

మేమే అధికారంలోకి వస్తామని భారతీయ జనతా పార్టీ తీరు ఉండేది. "ఏమీ లేని వాడికి ఏతులెక్కువ" అని తెలంగాణ రాష్ట్రంలో ఒక సామెత ఉంటుంది. కొత్తగా మతం పుచ్చుకున్నవాడికి నామాలెక్కువని మొన్న బడ్జెట్ ప్రసంగ సమయంలో కూడా చెప్పాను. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే, ఏమొస్తుంది? ఆరోగ్యశ్రీ ఆగమౌతుంది. రైతుబంధు పోయి కిసాన్ సమ్మాన్ వస్తుంది. సంవత్సరానికి ఒక ఎకరానికి రూ.10వేలు చొప్పున టి.ఆర్.ఎస్. పార్టీ ప్రభుత్వం ఇస్తుంది. 2 ఎకరాల భూమి ఉన్నవారికి రూ.20,000, 3 ఎకరాల భూమి ఉన్నవారికి రూ.30,000 ఈ విధంగా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని రూ.10వేల చొప్పున వస్తాయి. కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా ఏం వస్తుంది, కేవలం సమ్మాన్ వస్తుంది. కానీ, పైసలు రావు. కిసాన్ సమ్మాన్ ద్వారా రైతుకు ఎన్ని ఎకరాల భూమి ఉన్నా కేవలం రూ.6,000 మాత్రమే వస్తాయి. తెలంగాణ ప్రజానీకానికి ఎకరానికి రూ.10వేలు వచ్చే రైతుబంధు కావాలా, లేక ఎన్ని ఎకరాల భూమి ఉన్నా రూ.6000 వచ్చే కిసాన్ సమ్మాన్ పథకం కావాలా? ఈనాడు కుంట భూమి ఉన్న రైతు చనిపోయినా రూ.5లక్షలు 10రోజుల్లో రైతు ఖాతాలో జమ అవుతున్నాయి.

ఒక్క భారతీయ జనతా పార్టీ పాలిత ప్రాంతంలోనైనా రూ.2016 పింఛను ఉందా? వారు అధికారంలోకి వస్తే, రూ.2016 పింఛను పోయి రూ.600 పింఛను వస్తుంది. సన్నబియ్యం పోయి దొడ్డుబియ్యం వస్తాయి. వీటన్నింటికన్నా ముందు జరుగుతున్న చరిత్ర ఏమంటే, మన పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలోని నాందెడ్ జిల్లానుండి భారతీయ జనతా పార్టీ సభ్యులు మన రాష్ట్రానికి వచ్చి మేము పోటీ చేస్తాము. మాకు పార్టీ టికెట్ ఇవ్వమని అడుగుతున్నారు. నాందేడ్‌లో 40 గ్రామాల సర్పంచ్‌లు కూర్చుని ఏకగ్రీవంగా తీర్మానాన్ని పాస్ చేసి, తెలంగాణ రాష్ట్రంలో రైతులకు, మహిళలకు, ఎంతో కొంత పురుషులకు

అద్భుతమైన పథకాలు ఉన్నాయి. మా భారతీయ జనతా పార్టీ పరిపాలనలో మా రాష్ట్రంలో లేవు. కాబట్టి, మమ్మల్ని తెలంగాణలో కలిపేయండి, మేము కలుస్తామని డిమాండ్ చేస్తున్నారు. మహారాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ పరిపాలన చేస్తున్న నైగాంవ్ నియోజకవర్గం నుండి ఒక్కొక్కటిగా ఐదారు నియోజకవర్గాలకు పాకిపోయింది. 10 నుండి 12 నియోజకవర్గాల్లోని సభ్యులు, వారికి టికెట్ ఇస్తే, టి.ఆర్.ఎస్. పార్టీ తరఫున పోటీ చేస్తామని అంటున్నారు. భారతీయ జనతా పార్టీ పరిపాలన అంత చక్కగా ఉంటే వాళ్లెందుకు వస్తామని అంటున్నారు. భారతీయ జనతా పార్టీ పాలిత ప్రజలు మమ్మల్ని తెలంగాణలో కలపండి అని అడుగుతున్నారు. It is a clear indication that TRS rule is much better than the BJP rule.

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు)

ఒక్క భారతీయ జనతా పార్టీ పాలిత ప్రాంతంలోనైనా రూ.2016 పింఛను, కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్తు, విద్యార్థులకు రూ.20లక్షల ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ఇస్తున్నారా? బి.జె.పి. పార్టీ అధికారంలోకి వస్తే ఇవన్నీ మాయం అవుతాయి. నేను చెప్పిన అంశాలన్నీ కాంగ్రెస్ పార్టీ వారికి కూడా వర్తిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్న పంజాబ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఇస్తున్నారా, ఇవ్వరు. ఇక్కడ మేము ఇస్తుంటే కూడా శాపాలు పెడతాం, ఏదో ప్రమాదం ముంచుకొస్తుందని ప్రజలను ఇబ్బంది పెడతాం, ఇంటికి ఒక ఉద్యోగం అడుగుతాం అని వారు చేసే పనులు ఇవా? మేము వాస్తవాలు చెబుతున్నాము. మీలెక్క మేము అబద్ధాలు చెప్పము. Our stand is very clear. మేము ఉద్యోగాలు అడగద్దు అని అనడంలేదు. ఇంటికి ఒక ఉద్యోగం అడగవద్దని చెబుతున్నాను. ఉద్యోగానికి నిర్వచనం తప్పు చెప్పి, ప్రజలను భ్రమలో పెట్టి, 51 సంవత్సరాల మీ పరిపాలనలో ఇవ్వలేదు. మీరు చెప్పే మాటలను విని, పిచ్చి భ్రమలో పడి, చేసే పనులను వదులుకుని, రోడ్లమీద పడి తిరుగుతున్నారు. కానీ, మేము ఆ రకంగా చెప్పడంలేదు. ప్రభుత్వ ఉద్యోగాలు చాలా రకాలుగా వస్తాయి. భారతదేశంలో ఉండే మొత్తం రాష్ట్రాలు గాని, భారత ప్రభుత్వం గాని ఇచ్చిన ఉద్యోగాలు ఎన్ని, ప్రైవేటు రంగ ఉద్యోగాలు ఎన్ని అనే లెక్కలు ఎవరికి తెలియదు? మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్ని, ప్రైవేటు ఉద్యోగాలు ఎన్ని? వాళ్లకు ఎన్ని చెప్పినా చెవిటివాడి ముందు శంఖం ఊదినట్టే ఉంటుంది. మేము ఏ అంశాన్ని దాచిపెట్టదలచుకోలేదు. అన్ని అంశాల మీద మీరు గత సమావేశంలో మాట్లాడారు. దానిమీదే ప్రజలు తీర్పు ఇచ్చారు. ఈ విధంగా అయితే ఎలా భట్టి, విక్రమార్కగారు? మనం ఇంకా చాలా దూరం పోవాలి. ఇంకా నాలుగు సంవత్సరాలకు పైగా మనం ప్రయాణించాలి. అంత ఓపిక లేకపోతే ఎలా? మావద్ద ఇంకా రెండు మూడు స్కీములు ఉన్నాయి. వాటిని ప్రవేశ పెడితే మీ పార్టీ ఖతమే.

(ట్రెజరీ బెంచీల నుండి హర్షధ్వానాలు)

నేను ఆషామాషీగా చెప్పడంలేదు. వాస్తవాలతో కూడిన అంశాలను చెప్పాను. ఇప్పుడున్న టర్మ్ కాకుండా కనిష్టంగా ఇంకా రెండు టర్మ్‌లు మేమే గెలుస్తాము. ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానం అవసరం లేదు.

(ఊహా ప్రపంచంలో ఉండకండి అని గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు అన్నారు.)

భ్రమపడుతున్నది భట్టి విక్రమార్క గారు. నేను కాదు. 50 సంవత్సరాల పరిపాలన గురించి చెబుతున్నానని ఓర్చుకోవడం లేదు. మొన్న రెవెన్యూ పద్దు మీద మాట్లాడినప్పుడు సాదాబైనామాల అంశం మీద మాట్లాడారు. మీరు సాదాబైనామాల మీద మాట్లాడే అధికారం మీకు ఉందా? 8లక్షల మందికి మేము ఉచితంగా రిజిస్ట్రేషన్ చేశాము. ఆ రికార్డులు కూడా ఉన్నాయి. మీకు ఇమ్మంటే ఇస్తాము. మీరు వెళ్లి ఎంక్వైరీ చేసుకోవచ్చు. మీరు ఘనత వహించిన ప్రభుత్వంలో పైసలు తీసుకుని అతి తక్కువ మందికి చేశారు.

చట్టాలు మార్చవద్దు, అప్పు తీసుకురావద్దు అని చెప్పే వాళ్లు 50 సంవత్సరాలు ఎలా ప్రభుత్వాన్ని నడిపారో అదే విధంగా మేము నడపాలని అంటున్నారు. మేము ఆ విధంగా నడపము. ఎక్కడ చట్టాలను మార్చాలో అక్కడ వంద శాతం మారుస్తాము. ఎవరికీ భయపడం.

12.50 మ. రెవెన్యూలో జరిగే అవకతవకలు ఎవరి పుణ్యం, మేము చేశామా? గతంలో నిజంగా అద్భుతంగా ఆర్ఓఆర్, జమాబంధీ గొప్పగా జరిగి ఉంటే ప్రజలకు కష్టాలు ఎందుకు వస్తాయి? విఆర్వోలను మేము ఉంచుతామని చెప్పామా, తీసివేస్తామని చెప్పామా, పత్రికల్లో ఏదో జరిగిపోయిందని రాస్తుంటారు. ప్రభుత్వమే ఇంకా నిర్ణయానికి రాలేదు. Yes, we

are discussing. కలెక్టర్లను, సెక్రటరీలను, సీనియర్ అధికారులను, సమాజంలో ఉన్న ఇతర పెద్దలతో మాట్లాడుతున్నాము. విఆర్వోలను తొలగించాల్సిన పరిస్థితి వస్తే తొలగిస్తాము. భయపడము. విఆర్వోలు ఎక్కడ నుంచి వచ్చారు, ఆకాశం నుంచి వచ్చారా? పటేల్, పట్వారీలు తొలగిపోవాల్సిన నాడు వాళ్లు తొలగిపోలేదా? ఆ వ్యవస్థ పోయి వీళ్లు వచ్చారు. ఆ వ్యవస్థ ఫ్యూడలిజానికి మార్కుగా ఉంది, దుర్మార్గంగా ఉంది, వాళ్లు ప్రజలను పీడిస్తున్నారు అని ఆ వ్యవస్థను తొలగించిన నాడు చెప్పారు. వీళ్లు అంతకన్న డబుల్, త్రిబుల్ అయితే, అప్పుడు ఏమి చేయాలి? మేము ఒక్కమాటను స్పష్టంగా చెబుతున్నాము. భారతదేశమే ఆశ్చర్యపడబోయే విధంగా అద్భుతమైన రెవెన్యూ చట్టం తెస్తాము. ఇందులో ఎవరికి అనుమానం అవసరం లేదు. జమ లేదు, బంధీ లేదు ఏ రోజుకు ఆ రోజు చేస్తాము. డైనమిక్ సిచ్యువేషన్‌ను తీసుకొస్తాము. వీళ్లు మాట్లాడుతున్న ధరణి వెబ్‌సైట్ ఇప్పటివరకు లాంచ్ కాలేదు. It is under discussion. కొంత మంది దాన్ని మిస్‌ఇంటర్‌ప్రెట్ చేశారు తప్ప ఆ వెబ్‌సైట్ లాంచ్ కాలేదు. ధరణి వెబ్‌సైట్ లాంచ్ అయిన నాడు ల్యాండ్ అమ్మకాలు, కొనుగోలు చేసిన కొన్ని గంటల్లోగానే మ్యూటేషన్, పట్టా పూర్తి అయిపోతుంది. అవకతవకలు చేయడానికి ఆస్కారం ఉండదు. అటువంటి చట్టం తెస్తాము. ఎవరికి ఒక్క రూపాయి లంచం ఇచ్చే పరిస్థితి లేకుండా చట్టం తీసుకొస్తాము.

రైతు పట్టాదారుల పాస్ పుస్తకంలోని కాలమ్స్ తీసివేశారని చెప్పారు. నేనే తీసివేయమని చెప్పాను. As a Chief Minister, I only ordered for removal of "Anubhavadaru Column". అనుభవదారు అనే కాలం ఉండాల్సిన అవసరం లేదు, అది చాలా దుర్మార్గమైనదని చెప్పాను. కౌలుదారులను మేము గుర్తించదలచుకోలేదని నేను కుండబద్దలుకొట్టినట్లు ఇదే సభలో, బయట చెప్పాము. అది మా పాలసీ. కౌలుదారు వ్యవస్థ అనేది రైతుకు మధ్యదారులకు సంబంధించినది. వ్యవసాయంలో కౌలు అనే పదాన్ని వాడుతారు, కౌలు అంటే అద్దె అని అర్థం. ఎంతో కొంత డబ్బును తీసుకొని భూమిని కౌలుకు ఇవ్వడం జరుగుతుంది. నేను ఒక సింపుల్ ప్రశ్నను అడుగుతున్నాను. నేను కూడా కాపు వర్గానికి సంబంధించినవాడిని, నాకు కూడా భూమి ఉన్నది, నేనూ రైతునే. రైతులు అగ్గువకు దొరికారా? బంజారాహిల్స్‌లో ఇచ్చే బంగ్లాకు అనుభవదారుని పేరు ఎందుకు రాయరు? What is preventing them? వరంగల్, కరీంనగర్ టౌన్‌లో, నిజామాబాద్ టౌన్‌లో కొన్ని లక్షల భవనాలు అద్దెకు ఇస్తారు. ఎందుకు అనుభవదారుని పేరు రాయరు? అక్కడ లేనిది ఇక్కడ ఎందుకు రాయాలి, ఏం అవసరం ఉంటుంది. భూసంస్కరణలు అమలు జరగని రోజున మొత్తం భూమి అంతా భూస్వాముల గుప్పెట్లో జమీందార్లు, జాగీరుదారుల గుప్పెట్లో ఉన్న రోజున కౌలుదారి చట్టాన్ని తీసుకొచ్చారు, వాళ్లకు రక్షణ ఉండాలని తీసుకొచ్చారు. భూమి అంతా విభజన అయిపోయింది. బడా భూస్వాములు ఎక్కడున్నారు? అనేకసార్లు మీకు రికార్డులు ఇచ్చాము. ఎన్నిసార్లు చెప్పినా చెవిటి వాడి చెవిలో శంఖం ఊదినట్లు ఉన్నది. 20శాతం అప్పర్ కాస్ట్ ల్యాండ్ వాళ్లు ఉన్నారు. 80శాతం దళిత, గిరిజన, బీసీ వర్గాల చేతుల్లో భూములున్నాయి. లెక్కలు కూడా ఇచ్చాము. ఇంకా ఇస్తాము. ఇవన్నీ రిటారిక్ 1940 మాడల్. పెద్దభూస్వాములకు సహాయం అవుతుందనే రిటారిక్ ఇప్పుడు పని చేయదు ఇప్పుడు ఆ సమాజం కాదు. ఇది మాడ్రన్ ఎరా. మీరు 1940 మాటలు మాట్లాడుతామంటే ఆ మాటలు చెల్లవు. రైతు బంధు పథకాన్ని ఇస్తున్నాము, 80శాతం ప్రజలకు ఉపయోగపడుతుంది. కౌలుదారులకు మేము రైతు బంధు పథకాన్ని ఇవ్వము అది మా పాలసీ. వాస్తవ రైతులకు మేము నష్టం జరగనివ్వము. మా ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం. రైతు ఉండగా అనుభవదారుని పేరు రాయాలంటా, దాని మీద ఆటలాడాలి, కేసులు పెట్టించాలి, రైతు కొంపముంచుకోవాలి. ఉన్న రైతును బ్రతుకనివ్వద్దు, కౌలుదారులను మేము గుర్తించదలచుకోలేదు. అది మా ప్రభుత్వ పాలసీ.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO CONGRESS PARTY)

Please you can ask clarification. Don't disturb now. కౌలుదారులను మేము గుర్తించము. రైతు, కౌలుదారులు ఒకరి నొకరు గుర్తించుకోవాలి, అది వాళ్లిద్దరి మధ్య వ్యవహారం గుర్తించుకోవాలి. రైతు ఎంతకు ఇస్తాడో, కౌలుదారుడు ఎంతకు తీసుకుంటాడో, ఏం పంటలు వేసుకుంటారో ఇవన్నీ వాళ్ల వ్యవహారం వాళ్లే చూసుకుంటారు. ప్రొద్దున లేచినప్పటి నుంచి ఎల్లయ్య భూమి ఏమిటి? సుమారు 30,40లక్షల ఖాతాలు ఉంటాయి. ప్రభుత్వానికి వేరే పని లేదా? ఎల్లయ్య భూమిలో ఎల్లయ్యనే ఉన్నాడా, మల్లయ్య దున్నుతున్నాడా మల్లయ్య పేరు

రాయాలి అంటే ఎలా? అనుభవదారుని కాలం ఎందుకు ఉండాలి? Landlord is landlord. Whether he is present or absent. భూమి ఎవరికైతే ఉందో వారు ఆ భూమిని కూడా చాలా కష్టపడి కాపాడుకుంటారు. రైతులు నోరుకట్టుకొని స్వంత బిడ్డలను కాపాడుకుంటున్నట్లు భూమిని కాపాడుకుంటారు. మీ దుర్మార్గమైన పాలనలో ఏదిపడితే అని రాసి, రైతులను గోల్‌మాల్ చేయడం జరిగింది. ఇప్పుడు ఆ విధంగా జరగనివ్వము. We are for the farmers. మేము రైతుల కోసం ఉన్నాము. కచ్చితంగా రైతులకు ఎట్టి పరిస్థితుల్లో దెబ్బరానివ్వము. వాళ్లను అన్ని విధాలుగా కాపాడుతాము.

జాగీరుదారులు ఉన్నప్పుడు ఉన్న కౌలుదారులు వేరు, అందుకే వాళ్లకు Protected Tenancy Act వచ్చింది. ఇప్పుడు భూమి తీసుకున్న వాళ్లు కిరాయిదారులు, వాళ్లకు పాత కౌలుదారులనే పేరు పెడుతున్నారు. కౌలుదారు మారిపోతాడు. ఇది వితండవాదం. నా భూమే ఉంది, ఈ సంవత్సరం ఒక వ్యక్తికి ఇవ్వవచ్చు, మరొక వ్యక్తి ఎకరానికి రెండు వేల రూపాయలు ఎక్కువగా ఇస్తే నేను మరొక వ్యక్తికి భూమిని ఇస్తాను. కౌలుదారుడికి, భూమి ఓనర్‌కు పర్మినెంట్ రిలేషన్ ఉంటుందా? ఉండదు కదా, నేను స్వయంగా రైతును, నాకు చాలా మంది రైతులు ఇవన్నీ చెప్పిన తర్వాతనే మేము విస్పష్టమైన పాలసీని తీసుకున్నాము. We have made it very clear. కుండ బద్ధలుకొట్టినట్లు మేము చెప్పిన తర్వాతనే ఎన్నికలు జరిగాయి. మీరు ప్రతిపక్షంలో ఉన్నారు, మేము అధికారపక్షంలో ఉన్నాము. అయినా మేము అదే మాట్లాడుతాము అంటే మాట్లాడండి. అనుభవదారుని కాలం ఉండాలని మేము మాట్లాడుతామంటే అంటే మాట్లాడండి. మీరు రైతుల ఆగ్రహానికి గురైతారు. అనవసరంగా ఉన్నది కూడా చెడగొట్టుకుంటారు. నేను చెప్పేది వాస్తవం కాదా, వాస్తవం ఏంటో ప్రజలు తీర్పు చెప్పారు.

భూములు తీసుకుంటున్న సాగునీటి ప్రాజెక్టులకు ఒక్కో చోట ఒక్కో ప్యాకేజీ ఇచ్చారని సభ్యులు రాజగోపాల్ రెడ్డిగారు అన్నారు. నేను ఛాంబర్‌లో కూర్చొని విన్నాను. రంగారెడ్డి జిల్లాలో ఇచ్చిన ధర మహబూబ్‌నగర్ జిల్లాలో ఇస్తారా? కేంద్రంలో ఘనత వహించిన కాంగ్రెస్ ప్రభుత్వమే 2013 ల్యాండ్ అక్విజిషన్ చట్టం తీసుకొచ్చింది. ఎక్కడ రిజిస్ట్రేషన్ ల్యాండ్ వ్యాల్యూ ఎంత ఉన్నదో దానికి త్రీ టైమ్స్ అదనంగా ఇవ్వండని చెప్పారు. దానినే నేను ఫాలో అవుతున్నాము. అది తప్పా, చట్టాన్ని వీళ్లే పాస్ చేస్తారు, అమలు చేస్తే విమర్శిస్తారు.

(కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అది మల్లన్నసాగర్, ఎల్లన్నసాగర్ కాదు, చట్టంలో ఉన్నట్లు రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం ఇస్తారు. తెలంగాణ మొత్తానికి ఒకే ప్యాకేజీ ఉండదు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న భూముల ధరకు, పాలమూరు జిల్లాలో ఉన్న భూముల ధరలకు వ్యత్యాసం ఉంటుంది కదా. మీరు చేసిన చట్టమే చెప్పింది. ఎక్కడ రిజిస్ట్రేషన్ వ్యాల్యు ఉంటుందో దాని ప్రకారం ఇస్తారు. మీరు చట్టాలు చదవకుండా, మీరు చేసిన చట్టాల మీద మీకే అవగాహన లేకుండా, అర్థం చేసుకోకుండా ఈ విధంగా చేస్తున్నారు. భట్టి విక్రమార్కగారు కొన్ని విషయాలను మాట్లాడారు. వాళ్ల మొత్తం ప్రభుత్వ కాలంలో ఏనాడూ వాళ్ల జీవితంలో సఫాయి కర్మచారుల గురించి ఆలోచించలేదు. వాళ్లు కట్టుబానిసల్లాగ పనిచేశారు. వెట్టిచాకిరి చేయించుకున్నారు. ఈ మధ్య రూ.8500లు వాళ్ల జీత భత్యాన్ని పెంచాము. అక్కడ పని చేసే వారికి నియమనిబంధనలు రూపొందించి మానవతా దృక్పథంతో వ్యవహరించి పని చేయమని చెప్పారు. ఆ నిబంధనలు అమలు జరుగుతున్నాయి. కమీషనర్ రూరల్ డెవలప్‌మెంట్ పంచాయతీ శాఖ మంత్రిగారు చూస్తున్నారు. దానిని త్వరలోనే పరిష్కరిస్తాము.

1.00 మ. పంచాయతీలో పనిచేసే ప్రతి వ్యక్తికి కడుపు నిండాలనేదే మా ఉద్దేశం. ఆ విధంగా పనిచేస్తాం. పోలీస్ రిక్రూట్‌మెంట్ గురించి వారు చెప్పారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఏరోజు కూడా 18,000 మంది పోలీసులను ఒకేసారి రిక్రూట్ చేసిన ఘనత లేదు. తెలంగాణ ప్రభుత్వమే చేసింది. రాబోయే మూడు, నాలుగు రోజులలో సుమారు 24వ తేదీ నాడు ఆ వివరాలు ప్రకటిస్తారు. మన దగ్గర పోలీస్ ట్రైనింగ్‌కు స్థలం లేకపోతే నేనే స్వయంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారిని అభ్యర్థించాను. 4,000 మందికి ఇక్కడ స్థలం లేదు, మీ దగ్గర ఉన్న కాలేజీలు వాడుకుంటామంటే, వాడుకోమన్నారు. 14,000 మందికి ఇక్కడ, మిగతా 4,000 మందికి అక్కడ శిక్షణ ఇస్తాం. ఈ 18,000 మందిలో 16,000 మందికి మాత్రమే కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇస్తాం. వీరందరికీ ఈ మూడు, నాలుగు రోజుల్లో ఆర్డర్స్ ఇస్తారు. అందులో వీళ్లందరు కూడా ఉన్నారు. కాబట్టి ఆ విషయంలో ఎవరూ చింతించాల్సిన అవసరం లేదు.

అదేవిధంగా పాలీ హౌసెస్‌కి ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని వారన్నారు. మేము చాలా స్పష్టంగా చెప్పాం. తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు, నాబార్డు నుంచి కొంత రుణం తీసుకుని ప్రత్యేకంగా ఒక సంవత్సరంన్నర, రెండు సంవత్సరాల వరకు దానిని అమలు చేశాం. మైక్రో ఇరిగేషన్, పాలీ హౌసెస్, గ్రీన్ హౌసెస్ ఏదైనా కావచ్చు. ప్రోత్సాహకాలను బట్టి చేశాం. భారతదేశం మొత్తంలో ఏ రాష్ట్రం చేయనటువంటి 75 శాతం సబ్సిడీ కూడా ఇచ్చాం. ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీ ఇచ్చాం. బిసిలకు ఇంకా ఎక్కువ ఇచ్చాం. అంటే మామూలు కులాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అని తేడాలు చూసి ఇచ్చాం. ఒక వెయ్యి ఎకరాల వరకు ఇవ్వాలనుకున్నాం. మళ్లీ ఇప్పుడు సమీక్షిస్తున్నాం.

ఇంకో విషయం అధ్యక్షా. మేము సిగ్గు పడం. వాస్తవాలు దాచిపెట్టం. ఈ సంవత్సరం ఆర్థిక మాంద్యం తీవ్రంగా ఉంది. ఆ ప్రభావం అన్ని రంగాల మీద ఉంటుంది. మొన్న అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ, మైనారిటీ బడ్జెట్ రూ.2,000 కోట్లు ఉంటే, దానిని రూ.1,300 కోట్లకు తగ్గించారు. అందరికి కోత పడింది, మాకు కోత పడింది. ఆమోదించిన రూ.1,300 కోట్లైనా ఇవ్వండి అని వారు అడిగారు. నేను రెండు విషయాలు చెప్పాను. పరిస్థితులు బాగుపడతాయనే ఆశిద్దాం. ఒకవేళ పరిస్థితి మెరుగుపడితే బడ్జెట్‌ను పెంచుకుందాం. మనకు ఆ వెసులుబాటు ఉంటుంది. తగ్గినా కూడా సర్దుకోవాలని చెప్పాం. నేడు మేము ప్రతిపాదించిన బడ్జెట్ రేపు ఉండకపోవచ్చు. We are not sure.

నేను ఇంకో మాట కూడా చెప్పాను. మేము దేవుని కొడుకులం కాదని. ఎందుకంటే, పన్నుల వాటా కేంద్రం నుండి రావాలి. పన్నులు విధించడంలో గాని, తగ్గించడంలో గాని, పెంచడంలో గాని రాష్ట్రాలకు పాత్ర లేదు. వారికి ఇష్టం వచ్చినట్లు నిర్ణయాలు తీసుకుంటారు. ఉన్న పళంగా నిన్న కార్పొరేట్ ట్యాక్స్‌లో 10 శాతం కోత విధించారు. సెంట్రల్ ట్యాక్స్ తగ్గితే, ఆ కోత మన మీద పడుతుంది. మన ఒక్క రాష్ట్రానికే కాదు, 28 రాష్ట్రాలకు అదే బాధ. కేంద్రం నుండి రావలసిన devolutions – our legitimate Constitutional right ఏదైతే ఉందో, దాంట్లో కోత వస్తుంది. కోత వస్తే మేము ఏం చేయాలి? కొన్ని రంగాలకు కేటాయింపులు తగ్గుతాయి. మేము అనవసరంగా లేనివి ఉన్నట్లు, భ్రాంతి కల్పించి, లేని ఆశలు కల్పించి ప్రజలని నిరాశ పర చదలచుకోలేదు. మాకు నిజాయితీ ఉంది కాబట్టి, ఏది ఉందో అది చెబుతాం.

నేను ఇంతకు ముందే చెప్పాను. SDF Rs.10,000 crore, yes, it is for the sake of adjustment. ఇక్కడ ఉన్న భూములకు చాలా డిమాండ్ ఉంది కాబట్టి వాటిని అమ్మితే డబ్బులు వస్తాయని ఆశిస్తున్నాం. డబ్బులు వస్తే అన్ని శాఖలకు తగ్గకుండా తలా కొంత సర్దుబాటు చేస్తాం. ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తాం. ఒకవేళ రాదు, రేపు ప్రజలకు రాలేదని చెబుతాం. వస్తుందని అనుకున్నాం, ఆశించాం, ప్రయత్నం చేశాం. లేదు, పదకొండు వేలు వచ్చింది, ఒక వెయ్యి ఎక్కువ వచ్చిందని చెబుతాం. లేదా, ఎనిమిది వేలు వచ్చింది, రెండు వేలు తక్కువ వచ్చిందని చెబుతాం. మాకేమి భేషజాలు లేవు. కాబట్టి రాబడి మీద ఆధారపడే ప్రగతి కార్యక్రమాలు ఉంటాయి. ఈ ఆర్థికమాంద్యం ఇవ్వాళ దేశం మొత్తాన్ని బాధ పెడుతుంది. మన ఒక్కరిని కాదు.

నేను భట్టి విక్రమార్క గారికి మనవి చేస్తున్నాను. ఈరోజు కేంద్రంలో మీ ప్రభుత్వం అధికారంలో లేదు. అటువంటప్పుడు మీరెందుకండీ, బెంబేలెత్తుతున్నారు? ఈ విషయంలో మీరు కూడా మాతో గొంతు కలపండి. రేపు రాముడు ఎవరో, రాకాసి ఎవరో ఎవరికి తెలుసు? అనవసరంగా ఎందుకు విమర్శలు చేస్తున్నారు? ఏ విషయంలో ఎవరిని నిందించాలో, వాళ్లని నిందించాలి. అందుకే మిమ్మల్ని చూస్తే జాలి వేస్తుందని అన్నాను. దేశ వ్యాప్తంగా ఉన్న ఆర్థిక మాంద్యానికి కూడా టిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమా? అడ్డగోలుగా ప్రతిదీ మామీద తోస్తామంటే కుదరదు.

అధ్యక్షా, సబ్‌ప్లాన్ డైవర్షన్ వఌ్ళీ మొదలు పెట్టామంటున్నారు. అది పూర్తిగా అసత్యం. I am more concerned. వారి దగ్గర వివరాలు ఉన్నాయని చెప్పారు. నేరుగా నాకే పంపించండి. నేనే ఎగ్జామిన్ చేయిస్తాను. If there is anything like that, I will take severe action. I am promising in the open House. అటువంటిది జరగదు. మా దగ్గర లెక్కలున్నాయి. If there is any finding by Mr. Vikramarka please send it to me, we will take serious action. వారు ఏవో కొన్ని చిన్న చిన్న విషయాలు చెప్పారు. అవన్నీ ఇచ్చేస్తారాండీ? పాడి రైతులకు రూ.4/– ప్రోత్సాహకాలు మేమే ఇచ్చాం, వారు ఎప్పుడూ ఇవ్వలేదు. విజయ డైరీ వారి చరిత్రలోనే పోయింది. దానిని మళ్లీ మేము రివైవ్ చేయడానికి ప్రయత్నాలు

చేస్తున్నాం. లక్షలాది పాడి గేదెలు కొనిస్తున్నాం. ప్రోత్సాహకాలు మేము ఇస్తున్నాం. మీరెప్పుడు ఇవ్వలేదు. చిన్న చిన్న విషయాలు మాట్లాడితే, పనికి వచ్చేది కాదు.

గౌరవసభ్యులకు నేనొక విషయం చెప్పాలి. నేడు కేంద్రంలో కొంత విచిత్రమైన ప్రభుత్వం ఉంది. ఎప్పుడూ ఇటువంటి విచిత్రమైన ప్రభుత్వాన్ని చూడలేదు. సెంట్రల్ డెవల్యూషన్ నిధులు కచ్చితంగా మొదటి తారీఖున ఆర్‌బిఐ ద్వారా మన ఖాతాలో వేస్తారు. సాధారణంగా ప్రభుత్వాలు వ్యవహారం నడిపే పద్ధతిలో ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు చెల్లిస్తుంటాం. ఈ చెల్లింపులు ఒకటి నుండి మూడు, నాలుగు తారీఖుల లోపు జరుగుతుంటాయి. స్వర్గీయ అరుణ్‌జైట్లీ గారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేంద్రం నుండి మనకు ఒక లెటర్ వచ్చింది. అందులో ఏమున్నదంటే, మాకు మొత్తం దేశవ్యాప్తంగా పన్నులు వసూలై వచ్చేసరికి 15వ తారీఖు అవుతుంది. మీకు ఒకటవ తారీఖున మేము చెల్లిస్తే, ఆ ఇరవై రోజుల వ్యవధికి వడ్డీ మా మీద పడుతున్నది. కాబట్టి మేము ఆ విధంగా ఇవ్వం. మాకు నిధులు వచ్చినప్పుడే మేము రాష్ట్రాలకు విడుదల చేస్తామని చెప్పారు. ఆ సమయానికి నేను ఢిల్లీలోనే ఉన్నాను.

పంజాబ్ సిఎం అమరేందర్ సింగ్ గారిని విలేకర్లు ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదా అని అడిగారు. ఆయన అవును ఇవ్వలేదని చెప్పారు. ఎందుకు ఇవ్వలేదని వాళ్లు అడిగితే, కేంద్రం డెవల్యూషన్ ఫండ్స్ ఇవ్వని కారణంగా జీతాలు ఇవ్వలేదని ఆయన బదులు చెప్పారు. ఆ విధంగా మేము చెప్పలేదు. ఆర్థిక శాఖ కార్యదర్శితో చర్చించి, ఉన్నదానిలో సర్దుబాటు చేసుకుని, ఉద్యోగులకు జీతాలు చెల్లించాం. ఈ విధంగా ప్రభుత్వంలో కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు ఉంటాయి. ప్రభుత్వం పాలసీ ప్రకటించి, మొత్తమే అమలు చేయకపోతే, విమర్శిస్తే అందంగా ఉంటుంది. నాలుగు రోజులు వెనకో, ముందో జరిగే సర్దుబాట్లను పట్టుకొని, దానిలో ఏమైనా తప్పులు దొర్లుతాయనుకుంటే, కష్టమైపోతుంది. ఇప్పటికైనా ఈ పద్ధతి మానుకుంటే మంచిది. ఈ నాలుగు రూపాయల కమీషన్ వంటి విషయాలు పనికి వచ్చేవి కావు. అవన్నీ ఆటోమేటిగ్గా ఇస్తాం. విద్యార్థులకు మెస్ ఛార్జీలు మీ కాలంలో డిమాండ్ లేకుండా పెంచిన సందర్భమే లేదు. ఎవరూ అడగకుండానే పెంచిన చరిత్ర మాకు ఉన్నది. ఆ విషయం విద్యార్థులకు, ప్రజలకు తెలుసు. అందులో ఎటువంటి అనుమానాలు అవసరం లేదు. ఉన్న విషయాలన్నీ చెప్పాను.

నేను ఒకటే మాట చెప్పదలచుకున్నాను. ఇప్పుడు కొన్ని కొత్త చట్టాలు తీసుకువచ్చాం. ఇంకా తీసుకువస్తాం. అందులో పంచాయతీరాజ్ చట్టం ఒకటి. ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నాం. సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ పెట్టాం. ఆ చెక్ పవర్ అలాగే ఉంటుంది. ఇందులో ఎవరి ప్రమేయం అవసరం లేదు. ఇప్పుడు ఏ ముఖ్యమంత్రికి గాని, ఏ మంత్రికి గాని, ఎంఎల్‌ఏకు గాని, ఎంపికి గాని, ప్రధాన మంత్రికి గాని, భారత రాష్ట్రపతికి గాని ఎవరికీ చెక్ పవర్ లేదు.

1.10 మ. ఒక్క సర్పంచ్‌కే ఇచ్చారు. దానివల్ల కొన్ని అనుభవాలు వచ్చాయి. ఉప సర్పంచ్‌లను, సభ్యులను కూడా మీతో కలిపి తీసుకెళ్లండి, గ్రామంలో స్టాడింగ్ కమిటీలు వేయమని చెప్పాము. విస్తృత స్థాయి ప్రజా భాగస్వామ్యంతో వార్షిక, పంచవర్ష ప్రణాళిక తయారు చేయండి, తదనుగుణంగా డబ్బులు ఖర్చు పెట్టమని చెప్పాము. ఒక ఊరి డబ్బులు ఇంకోక ఊరిలో ఖర్చుపెట్టమని చెప్పలేదు కదా. అదే ఊరిలో సర్పంచ్‌లాగే ఉప సర్పంచ్ కూడా ఎన్నుకోబడ్డారు కాబట్టి, కొంచం చెక్స్ మరియు బ్యాలెన్స్ ఉంటాయి. ప్రజలకు మంచి జరగాలని చెప్పాము తప్పా, వేరే ఉద్దేశం ఏమి లేదు. మా పార్టీ సర్పంచులే 90శాతం ఉన్నారు. నా దగ్గరికి వచ్చే సర్పంచులను నేను చెప్పాను మీరు పని చేస్తూండండి దాని ద్వారా సత్ఫలితాలు ఉంటాయా? దుష్ఫలితాలు ఉంటాయా? చూద్దామని చెప్పాను. ఉన్న అధికారం పోయినప్పుడు ఏవరైనా సాధారాణంగా కొద్దిపాటి అసంతృప్తికి లోనవుతారు, అది సహజం. ప్రజల సహకారంతో గ్రామాలు బాగుపడాలని చెప్పాము. 30 రోజుల గ్రామ ప్రణాళిక పెట్టాము. బ్రహ్మాండంగా విజయవంతంగా నడుస్తోంది. ఈ రోజుతో శాసన సభా సమావేశాలు ముగుస్తాయి కాబట్టి, గౌరవ శాసన సభ్యులను, ఎమ్మెల్సీలందురు తమతమ నియోజకవర్గాల్లో 30 రోజుల గ్రామ ప్రణాళికలో పాల్గొనాలని చెబుతున్నాను. గౌరవ శాసన సభ్యులు భట్టి విక్రమార్క గారిని ప్రతి పక్ష సభ్యులను కూడా పాల్గొనాలని కోరుతున్నాను. లేకపోతే మీరు మిగిలిపోతారు. పనులు ముందుగు సాగుతాయి.

కొత్త మున్సిపల్ చట్టం నిన్ననే అప్రూవ్ అయ్యింది. కొత్త పంచాయతీరాజ్ చట్టం తెచ్చాము. వాటిని చాలా కఠినంగా

అమలు చేస్తామని చెబుతున్నాము. ఒక క్రమ పద్ధతిలో ప్రణాళిక బద్ధంగా గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాలి. ఇష్టం వచ్చినట్లు పనులు జరగడానికి వీల్లేదు. దాని కోసం కలెక్టర్లకు విశేషమైన అధికారాలు ఇచ్చాము. అధికారాలు ఇచ్చేటప్పుడు మాకు ఉన్న అధికారాలనుకూడా తొలగించుకున్నాము. గతంలో సర్పంచ్‌ను తొలగిస్తే స్టే ఇచ్చే అధికారం మంత్రిగారికి ఉండేది. ఆ అధికారాన్ని తొలగించుకున్నాము. మా మీద మేమే ఆంక్షలు కూడా పెట్టుకున్నాము. ఒక్క సర్పంచ్ చెక్‌పవర్‌ను మాత్రమే తొలగించలేదు.

గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాన్ని వనరుల కోసం దేబురించే పరిస్థితుల్లో గ్రామ పంచాయతీలు, మున్సిపాలటీలకు ఉండేది. కాని కొత్త చట్టం ప్రకారం ప్రభుత్వ ల్యాప్స్ చేయడానికి వీలులేదు. సబ్‌ప్లాన్‌లో ఉన్న విధంగానే ఇవ్వాలని, నూతన పంచాయతీరాజ్, నూతన మున్సిపల్ చట్టంలో స్పష్టంగా పేర్కొనబడింది. ప్రభుపత్వ ఖచ్చితంగా చెప్పబడిన విధంగా నిధులు విడుదల చేయాలి. సెంట్రల్ ఫైనాన్స్ కమీషన్ ఇచ్చినంత మొత్తంలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వాలి. ఈ సంవత్సరంతో 14వ ప్రణాళికా సంఘం కాలం ముగుస్తోంది. వచ్చే సంవత్సరం నుంచి 15వ ప్రణాళిక సంఘం వారు వస్తారు. కాబట్టి, 15వ ప్రణాళిక సంఘం వారు ఎంత ప్రకటిస్తారో అంత మొత్తంగా ప్రకటించి, ప్రతి సంవత్సరం విడతల వారిగా విడుదల చేయాలి. కేంద్ర ప్రభుత్వం కూడా దానిని రెండు విడతలుగా విడుదల చేస్తారు. భారం మా మీద తీసుకొని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ఇవాల్సిన వాటా ప్రతి నెలా ఇస్తామని చెప్పాము. ఇచ్చితీరుతాం. ఎంత మొత్తంలో అంటే అంతే మొత్తంలో ఇవ్వాలి, దాని నుంచి ప్రభుత్వం తప్పించుకోవడానికి వీలులేదు. డబ్బులు ల్యాప్స్ కావడానికి వీలులేదు. ఇవ్వకపోతే వచ్చే సంవత్సరం కలిపి ఇవ్వాలని చెప్పాము. ఇంత మంచి చట్టం చరిత్రలో ఎప్పుడు రాలేదు. అందువల్ల గ్రామాలు బాగుపడాలంటే ఒట్టిగా మాటలు చెబితే బాగుపడవు. క్లుప్తంగా చెప్పాలంటే ఐదువందల జనాభా ఉండే గ్రామానికి కూడా తక్కువలో తక్కువ ఎనిమిది లక్షల రూపాయాలు డబ్బులు వస్తాయి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలు సొంత ఆదాయం కాకుండా అదనంగా వస్తాయి. కాబట్టి ఆ విధంగా చేస్తాము.

నేను ఒక్కటే మాట మనవి చేస్తున్నాను మేము ఈ పార్టీని ప్రారంభించిన నాడు, ఉద్యమాన్ని ప్రారంభించిన నాడు పిడికెడు మందితో మొదలు పెట్టాము. ఒక serious commitment తీసుకున్నాం. Yes, ఖచ్చితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలి, ఈ రాష్ట్రం అన్ని రకాలుగా బాగు పడాలి అనే ఒక స్పష్టమైన లక్ష్యంతో, దీర్ఘకాలిక లక్ష్యాలు పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి అన్ని రకాలుగా మేలు జరగాలని మేము ప్రయత్నం ప్రారంభించాము. అపహాస్యం చేశారు. అవహేళన చేశారు. ఏ పార్టీకి చెందినవారైన ఆనాడు ఉన్న నాయకులు సమైఖ్యవాదుల సంకలో చేరి మా మీద ఎకసక్కాలు పలికారు. మేము రాజీనామాలు చేస్తుంటే కనీసం సానుభూతి లేకుండా, ఇదే పార్టీవారు మా మీద పోటికి వచ్చారు. సమైఖ్యవాదులు ఇచ్చిన కోట్ల రూపాయలు మా మీదనే ఖర్చు పెట్టారు. మా పార్టీని చీల్చే ప్రయత్నం చేశారు. అయినా మేము తట్టుకున్నాము. అటుకులు తిన్నామో, అన్నమే తిన్నామో, పదిహేను సంవత్సరాలు పక్షుల్లాగా తిరిగి తెలంగాణ ప్రజలను జాగృతం చేశాము. చైతన్యం చేశాము. తెలంగాణ రాష్ట్రాన్ని మేము ఇచ్చామని కొందరు అంటున్నారు. ఎవ్వరు ఇవ్వలేదు. తెలంగాణ ప్రజలు కొట్లాడి బరిగీసి ఒక వైపు నిలబడితే, ఇవ్వక తప్పదు అనే పరిస్థితుల్లో తెలంగాణ ఏర్పడడం జరిగింది తప్పా, ఎవ్వరు ఇవ్వలేదు. ఆ రోజు అడుగడుగునా తెలంగాణ ప్రజలను భంగం కలిగించినా అప్పుడే లేచి మాట్లాడినాం, గల్లా పట్టినాం, వారి స్థాయి ఏమిటని భయపడలేదు, రాజీ పడలేదు కాబట్టే తెలంగాణ సాధ్యం అయ్యింది. లేకపోతే అసలే సాధ్యం అయ్యేది కాదు. ఏ సాహసంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పామో దానిని సాధించాము. మేము ఒక వేళ ఉద్యమం నుంచి పక్కదారి పడితే రాళ్లతో కొట్టి చంపమని ఆనాడు ప్రజలకు commitment ఇచ్చాము. మేము పక్కదారి పట్టలేదు. నిటారుగా నిలబడి ఉన్నాం కాబట్టి తెలంగాణ రాష్ట్రం వచ్చింది. తెలంగాణ అద్భుతంగా ప్రవర్ధమానం అవుతావుంది. అందువల్ల ప్రజల మీద నమ్మకంతో ఎన్నికలకు పోయాము. మేము లాలూచీ పడి, స్వలాభపేక్ష చేసి ఎలాగైన అధికారం రావాలనే దుగ్ధ ఉంటే మేము కూడా పొత్తుల కోసం దేబురించేవాళ్లము. పొత్తులకు పోలేదు. అక్కడ మా సాహసం చూడాలి. మనిషికి ఆత్మ విశ్వాసం కూడా కావాలి. ఏదైనా చేయ తలపెట్టిన నాడు, ప్రబలమైన మార్పులు కోరుకున్ననాడు, తప్పకుండా ప్రబలమైన నిర్ణయాలు చేయాల్సి

వస్తోంది. Yes, there have to be some radical decisions. అవి సమాజానికి అంత తొందరగా అర్థం కావు. అయినా మేము భయపడకుండా స్పష్టమైన విజయంతో గెలిచాము. ప్రజలకు మేలు కలగాలి, ప్రజలకు లంచం లేని పరిస్థితి ఉండాలి, పారదర్శకత ఉండాలి అనే దానితోనే నూతన చట్టాలు తీసుకువచ్చాము. రెవెన్యూ చట్టం ఒకటి బాకి ఉంది. దానిని కూడా త్వరలోనే తెబోతున్నాం. అసెంబ్లీ ప్రొరోగ్ చెద్దామా? లేదా తమరు కామన్‌వెల్త్ స్పీకర్స్ కాన్ఫరెన్స్ నుంచి వచ్చిన తరువాత ఆలోచించి పరిస్థితులను బట్టి మళ్లీ నోటిఫై చేసుకుందాము. నూతన రెవెన్యూ చట్టాన్ని భారత దేశం అంతా మెచ్చుకుంటారు. దానిని అందరు కాపీ కూడా చేస్తారు. అంత గొప్పగా తయారు చేస్తున్నాము. ఉద్యోగులకు, వారికి వీరికి భయపడము. ఎందుకంటే ప్రభుత్వం, శాసన సభ చట్టాలు చేస్తుంది. ఈ సందర్భంగా నేను స్పష్టంగా ఒక సందేశం ఇవ్వదలచుకున్నాను. గతంలో అనేక మంది అనేక రకాలుగా ప్రయత్నాలు చేశారు. గతంలో dictate చేసే పరిస్థితి తెచ్చారు. అది కరెక్టు కాదు. చట్టాలు శాసన సభ్యులు, శాసన సభ రూపొందించాలి. ఉద్యోగస్తులు కాదు. ఉద్యోగస్తులు తమరికి నిర్దేశించిన పని చేయాలి. చెప్పిన పని పారదర్శకంగా అవినీతి రహితంగా చేయాలి. చేయకపోతే ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుంది. ఎవరికి నిర్దేశించిన పనులు వారు చేయాలి తప్పా! ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వాన్ని dictate చేయజాలరు. అలాంటి విధానం ప్రపంచంలో ఎక్కడా లేదు. ఇక్కడ కుక్కతోకను ఊపుతుందా లేక తోక కుక్కను ఊపుతుందా అనేది అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి. ఉద్యోగులు చెప్పినట్లు చేస్తే దేశానికి, రాష్ట్రానికి చట్టాలు, శాసనసభలు ఎందుకు? కాబట్టి, శాసనాలు, చట్టాలు శాసనసభలో శాసన సభ్యులు చేస్తారు. చట్టాన్ని చేసే ముందు వారితో సంప్రదించి మాట్లాడుతాం. Yes, నేనే కలెక్టర్లను పిలిపించి మాట్లాడాను. వాళ్లని కూర్చోని మరొక సారి మాట్లాడమని చెప్పాము. ఇతర రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగులతో మాట్లాడినాం. ఇతర ఎంప్లాయిస్‌తో మాట్లాడుతాం. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులకు ఒక మాట చెబుతున్నా ఎవరో ఏదో చెబితే మంది మాటలు పట్టుకొని మీరు బజార్ల మీద పడి పిచ్చి సమ్మెలు చేస్తే మీరే నష్టపోతారు తప్ప, ఎవరు నష్టపోరు. ప్రజలకు మంచి జరగడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దానిలో కొన్ని మార్పులు చేర్పులు జరగవచ్చు. Yes, అవసరమైతే మార్పులు చేస్తారు. కేవలం ఉద్యోగస్తుల కోసమే ప్రభుత్వం ఉండదు కాబట్టి, ఆ ప్రకారంగా నిష్కర్శకంగా చెబుతున్నాం. నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తాం. మేము ఇచ్చే Commitment ఒకటే, ఈ బడ్జెట్ Appropriation సందర్భంలో అన్ని విషయాలను తేట తెల్లంగా ప్రజల ముందు ఉంచాము. ఒక లక్ష ముప్పైఆరు వేల కోట్ల రూపాయాలు బడ్జెట్ పెట్టాము. పదివేల కోట్లు యస్‌డీఎఫ్ కింద భూముల అమ్మకం ద్వారా వస్తాయని ఆశిస్తున్నాం. ఈ రోజు వచ్చిన వార్తలు, ఇంకా కొద్దిగా ట్యాక్స్ తగ్గుతుందని అంటున్నారు. ట్యాక్స్ పెరుగుతుందా, తగ్గుతుందా భవిష్యత్తు నిర్ణయిస్తుంది. మన చేతుల్లో లేదు. దేశాన్ని పీడిస్తున్న ఆర్థిక మాంద్యం ఏ విధమైన ప్రభావాలు చూపిస్తుందనే విషయం భవిష్యత్తులో తేలుతుంది. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తే మేము కూడా అలాగే వ్యవహరిస్తామని మనవి చేస్తున్నాను. మొన్న వారు రుద్రమకోట చూస్తామని చెప్పారు. పంపిస్తామని చెప్పాను దయచేసి వెళ్లిరండి. సబ్‌ప్లాన్ అంటున్నారు, అభ్యంతరాలు ఉన్నాయన్నారు పంపించండి we are ready. రెవెన్యూ చట్టం గురించి రెండు మూడు రోజులు శాసన సభ నిర్వహించుకొని అందరి శాసన సభ్యులు మాట్లాడాలని మేము కోరుతున్నాం. అందరీ సమ్మతితోనే మంచి చేద్దాము. మాకు ఎలాంటి బేషజాలు లేవు.

1.20 ప. మాది ఒకటే కమిట్‌మెంటు. నూటికి నూరు శాతం ఈ రాష్ట్ర రైతాంగం అప్పుల బారినుంచి బయట పడాలి, తెలంగాణ రైతుల జేబుల్లోకి సొంత పెట్టుబడి రావాలి. అప్పటి వరకు కౌలుదారులను పట్టించుకోం, మాకు సంబంధం లేదు. ఏవరేమన్నా మేము పట్టించుకోం. రైతు సంక్షేమం కోసం, నూటికి నూరు శాతం రైతు పక్షపాతంగా వ్యవహరిస్తాం. మరొక మాట మనవి చేస్తున్నాను. Confusionకి ఆస్కారం లేకుండా తెలంగాణ రైతు సోదరులకు మీ బిడ్డగా, ముఖ్యమంత్రిగా విజ్ఞప్తి చేస్తున్నాను. మీ అప్పులు మీరు కట్టుకోండి, మీ లెక్కలన్నీ మాదగ్గర ఉన్నాయి. బ్యాంకుల నుంచి వివరాలు వచ్చాయి. ఫైనాన్స్ డిపార్టుమెంటు వివరాలు తీస్తోంది. మీ క్రాప్ లోను రీపేమెంటు ఆగొద్దు. అల్‌రెడీ మీకు రైతుబంధు డబ్బు వస్తోంది. కొంత వెసులుబాటు వస్తోంది. కట్టుకోండి, రెన్యువల్ చేసుకోండి. మేము ప్రామిస్ చేసిన నాటికి, కటాఫ్ డేట్ వరకు ఎంత అప్పు ఉందో అందులో లక్ష వరకున్న మొత్తాన్ని మీకు పంపిస్తాం. షార్ట్ పీరియడ్‌లో మీకు లెటర్స్

వస్తాయి. ఆ డబ్బు మీ చేతికి వస్తుంది కాబట్టి మీకు ఇబ్బందేమీ ఉండదు. పార్టీలు రాజకీయాల కోసం చేసే గోలకు మీరు గురి కావద్దని రైతు సోదరులకు నేను మనవి చేస్తున్నాను. కన్ఫ్యూజన్ అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం రైతు రుణ మాఫీ కోసం బడ్జెటులో రూ. 6వేల కోట్లు పెట్టాం. ఇదే కాంగ్రెస్ నాయకులు సభలో ఒక రకంగా మాట్లాడుతున్నారు. స్పష్టత లేదని మాట్లాడుతున్నారు, స్పష్టత ఉంది కదా అధ్యక్షా. విడతల వారీగా రుణ మాఫీ చేస్తామని ఎలక్షన్స్‌లో చెప్పాం. ఒక్క విడతలోనే చేయండని వాళ్లన్నారు. కాదని మేము అన్నాం. వాళ్లు రెండు లక్షల వరకు మాఫీ చేస్తామన్నారు, మేము ఒక లక్ష అన్నాం. మేము స్పష్టంగా చెప్పాం. ప్రజలందరూ మమ్మల్ని సమర్థించారు, నమ్మారు. వారిని నమ్మలేదు. ఎందుకంటే గతంలో వాళ్లు చెప్పిన మాటపై నిలబడలేదు. గతంలో చరిత్ర అలా ఉంది. మేము ఇచ్చిన మాట మీద నిలబడ్డాం. ఒకటో, అరో ఉంటే ఉండొచ్చు. నూరు శాతం చేశామని చెప్పడం లేదు. మిస్సింగ్ ఉన్న వాళ్ల గురించి, నల్గొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల గురించి భట్టి విక్రమార్క గారు చెప్పారు. ఆ వివరాలు ఇవ్వండి. తమరికి ఆపేపర్లు ఇచ్చినట్లున్నారు, అవి మాకు ఇవ్వండి. సమాచారం ఉంటే తప్పకుండా వ్యవసాయ శాఖామంత్రి స్వయంగా రైతులను పిలిపించుకొని మాట్లాడి అసలు వాస్తవం ఏమిటో తెలుసుకొని, నిజంగా రావలసి ఉంటే తేల్చేస్తాం. తప్పకుండా సహకరిస్తాం. ఆవిధంగా పేదల పక్షపాతంగా, రైతుల పక్షపాతంగా, అవినీతి రహితంగా ముందుకు పోతాం. మీరు (కాంగ్రెస్) కూడా అపోహలు బంద్ చేసుకొని, అనవసరమైన ఆరోపణలు పెట్టకుండా సహకరించి ఈ బిల్లును పాస్ చేయడానికి ముందుకు రావలసిందిగా కోరుతున్నాను, ధన్యవాదాలు.

جناب محمد معظم خاں(JANAB MOHD. MOAZAM KHAN): اسپیکر صاحب! میں سب سے پہلے سی ایم صاحب کا شکریہ ادا کرنا چاہتا ہوں۔ تصرفی مسودہ، 2019، پر ایم آئی ایم پارٹی کی جانب سے جو مسائل اٹھائے گئے تھے، سی ایم صاحب نے اس ایوان میں تقریباً سب ہی کا جواب دیا ہے۔ میں آپ کے ذریعہ اس میں چند اور چیزیں شامل کرنا چاہتا ہوں۔ ہریتا ہارم کا جو پروگرام ہمارے تلنگانہ میں چلایا جا رہا ہے، یہ ایک کامیاب پروگرام ہے۔ حیدرآباد میں بھی متعلقہ محکمہ کی جانب سے اس کا کام ہو رہا ہے اور تمام علاقوں میں پودے لگائے جا رہے ہیں۔ مگر میں آپ کے ذریعہ سی ایم صاحب سے یہ کہنا چاہ رہا ہوں کہ ہر سال موسم بارش سے پہلے جی ایچ ایم سی کی جانب سے مختلف محلوں میں درختوں کو کاٹا جاتا ہے جس کی وجہ سے تقریباً 50% درخت کٹ جاتے ہیں۔ تمام بڑے کالونیز جیسے بنجارہ ہلز، جوبلی ہلز، شانتی نگر، اکبر باغ، ہرکشاپورم وغیرہ میں درخت لگے ہوئے ہیں۔ ان کے اوپر سے برقی کے تار گزر رہے ہیں جس کی وجہ سے درختوں کو کاٹنا پڑتا ہے۔ اس کا حل نکالنے کے لئے میری آپ کے ذریعہ حکومت سے گزارش ہے کہ وہ وزیز مین کیبلنگ کا کام کروائے تاکہ شہر میں ہریتا ہارم پروگرام کامیاب ہو۔

دوسری چیز یہ ہے کہ آج ہزاروں غریب لوگ فوڈ سکیوریٹی کارڈس کے منتظر ہیں جن کی اجرائی فی الوقت رکی ہوئی ہے۔ آپ کے ذریعہ حکومت سے میری گزارش ہے کہ وہ فوری ان کارڈس کو دوبارہ جاری کرے۔

تیسری چیز یہ ہے کہ آج آسرا پنشن کی کئی درخواستیں زیر التواء ہیں۔ حکومت نے عمر کی حد 57 سال کرنے کا جو اعلان کیا تھا اس پر بھی عمل کیا جائے۔ میں یہ خاص طور پر اس لئے کہہ رہا ہوں کہ معمرین، بیوائیں، تنہا عورتیں وغیرہ آج پنشن کے منتظر ہیں۔ الحمد للہ ان ہی کی دعاؤں کا اثر ہے کہ علحدہ ریاست تلنگانہ کی تشکیل عمل میں آئی اور ٹی آر ایس کو دوبارہ اقتدار حاصل ہوا۔ آپ نے جس طریقہ سے وعدہ کیا ہے، اس کو پورا کیجئے۔

آخری بات یہ ہے کہ جناب اسدالدین اویسی صاحب اور جناب اکبرالدین اویسی صاحب نے گزارش کی تھی کہ پرانے شہر کے لئے دس ہزار کروڑ روپئے کا خصوصی پیاکیج دیا جائے۔ آج پرانے شہر میں جو کام زیر التواء ہیں، ان کے سلسلہ میں جناب اسدالدین اویسی صاحب اور جناب اکبرالدین اویسی صاحب کئی تجاویز پیش کر چکے ہیں۔ وہ کام اسی وقت ہو سکتے ہیں جب حکومت تعاون کرے۔ تو میری آپ کے ذریعہ سی ایم صاحب سے گزارش ہے کہ وہ پرانے شہر کے لئے دس ہزار کروڑ روپئے کا خصوصی پیاکیج دیں۔ شکریہ۔

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు హరితహారం గురించి చెప్పారు. తప్పకుండా వారి సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం.

آپ نے راشن کارڈس کی جو بات کی ہے، نئے منسٹر صاحب نے اپنا قلمدان سنبھال لیا ہے، اس کے بارے میں بات ہو رہی ہے۔ آج کچھ غیر مستحقین کے پاس بھی راشن کارڈس ہیں، جبکہ بعض مستحق لوگوں کو ان کی ضرورت ہے۔ اس سلسلہ میں جلد سے جلد کوئی فیصلہ لیا جائے گا۔ سب کے ساتھ وہ کارڈس اقلیتوں کو بھی جاری کئے جائیں گے۔

جہاں تک پنشن کا سوال ہے، اس کی چھان بین ہو رہی ہے۔ 65 سال کی حد عمر کے بجائے 57 سال جو کیا گیا ہے اس کی ایک فہرست تیار ہو رہی ہے۔ میں سمجھتا ہوں کہ جن کی درخواستیں معرض التواء میں ہیں، اس فہرست کے تیار ہونے پر سب لوگوں کا یہ مسئلہ حل ہو جائے گا۔ اگر ایسا نہ ہو تو آپ کبھی بھی اس سلسلہ میں نمائندگی کر سکتے ہیں اور اس کے بارے میں دیکھ سکتے ہیں۔

جہاں تک پرانے شہر کی ترقی کے پیاکیج کا سوال ہے، آپ لوگ اچھی طرح جانتے ہیں، میں نے تفصیل سے سمجھا بھی دیا ہے کہ رواں سال کی مالی حالت اتنی اچھی نہیں ہے جتنی ہونی چاہئے۔ آئندہ کیا ہونے والا ہے، اس کا اندازہ ابھی صحیح طور پر معلوم نہیں ہو رہا ہے۔ آج روزانہ ایک نئی بات سامنے آ رہی ہے۔ ہم سب اللہ تعالیٰ سے دعا کریں گے کہ ہماری مالی حالت اچھی ہو جائے۔ ہم ضرور پرانے شہر کے پیاکیج کے بارے میں سوچیں گے کیونکہ پرانے شہر کو ترقی دینا ہمارا فرض بنتا ہے۔ اس پر بھی حکومت غور کرے گی۔ اس کے بارے میں کوئی فکر کرنے کی ضرورت نہیں ہے۔

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సుదీర్ఘంగా చాలా అంశాలకు సమాధానం చెప్పారు. కానీ కొన్ని విషయాలపై వారు బ్లాంకెట్ స్టేట్‌మెంటు ఇచ్చారు. మీరండీ మాకు చెప్పేది? మేము పోరాడి వచ్చామని అన్నారు. సంతోషం, మీరు పోరాడే వచ్చారు. ప్రజలు మీకు ఓట్లు వేయకపోతే మీరు ఈరోజు అక్కడ కూర్చొని ఉండే వారు కాదు. కానీ ఇవతల ఉన్న వాళ్లు కూడా గాలికేమీ రాలేదు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన బిల్లు సభలో ప్రవేశపెట్టాలనే పరిస్థితి వచ్చినపుడు, పరిస్థితులు ఇక్కడ అనుకూలంగా లేకపోయినా, నేను డెప్యూటీ స్పీకర్‌గా అక్కడ ఛైర్‌లో కూర్చొని, ఆనాడు లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌గా ఉన్న శ్రీధర్‌బాబు గారిని బిల్లు ప్రవేశపెట్టమని చెబితే, ఆమేరకు వారు ప్రవేశపెడితే, ఆరోజు పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నా కూడా ఆనాడున్న నాయకులు అనుకూలంగా లేకపోయినా, బిల్లుకి కావలసిన తంతు పూర్తి చేశాం. నా ప్రక్కన ఉన్న రాజగోపాల్ రెడ్డి గారు ఆనాడు పార్లమెంటు సభ్యులుగా ఉండి, వారేమీ గాలిలో కూర్చోలేదు, పార్లమెంటులో కూర్చొని తెలంగాణ కోసం పోరాటం చేశారు. ఆనాడు మిగతా తెలంగాణ నాయకులు మద్దతు ఇచ్చి రాష్ట్రం కోసం పోరాటం చేసిన వాళ్లే. ఇది చరిత్ర, it is a fact. ఆనాడు ఇక్కడ బిల్లు ప్రవేశపెట్టిన తర్వాత హరీష్‌రావు గారు, రాజేందర్ గారు, కేటీఆర్ గారు వచ్చి అభినందించిన సంగతి కూడా వుంది, అది చరిత్ర. ఇదేదో గాలికే వచ్చినట్లుగా మాట్లాడడం కరెక్టు కాదు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగినటువంటి అంశాల గురించి మేము ఏది మాట్లాడినా అది మీ పాపమే, అది మీ పాపమే అంటున్నారు. అది బాగా లేదనే కదా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంది. తెచ్చుకున్న తర్వాత కూడా దాంతో పోల్చుకొని మీరే చేశారు, మీరే చేశారు అంటున్నారు. అదే బాగుంటే మేము ఆరోజు ఎందుకు బిల్లు పాస్ చేస్తాం? తెలంగాణ వస్తే బాగుంపడుతుందనే కదా. బాగు పడడం లేదు కాబట్టే మేము చెబుతున్నాం.

1.30 మ. అధ్యక్షా, ఇంకొక మాట కూడా నేను చెప్పాలి. మేము ప్రజల్లో గెలిచి వచ్చాం, మేము బరాబర్ చేస్తామంటే మీరు చేయవచ్చు, చెయ్యొద్దని చెప్పడం లేదు. మీరు ప్రజల నుంచి గెలిచొచ్చారు కాబట్టి ప్రతిపక్షం ఉండొద్దు, ఏం మాట్లాడొద్దు, మేం ఎలాంటి సలహాలు, సూచనలు చెప్పొద్దు, రాష్ట్రంలో బడ్జెట్‌పై జరుగుతున్నటువంటి చర్చలో ....

శ్రీ టి. హరీష్‌రావు (సిద్దిపేట):- అధ్యక్షా, గౌరవ సభ్యులు భట్టి విక్రమార్కగారు ప్రశ్నించాలనుకున్న అంశాన్ని సూటిగా అడగాలి. వారు అడిగిన ప్రతి ప్రశ్నకు గౌరవ ముఖ్యమంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పారు. ఇంకా ఏమైనా సమాధానం రాలేదని అనుకుంటే, సమాధానం రాని ప్రశ్నను సూటిగా అడగాలి తప్ప వారు మరలా ఉపన్యాసాన్ని ప్రారంభిస్తే ఎలా? ఈ బిల్లును శాసన మండలికి తీసుకెళ్లాల్సి ఉంది. మండలిలో సభకు బ్రేక్ ఇచ్చి వారందరూ అక్కడ నిరీక్షిస్తున్నారు. దయచేసి మీరు తొందరగా ప్రసంగాన్ని ముగిస్తే బాగుంటుంది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, అవుట్ ఆఫ్ కాంటెక్స్ట్ నేనేమీ మాట్లాడడం లేదు. బరాబర్ చేస్తాం. అనుభవదారుల కాలం తీసేస్తామని అన్నారు. అనుభవదారుల కాలంకి, కవులదారుల కాలమ్స్‌కి లింక్ పెట్టకండి. కౌలుదారులు వేరు, అనుభవదారులు వేరు. I am making it very clear. అనుభవదారులు రకరకాలుగా వచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 1970 దశకం నుండి జరిగిన అనేక పోరాటాల ఫలితంగా భూమిని వదిలిపెట్టి హైదరాబాదు నగరానికి వస్తే, అక్కడ అరకొర భూములను తక్కువ ధరకు వారు కొనుక్కుని ఆ కాలంలో వస్తున్నటువంటి వాళ్లు పట్టాకాలంలోకి రాలేదు. అకస్మాత్తుగా

అనుభవదారుల కాలంలో ఉన్నవారిని తీసేస్తుంటే, వాళ్లు నష్టపోతారు. కాబట్టి, వారికి న్యాయం చేయాలని చెబుతున్నాను. అట్లాగే హెచ్ఎమ్డిఏ పరిధిలో కూడా సాదాబైనామాల పేరు మీద నమోదు చేసుకున్న భూములు కలవారు అనుభవదారుల కాలం వస్తున్నారు. హైదరాబాదు పరిసర ప్రాంతంలో విలువైన భూములు పట్టాదారు కాలంలో ఎక్కించొద్దని అనధికారికంగా ఆదేశాలున్నందున వారు చేయడం లేదని చెబుతున్నారు. ఆ సమస్యను కూడా తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సమస్యను పరిష్కరించమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- గంటల తరబడి క్లారిఫికేషన్ ఉంటుందా భట్టి విక్రమార్కగారు? Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, పూర్తి చేస్తున్నాను. నీటి లభ్యత గురించి మాకు అవగాహన లేదని అన్నారు. తమరు నాకు అవకాశం ఇస్తే, నీటి లభ్యత మీద నాకు అవగాహన ఉందో లేదో చెప్పడానికి సభలోనే అవకాశం ఇవ్వాలి. తమ్మిడిహట్టి వద్ద ఎంత నీరు ఉంది, దాని వల్ల ఎంత ఉపయోగం ఉంది అనే అంశాలపై చాలా స్పష్టతను ఇస్తాను. మేము గాల్లో పిటీషన్లు ఇచ్చామని అన్నారు. మేము గాల్లో పిటిషన్లు ఇవ్వలేదు. డిస్క్వాలిఫికేషన్ పిటిషన్లు మీకే ఇచ్చాము. ఇచ్చిన పిటీషన్ల అంశంలో మీరు నిర్ణయాలు తీసుకోవాల్సిందే. ఆ విధంగా నిర్ణయాలు తీసుకోకపోవడమనేది రాజ్యాంగ విరుద్ధం. ఇది సబబు కాదని మీ దృష్టికి, సభ దృష్టికి తీసుకురావడం కోసమే ప్రయత్నం చేశాను. ఇది వాస్తవం.

కాంగ్రెస్ పార్టీ నాయకులది మొబిలైజేషన్ అడ్వాన్సులు తీసుకుని జేబులో వేసుకునే సంస్కృతి అని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. నేను స్పష్టంగా వారికి రిక్వెస్ట్ చేసేదేమంటే, గత ప్రభుత్వాలు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చి ఉంటే, మొబిలైజేషన్ అడ్వాన్సులు తీసుకున్న కాంట్రాక్టర్లు పని చేయకుండా ఉండి ఉంటే, వాళ్లు ఇచ్చిన బ్యాంక్ గ్యారెంటీల ద్వారా డబ్బును రికవరీ చేయడంతోబాటు అరెస్ట్ చేయండి. మీ ఒప్పందం ప్రకారం వాళ్ల మీద తీసుకోవాల్సిన చర్యలన్నీ తీసుకోండి. తద్వారా తెలంగాణ రాష్ట్రానికి, ప్రభుత్వానికి మేలు జరుగుతుంది. మీరు అధికారంలో ఉన్నందున ముందుగా ఆ పని చేయండి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6సంవత్సరాల కాలం గడిచిపోయింది. ఆ పని ఎందుకు చేయడంలేదు. ఆ విధంగా చేయకుండా అదే కాంట్రాక్టర్లను మీవెంబడి పెట్టుకుని రీడిజైన్ల పేరు మీద ... (ఈ దశలో మైక్ కట్ అయింది)

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడే అవకాశం అడగసాగారు)

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, మేము చాలా భయంకరంగా తెలంగాణ రాష్ట్రం గురించి కొట్లాడాము. భట్టి విక్రమార్క గారు అనుభవదారులు మరియు సాదాబైనామాల అంశంపై మాట్లాడారు. నేను స్పష్టంగా క్లారిఫై చేశాను. హెచ్ఎమ్డిఏ పరిధిలో అనధికారికంగా ఆదేశాలు ఇచ్చారని వారు అన్నారు. మాకు ఆ అలవాటు లేదు. హెచ్ఎమ్డిఏ గాని అర్బన్ పరిధిలో సాదాబైనామాల పేరిట రిజిస్ట్రేషన్ సమయంలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడతారు. కాబట్టి, రియల్ ఎస్టేట్ వాళ్లు దూరిపోతారు. నిజంగా జెన్యూయిన్ ఉంటే, కలెక్టర్ ఆధ్వర్యంలో ఆలోచించి if there is an application with District Collector, consider చేయవచ్చని చెప్పాము. శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు రిప్రజెంట్ చేసిన వాటిని కూడా కన్సిడర్ చేయమని చెప్పాము. కాబట్టి, భట్టి విక్రమార్కగారూ మేము అధికారికంగానే చెప్పాము. దానిలో ఏమీ ఇబ్బంది లేదు. అనుభవదారీ "కాలం" గురించి వారు ఏదో చెబుతున్నారు. చట్టాన్ని రూపకల్పన చేసే బాధ్యత గల ప్రభుత్వం అన్ని పరిస్థితులను గమనించి, ఈరోజు ఉన్న విషయాలను అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని అవగాహన చేసుకునే చేస్తారు తప్ప ప్రజలకు నష్టం కలిగించే చట్టం ఏ ప్రభుత్వమైనా చేస్తుందా? ఆ విధంగా చేయాల్సిన అవసరమే మాకు లేదు. ఎవరికో లాభం కలిగించే ఉద్దేశం, ఎవరికో నష్టం కలిగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. యావన్మంది ప్రజలకు మేలు చేయడం కోసమే చట్టంలో మార్పు చేయడానికి నిర్ణయించుకున్నాము తప్ప ప్రభుత్వానికి వేరే ఉద్దేశం లేదు. చట్టం చేసే సమయంలో శాసనసభా నాయకులు ఉంటారు. కాబట్టి, ఏ రకమైన సూచనలైనా వారు చేయవచ్చు. మేము వద్దని అనడంలేదు. ఆ సందర్భంలో కచ్చితంగా చర్చ చేసిన తరువాతే, చట్టాన్ని రూపకల్పన చేద్దామని నేను వారికి హామీ ఇస్తున్నాను.

రెండు విషయాలను గురించి వారు చెప్పారు. అంటే మళ్లీ అది ఒక కథ అవుతుంది. మొబిలైజేషన్ అడ్వాన్సు పాలసీని కేబినెట్లో పెట్టి పాస్ చేశారు. మేము ఆ విషయంలో చర్యలు తీసుకోలేదని ఎందుకు అనుకుంటున్నారు. దానిని రద్దు

చేయడమే పెద్ద చర్య. అది దుర్మార్గ విధానమని బంద్ చేశాం. That itself is a big action. రీడిజైన్ చేశారని మీరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఆ విధంగా మీరు మాట్లాడినప్పుడు, మాది మీ పాలసీ కాదు, మా పాలసీ వేరే అని చెప్పాల్సి వస్తున్నది. దానిని పట్టుకుని మీరు మాట్లాడడం కరెక్ట్ కాదు.

నీటి లభ్యత గురించి సభలోనే చెప్పాలని వారు అన్నారు. నీటిలభ్యత గురించి సభలోనే మూడు గంటల పాటు పక్షి చెప్పినట్లు చెబుతుంటే, మీరు పారిపోయారు. ఆనాడు మీరు ఎందుకు పారిపోయారండీ? గతంలో ఎవరూ చేయని విధంగా ముఖ్యమంత్రిగా, నేనే స్వయంగా కర్సర్ పట్టుకుని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తే, ప్రపంచమంతా చూసింది. ఇండ్లలో కాపీలు చేసి పెట్టుకున్నారు. కానీ, ప్రధాన ప్రతిపక్షపార్టీకి చెందిన సభ్యులు మీరెందుకు పారిపోయారండీ? ప్రధాన ప్రతిపక్షం అన్నప్పుడు మీ బాధ్యతగా సభలో ఉండి అట్లా కాదు ఇట్లా అని చెప్పాలి. ఆరోజు సభలో ఉండకుండా పారిపోయి, ఈరోజు సభలో చెప్పనివ్వాలని అంటున్నారు. వారినేదో సభలో చెప్పనివ్వనట్టు, ప్రజెంటేషన్ మేము బయట ఇచ్చినట్టు చెప్పడం వంటివన్నీ పస లేని ఆర్గ్యుమెంట్లు.

తెలంగాణ రాష్ట్రం గురించి కొట్లాడిన వారిలో గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారి పాత్ర అత్యంత ప్రశంశనీయమైనది. ఎందుకంటే వారు మాట్లాడిన మాటలు, సోనియాగాంధీ గారికి ఇచ్చిన పిటీషన్లు, వారి సంతకాలు అన్నీ ఉన్నాయి. విశాఖపట్నం, విజయనగరం జిల్లాలను కూడా తెలంగాణలో కలపాలని మాట్లాడిన ఘనులు భట్టి విక్రమార్కగారు. It is on record. కొందరేమో రాయలసీమను కలపాలని ఈ విధంగా ఒక నమూనా కాదు. చెప్పాలంటే అదొక చరిత్ర. ఇప్పుడేమో వారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమని మాట్లాడుతున్నారు. ఎవరు ఏమి చేశారో, ఎవరు ఏమి చేయలేదో అందరికీ తెలుసు. అందుకే ఈరోజు మీ పార్టీకి నూకలు పుట్టడంలేదు. పోరాటాలు చేసే మమ్మల్ని పట్టుకుని కించపరిచే ప్రయత్నం చేస్తే మీకు నష్టం తప్ప మాకు కాదు. నిజమైన ఉద్యమకారులు ఎవరో 2014 సంవత్సరంలో మీ అంచనాలు తలకిందులై మమ్మల్ని గెలిపించి అధికార పక్షంలో కూర్చోపెట్టారు.

1.40 మ. రెండవది మేము గెలిచివచ్చాం, మేము చేస్తాం అనకపోతే మీరెందుకు చేస్తారండి నాకు అర్థం కాదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మైకు లేకుండా):- మరి మేము చెప్పవద్దా.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- మీరు ఎన్నిగంటలు మాట్లాడింది రికార్డులో ఉంది. మొత్తం మీరే మాట్లాడితిరి, రికార్డులలో లేదా. మీరు చెప్పవద్దని మేము చెప్పనీయలేదా? మీరు సభలో మాట్లాడలేదా? మీరు సభలో ఎన్ని గంటలు మాట్లాడింది రికార్డులో ఉంది కదా. అధ్యక్షా, ఇలా నిష్టూరం చేయడం మంచిది కాదు. అలాగే వారు చివరిలో మాట్లాడిన మాట. చైర్ మీద aspersions వద్దు, మీరు చర్యలు తీసుకోవాల్సి ఉండే మీరు తీసుకోలేదు. అది స్పీకర్ గారి విచక్షణ. అది చెప్పడానికి నేను, మీరు ఎవరండీ? దయచేసి అది రికార్డ్స్ నుండి తొలగించాలి. Those things may be expunged from the records. My request may be considered.

THE TELANGANA APPROPRIATION (NO.2) BILL, 2019 (L.A.BILL NO.12 OF 2019):

MR. SPEAKER:- Reply by the Hon'ble Chief Minister on the Telangana Appropriation (No.2) Bill, 2019 (L.A. Bill No.12 of 2019), is over. Now, The question is:

"That the Telangana Appropriation (No.2) Bill, 2019, (L.A. Bill No.12 of 2019) be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 & 3, THE SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR. SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, the Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 3, The Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 and 3, The Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I shall now request the Hon'ble Chief Minister to move the Motion for passing of the Telangana Appropriation (No.2) Bill, 2019, (L.A. Bill No.12 of 2019).

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.2) Bill, 2019, (L.A. Bill No.12 of 2019) be passed"

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Appropriation (No.2) Bill, 2019, (L.A. Bill No.12 of 2019) be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

ANNOUNCEMENTS

MR. SPEAKER:- I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve as the Members on the Committee on Public Accounts for the year 2019-20.

1. Sri Gurka Jaipal Yadav
2. Sri Ramavath Ravindra Kumar
3. Sri Bigala Ganesh
4. Sri Gadari Kishore Kumar
5. Sri Gaddigari Vittal Reddy
6. Sri Peddi Sudarshan Reddy
7. Sri Akbaruddin Owaisi
8. Sri Duddila Sridhar Babu
9. Sri Sandra Venkata Veeraiah

Under Rule 200(1) of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I hereby appoint Sri Akbaruddin Owaisi as the Chairman of the Committee on Public Accounts.

2. I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve as the Members on the Committee on Estimates for the year 2019-20.

1. Sri Koneru Konappa
2. Sri Solipeta Ramalinga Reddy
3. Sri Chirumarthi Lingaiah
4. Sri Madhavaram Krishna Rao
5. Sri Maganti Gopinath
6. Sri Muthireddy Yadagiri Reddy
7. Sri Jajala Surender
8. Sri T. Jayaprakash Reddy
9. Sri T. Raja Singh

Under Rule 200(1) of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I hereby appoint Sri Solipeta Ramalinga Reddy as the Chairman of the Committee on Estimates.

3. I am to announce to the House that the following Members are declared to have been duly elected to serve as the Members on the Committee on Public Undertakings for the year 2019-20.

1. Sri Kalvakuntla Vidyasagar Rao
2. Sri Tolkanti Prakash Goud
3. Sri V.M. Abraham
4. Sri Ashannagari Jeevan Reddy
5. Sri Banoth Shankar Naik
6. Sri Dasari Manohar Reddy
7. Sri Nallamothu Bhaskar Rao
8. Sri Syed Ahmed Pasha Quadri
9. Sri Korukanti Chander

Under Rule 200(1) of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I hereby appoint Sri Ashannagari Jeevan Reddy as the Chairman of the Committee on Public Undertakings.

4. I am to announce to the House that Sri Nannapuneni Narendar, Member, is duly elected to serve as a Member on the reconstituted Zonal Railway Users' Consultative Committee for the years 2019-2020 of South Central Railways, Secunderabad.

STATISTICS FOR THE FOURTH SESSION HELD FROM 09.09.2019 TO 22.03.2019

1.	No. of days for which the Assembly sat	10
2.	No. of Hours for which the Assembly worked	58 Hrs. 6 Mts.
3.	No. of Starred Questions Answered orally	68
4.	No. of Answers to Starred Questions placed on the Table of the House on 21.09.2019	10
5.	No. of supplementaries made by the Members	147
6.	No. of Speeches made by the Members	54
7.	No. of Government Resolutions adopted	1
8.	No. of Statements made by the Chief Minister	1
9.	No. of Bills introduced	3
10.	No. of Bills passed	3

MR. SPEAKER:- Now, with the consent of the House, I adjourn the House *sine die*.

(The House then adjourned at 1.46 PM *sine die*)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."